సంపుటము II
నెం. 4

23 నవంబరు, 1990
మంగళవారము
(కార్తీక ?, 1911,
మాసం-?)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

1. సభా కార్యక్రమము 331

2. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:

1. జిల్లా ఎంపిక సంఘాల ? ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి. ... 347

2. ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి., విద్యార్థులకు విదార్థి వేతనాలను చెల్లించక పోవటాన్ని గూర్చి. ... ?

3. మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ పాలకొండ రాయుడుపై కపట్టు కేసులు బనాయించటాన్ని గూర్చి. .... 36?

3. సభా సమక్షములో వుంచిన పత్రములు .. 36?

(తరువాయి ?వ కవరుపేజీ)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1990

J. 31

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ పి. రామచంద్రారెడ్డి
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ డి. శ్రీపాదరావు
	:	డా. జి కుతూహలమ్మ
	:	శ్రీ కె. కళా వెంకటరావు
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	:	శ్రీ జి. యాదగిరిరెడ్డి
కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
ఉప కార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ
	:	శ్రీ టి. మురళీధరరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ వి.వి. భాస్కరరావు
	:	శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి
	:	శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి
	:	శ్రీ ఎ. పద్మనాభన్
	:	శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎం.వెంచ్. కేశవరావు

4. రూలు – 304 కింద ప్రభుత్వము దాఖలు
తీసుకువచ్చిన విషయము.

మాజీ పార్లమెంటు సభ్యుడు కేశి పాలకొండ
రాయుడుపై తప్పుడు కేసులు బనాయించడం
గూర్చి.

5. స్వల్ప వ్యవధి చర్చ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక
వనరులపై శ్వేత పత్రముపై చర్చ.

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమ్మైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- అత్యవసర ప్రజాప్రాముఖ్యతగత విషయం మొదటిది చర్చకు తీసుకుంటున్నాను.

(శ్రీ సి. నర్సిరెడ్డి, శ్రీ కె. విద్యాధరరావు మాట్లాడడానికి లేచినారు.)

మిస్టర్ స్పీకర్:- అందరు ఒకేసారి మాట్లాడడానికి వీలులేదు. ఏమ్మైనా పాయింటు ఆఫ్ ఆర్డర్ ఉంటే నేను అనుమతి యివ్వాలి. ఇపుడు కె. విద్యాధరరావుగారు మాట్లాడతారు. వారికి పర్మిషన్ యిస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, సిన్న తమ దృష్టికి రెండు విషయాలు తీసుకువచ్చాను. ముఖ్యమంత్రిగారు శాసనసభ సమావేశములో జరిగే సమయములో బయట స్టేటుమెంట్ను వేయడం విషయంలోనూ, పోలీసు పరిపాలన విషయం లోనూ ఒక సిద్ధాంతపరమ్మైన ప్రకటనలు హౌస్ బయట యిచ్చారు. అది ప్రివిలేజ్ యిస్యూ కాబట్టి దీనిమీద చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

Mr. Speaker:- I have gone through records, Press reports and Notices. I have come to conclusion. There is no breach of privilege. I disallowed. However, let us take up agenda.

శ్రీ కె. విద్యాధరరావు:- 21వ తేదీన ముఖ్యమంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటు పేపర్లలో వచ్చింది. తరువాత రీజినల్‌బోర్డ్స్ పునరుద్ధరణకు కూడా చేస్తున్నట్లు వేరే స్టేటుమెంటు యిచ్చారు.

మిస్టర్ స్పీకర్:- నేను దీనిమీద రూలింగ్ యిచ్చాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ రూలింగు ఏమిటో చదివి వినిపించండి.

శ్రీ ఎన్.టి.రామారావు (హిందూపూర్):- ఈ రీజినల్ బోర్డులు పునరుద్ధరణ విషయంలో యిది రాష్ట్రానికి సంబంధించిన చాలా ముఖ్యమ్మైన విషయం. ముఖ్యమంత్రిగారి ప్రకటన ప్రకారం రీజినల్ జోనల్ బోర్డులను పునరుద్ధరించడం జరిగింది. ఇట్లా చేయడం వల్ల రాష్ట్ర సమ్మైక్యతకు, రాష్ట్ర శ్రేయస్సుకు భంగం వాటిల్లుతున్నది. దీనికి ఇంత ఇంపార్టెన్సు ఉంది. ఇపుడు ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన విషయంలో ప్రివిలేజ్ సంగతి అట్లాగ అట్టేపెట్టండి...

*An asterisk before the name indicates confirmation by the Member.

ఫుస్ట్ స్పీకర్:- ఈ విషయంలో నేను రూలింగు యిచ్చాను

శ్రీ కె విద్యాధరరావు.- ఏమి రూలింగు యిచ్చారు ఆ రూలింగు ఏమిటో చదవండి.

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ ఉన్న ప్రాక్టీసుప్రకారం రూలింగ్సు యిచ్చినతరువాత వాటిని మరల చదివి వినిపించే సాంప్రదాయం లేదు.

శ్రీ పి నాగేశ్వరరావు (ఖమ్మం):- ఇపుడు అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రిగారు యిక్కడ ఉన్నారు. సెషన్ జరుగుతున్నపుడు బయట స్టేటుమెంట్సు వారు చేయడం సత్ సాంప్రదాయం కాదు. ముఖ్యమంత్రిగారు సత్ సాంప్రదాయాలని క్రియేట్ చేయాలి.

Mr Speaker:- I have given reasons for disallowing. Please meet me in my chambers, I would give details.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, తమరి దృష్టికి యిదివరకే పిల్లారెడ్డిపేట గ్రామంలో గిరిజన బాలికపై అత్యాచారం గురించి శాసనసభలో గౌరవనీయులైన రోశయ్యగారు స్టేటుమెంటు యిచ్చారు. దానిమీద యిక్కడ చర్చకు అనుమతి యిస్తామన్నారు. రాష్ట్రంలో గిరిజనులను హాస్టల్సులోనే కాకుండా పోలీసు స్టేషన్స్‌లోకూడా అత్యాచారాలు జరుపుతున్నారు. దానికి పోలీసువారి స్టేటుమెంట్సును మంత్రిగారు బలపరుస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీరు సంఘటన గురించి మాత్రమే కన్‌ఫైన్ కండి.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- ఈ విషయంలో రాఘవరెడ్డిగారు కూడా ఒక స్టేటుమెంటు చేసారు. ఇక్కడ డిస్కషన్‌కు నోటీసుకూడా యిచ్చారు. పోలీసు స్టేషన్‌లో ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి గిరిజన బాలికచేత స్టేటుమెంటు వేయించారు. కాబట్టి యిది 304 క్రింద వస్తుంది. అంతేకాకుండా మెంబర్సుయొక్క ప్రివిలేజ్‌కూడా యిందులో యిమిడి ఉంది.

మిస్టర్ స్పీకర్:- 304, ప్రివిలేజ్ రెండూ ఉన్నాయా? లేక రోశయ్యగారి స్టేటుమెంటు యిచ్చిన దానిమీద అడుగుతున్నారా? I have given reasons for disallowing it. Please meet me in tea-break, in my chambers, I will show the papers and you may peruse it. For privilege motion I have given detailed reasons.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- తమకు అన్నివిధాలైన పవర్స్ ఉన్నాయి. ఇపుడు యీ యిస్యూను 304 క్రింద తీసుకోవచ్చును. అంతేకాకుండా ప్రివిలేజ్ యిస్యూక్రింద కూడా తీసుకోవచ్చును. ఎల్లారెడ్డిగూడా విషయంలో 304, ప్రివిలేజ్ మోషన్స్ మేము యిచ్చినది ఎలా చేయాలి. పోలీసు స్టేషన్‌లో గిరిజన బాలికతో స్టేటుమెంటు యిప్పించారు.

మిస్టర్ స్పీకర్:- ఇపుడు అది రిలవెంటు కాదు.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- అది రిలవెంటు కాదని, ఎడ్మిజబుల్ కాదు అని చెబుతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిచేత వాకు సరైన సమాధానం యిప్పించాలి

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్సిక్‌ల్):- ఈ ఎల్లారెడ్డిగూడ సంఘటనపై కొంతమంది లేడర్సు కలిసి 304 నోటీసు యిచ్చాము· అందులో కాంగ్రెసువారే చేసారని చెప్పలేదు· పోలీసువారు చేసినది యీ మంత్రిగారు సమర్థిస్తున్నారు·

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:- ఈ విషయంలో నా పాయింటు ఆఫ్ ఆర్డర్ ఒకటి ఉంది·

Mr. Speaker:- Whatever is spoken without my permission does not go on record. I am not supposed to be 'astava dhan' You pass on information to me. I will look into it.

శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి (శ్రీ కె· రోశయ్య):- నేను యిపుడు న్యూస్ పేపర్ చదవడంలేదు· కాని యిపుడు నావద్ద ఉన్న న్యూస్‌పేపరును చూస్తే ఇందులో నేను చెప్పినదానికి భిన్నంగా వారు రిపోర్టు చేయడం జరిగింది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- మంత్రిగారు యిక్కడ యిస్యూను డ్రైవర్ట్ చేయడానికి చూస్తున్నారు· ఇపుడు మేము యిచ్చిన 304 నోటీసు సంగతి ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ డిఫరెంటు నేరేషన్స్ ఉన్నాయి· రెండు ఇన్‌ఫర్మేంటు జరిగాయి····

శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్):- నేను ఒక విషయం యీ హౌస్‌లో లేవనెత్తాను· దాని విషయం ఏమి జరిగిందో చెప్పాలి· అదేమంటే జూబిలీ హాలులో సుధాకరరావుగారు మీటింగులో ఉన్నపుడు నక్సల్స్టు వారి ఫ్లెలను తీసుకుపోయినట్లు పేపర్లలో వార్తలు వచ్చాయి· అదే నిజమైతే యిది చాలా ఇంపార్టెంటు యిస్యూ· కాబట్టి దానివిషయంలో మంత్రిగారు యిక్కడ స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:- ఆ విషయం యిపుడు రిలవెంటు ఏమీ కాదు·

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:- రీలవెన్సీ ఉంది·

Mr. Speaker:- Please pass it on to me. 9·1
ఉ·

శ్రీ సి· నర్సిరెడ్డి:- మీకు పాసాన్ చేసేది కాదు ఇది·

Mr. Speaker:- I have to give a ruling on this issue.

శ్రీ సి· నర్సిరెడ్డి:- ప్రభుత్వం సమాధానం చెప్పాలి· ఆ ఫ్లెల్ పోయింది నిజమేనా? నక్సల్స్టెస్పైన మేము సీక్రెట్‌గా ఎన్నో విషయాలు చెప్పాం·

Mr. Speaker:- Do you have to say anything on tribals? ట్రైబల్స్ ఇష్యూమీద చెప్పండి·

శ్రీ సి. నర్సిరెడ్డి:– పోలీసువాళ్లు కేసు రిజిష్టరు చేసి కోర్టుకు పంపించి నేరాన్ని రుజువుచేయవలసిన బాధ్యత వున్నప్పుడు మంత్రిగారు ఇక్కడ కూర్చుని అదేమీ జరగలేదని చెపితే ఆ కేసు మీరు చేయవద్దని ఇన్‌డైరెక్ట్‌గా పోలీసువాళ్లకు చెప్పడం కాదా?

మిస్టర్ స్పీకర్:– దానిని 304 క్రింద చర్చించాలంటున్నారా?

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇది చాలా ముఖ్యమైన విషయం. దాని గురించి ప్రభుత్వం ఏమి చేస్తుంది? ఈ విధంగా స్టేట్‌మెంట్ ఇవ్వడం న్యాయమా? వారు జవాబు చెప్పాలి లేక 'తే చర్చకు అయినా అవకాశం ఇవ్వాలి. ఏమి సంగతి అనేది తేల్చాలి.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట్).– అధ్యక్షా, సహజంగా గిరిజనులపై జరిగిన అత్యాచారాలు బయటకు రావడమే మహా కష్టం. కాని ఎల్లారెడ్డిపేటలో గిరిజన స్త్రీలపై జరిగిన సంఘటన అనేక సాక్ష్యధారాలతో బయటకు వచ్చింది. పోలీసులు మానభంగం చేయ ఁంపై చర్చించడం ముఖ్యమైంది. ఏదో మామూలుగా ఉంటే ఒక తీరుగా వుండేది. కాని అక్కడ ప్రైమాఫెసి కేసు ఎస్టాబ్లిష్ అయి పోలీసువాళ్లు కొంత చర్య తీసుకొన్న తరువాత మంత్రిగారు ఇచ్చిన ప్రకటన ఏమిటంటే అక్కడ ఆ సంఘటన జరగలేదని. ఇది జగం మిథ్య. పరాయణం మిథ్య అని శంకరాచార్య సిద్ధాంత మాదిరి పెట్టారు. మేమంతాకలిసి రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చాం. దానిని అనుమతించండి.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు (కుప్పం):– ఎల్లారెడ్డిపేటలో సంఘటన జరిగితే మా పార్టీ తరఫున అక్కడికి వెళ్లాము.

మిస్టర్ స్పీకర్:– ఆ డిటెయిల్స్ అక్కరలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆ సంఘటనపై రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చాం. అదేవిధంగా ప్రివిలేజ్ మోషన్ నోటీసు కూడా ఇచ్చాం. వాటిమీదే నూట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్.– 304 క్రింద ఇచ్చిన నోటీస్ గురించి ప్రెస్ చేస్తున్నారా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:– రెండు వున్నాయి రెండింటిని ప్రెస్ చేస్తున్నాం. మమ్మల్ని కించపరిచే విధంగా మంత్రిగారు మాట్లాడారు. అందుకు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాం. మేము పనిలేకుండా ఇక్కడినుంచి అక్కడికి వెళ్లి వాళ్ల కాళ్లూవేళ్లూ పట్టుకొని తప్పుడు సాక్ష్యాలను చెప్పించామని మంత్రిగారు మమ్మల్ని బ్లేమ్ చేయడం జరిగింది. ఒక్కరమే కాదు, నలుగురు ఎం.ఎల్.ఏ.లము వున్నాం. ఇందులో క్లియర్‌గా ప్రివిలేజ్ ఇష్యూ వుంది. కాబట్టి అది అడ్మిట్ చేయాలని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్:– నా రూలింగ్ ఇస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు రూలింగ్ ఇచ్చేముందు రూలింగ్ కోసిన మాకు చదివించాలి లేదా దానిని చదివి వినిపించాలి. అదీ సాంప్రదాయం.

Mr. Speaker:- I will give my ruling. I cannot hear all the members of the House. I have heard Floor Leaders. I will give my ruling. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ మీటింగ్ జరిగినప్పుడు పాసిట్ ఆఫ టైం వల్ల ఇక్కడ డిస్కస్ చేయడానికి కొన్ని ఐటమ్స్ మాత్రమే సెలక్ట్ చేసుకొన్నాం. మనం చర్చించిన దానిలో ఇదికూడా ఒక సబ్జక్ట్‌గా వుండింది. అయితే 22 మరియు 23వ తేదీలకు ఎజెండా ఫిక్స్ చేసేటప్పుడు టైం తక్కువగా ఉంది కనుక ఇండివిడ్యువల్ ఇన్సిడెంట్స్‌ను తప్పించి ఎలక్ట్రిసిటీగాని, హౌజింగుగాని, స్కాలర్‌షిప్స్‌గాని లేక డి.ఎస్.సి. సెలక్షన్స్‌గాని– ఇలాంటి జనరల్ ఐటమ్స్‌కే ప్రాధాన్యత ఇవ్వాలని మనం ఒక ఎగ్రిమెంట్‌కు వచ్చాము. ఆ ఎగ్రిమెంట్ ప్రకారం ఎజెండాలోని ఐటమ్స్ కంప్లీట్ అయిన తరువాత టైంవుంటే ఇతర విషయాలు ముడవమ్ము కాని ఎజెండాను పక్కకు పెట్టి మిగతావి చర్చించకూడదు. నిన్నటి రోజున కూడా రూల్ 304 క్రింద చర్చించవలసిన ఒక ఐటమ్ మిగిలిపోయింది. రూల్ 74 క్రింద చర్చించవలసిన అంశం ఒకటి మిగిలిపోయింది. మళ్లీ ఈరోజు 304 క్రింద రెండు ఐటమ్స్ 74 క్రింద 2 ఐటమ్స్ ఉన్నాయి. కాబట్టి ఆ బిజినెస్‌ను పక్కకు పెట్టి వేరేవిషయం చర్చించడం భావ్యంకాదు. టైంవుంటే మనం అసెంబుల్ అయి తప్పకుండా ఈ ఇష్యూను టేకప్ చేయవచ్చు. ఇక నేను ప్రివిలేజ్‌మోషన్ నోటీసు కూడా చదివాను. పేపర్ స్టేటుమెంటు కూడా చదివాను. స్పీకింగ్ అందులో ప్రివిలేజ్ అనేది లేదు. దాని విషయంలో మంత్రిగారు ఏమి చెపుతారో ఆ ఇష్యూ వచ్చినప్పుడు చూద్దాం. టైంవుంటే ఆ ఇష్యూను టేకప్ చేయవచ్చు కాని ఎజెండాను పక్కకుపెట్టి వేరే ఇష్యూను గురించి ప్రెస్ చేయడం న్యాయం కాదని, ఈ విషయంలో గౌరవ సభ్యులందరూ నాతో సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, తమరు చాలా చక్కగా చెప్పారు. 20వ తారీఖున బి.ఏ.సి. మీట్ అయింది కానీ నిన్న 22వ తారీఖు, ఈరోజు 23వ తారీఖు–20వ తేదీ 22వ తేదీ మధ్యన రెండు రోజుల వ్యవధివుంది. ఆ సమయంలో ముఖ్యంగా మానవత్వంతోచూడవలసిన విషయాలు ఎన్నో జరిగివుంటాయి. కాబట్టి మనం బి.ఏ.సి. నిర్ణయానికే పరిమితమవుదామంటే సమంజసం కాదు. గిరిజన యువతుల మానభంగం జరిగింది. ఇంతకంటే తీవ్రమైన అవమానం మన సమాజానికిగాని, మనకు గానీ ఇంకొకటి లేదు. ప్లెగా గౌరవ శాసనసభ్యులు అక్కడికి వెడితే వాళ్లు సాక్ష్యాధారాలను తిరగదోడడానికి వెళ్లారనే అపనిందవేశారు. దీనిని ప్రత్యేకంగా గుర్తించాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– మన షెడ్యూల్ బిజినెస్‌ను తొందరగా పూర్తి చేసుకొంటే దీని గురించి చర్చించే అవకాశం ఉంటుంది. ఈ ఇస్యూ ఎజెండాలో లేదు కనుక మళ్లీ బి.ఏ.సిలో కన్సల్ట్ చేయవలసివుంటుంది. ఎజెండాను పక్కకు పెట్టి చర్చించడం మాత్రం వీలుకాదు. ఐ యామ్ నాట్ కాంపిటెంట్ టు డు దట్.

(అంతరాయము)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– 304ను అడ్మిట్ చేయడానికి కూడా బి.ఏ.సి. కావాలా?

Mr. Speaker:- I am competent to do it and admit it. కాని ఈ శాసనసభ సమావేశాల్లో చర్చించడానికి మనం ఒక ఎగ్రీడ్ ఫార్ములామీద వెళ్లాము.

కొన్ని ఐటమ్స్‌ను మాత్రమే సెలక్ట్ చేసుకొని వాటిని ఎజెండాలో పెట్టాం టెన్ అనేది కూడా ఇంపార్టెంట్.

(అంతరాయము)

ఎజెండా ముగించుకొని టెన్ మిగుల్చుకొని దీనిగురించి చర్చిస్తే తప్ప ఏమిటో చెప్పండి. నేను 304 రూల్ క్రింద ఇచ్చిన నోటీసును డిస్‌ఎలౌ చేయలేదు. ప్రివిలేజ్ మోషన్ నోటీసును మాత్రమే డిజలౌ చేశానని చెప్పాను. Motion under 304 is pending with me.

(ఈ సందర్భంలో శ్రీ కె. విద్యాధరరావు శ్రీ పి. నాగేశ్వరరావు తదితర ప్రతిపక్ష సభ్యులు ఒక్కుమ్మడిగా నిలబడి మాట్లాడసాగారు)

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- 304ను ఈ రోజు ఎలౌ చేయండి.

మిస్టర్ స్పీకర్:- తమరు టెన్ సేవ్ చేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు ఎలౌ చేయండి. మేము సమయం సేవ్ చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- రూల్ 304 క్రింద ఇచ్చిన నోటీసుగాని, ఎడ్జార్న్‌మెంట్ మోషన్ నోటీసుగాని రిజక్ట్‌చేస్తే రూల్స్‌ప్రకారం మాకు కమ్యూనికేట్ చేయాలి.

మిస్టర్ స్పీకర్:- రిజెక్ట్ చేశానని మీరు ఊహించారు. ప్రివిలేజ్‌మోషన్‌ను మాత్రం డిజలౌ చేశానని ఇదివరకే చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మాకు కమ్యూనికేట్ కాలేదు.

Mr. Speaker:- Privilege Motion I have disallowed. I passed orders this morning. This is a communication from Chair. Ofcourse 304 I have not rejected - that is pending.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను కూడా బి.ఏ.సి. మెంబర్‌నే. ప్రభుత్వపక్షాన్నే కన్సల్ట్‌చేసి ఎలౌ చేయించండి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి టెన్ సేవ్ చేయండి. కోఆపరేట్ చేయండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్ష, తమకు అభ్యంతరం లేకపోతే ఒక మార్గం చెపుతాను. ఎందుకంటే ఇంతటి ప్రాధాన్య సమస్యను చర్చించకుండా వదలిపెట్టడం సముచితం కాదు. దాని విషయంలో మన అభిప్రాయాలు చెప్పడం మన ధర్మంగా భావించాలి. కావాలంటే సమావేశాన్ని రేపటికి కూడా పొడిగించండి, కూర్చుందాము.

మిస్టర్ స్పీకర్:- నేను ప్రతిపక్ష నాయకులను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే బిజినెస్ ట్రాన్జాక్ట్ చేయడం నా డ్యూటీ. అది చేయకపోతే నా డ్యూటీ నేను చేయనివాణ్ణి కాదు. అందువల్ల టెన్ సేవ్ అవుతే ఆ ఐటమ్‌ను తీసుకోవచ్చునని నేను పదే పదే చెపుతున్నాను. నేను బిజినెస్ ట్రాన్జాక్ట్ చేయడానికి మీరు ఏ అధికారం ఇచ్చారో దానిని నిర్వర్తించనివ్వండి. తమరు రేపు తీసుకోండి అంటే ఐ విల్ కన్సిడర్ అన్నాను. ఈ రోజు టెన్ వుంటే ఈరోజే చర్చించడానికి ఒక నిర్ణయానికి వచ్చాం.

శ్రీ సిహెచ్- విద్యాసాగరరావు:- ఇది చాలా ముఖ్యమైన సమస్య.

Mr. Speaker:- I will certainly consider it. ఇంతకంటే నేను 9.20
ఎక్కువ చెప్పలేను. బిజినెస్‌ను పక్కకు పెట్టి ఇంకో ఐటెమ్ తీసుకొనడానికి సిద్ధంగా లేను. ఉ.
ట్నెమ్ సేవ్ చేస్తే కన్‌సిడర్ చేయవచ్చు. ఇంకా ఎక్కువ సమయం తీసుకోకుండా మీరు సహ కరించండి. నేను బిజినెస్ చేయవలసి ఉంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దయచేసి తమరు రూలింగు ఇవ్వండి? 304ను ఎలా చేస్తామనే మాటను చెప్పండి....

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు మీరు సీనియర్ మెంబరు... ఇన్‌హెరెంటు పవర్ ఎప్పుడు యూజ్ చేయాలి? ఫ్లోర్ లీడర్స్ కూర్చుని చేయాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- తమరు ఎప్పుడు తల్చుకుంటే అప్పుడు యూజ్ చేయవచ్చు...

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర సీట్.. కాదు అనడం లేదు. మీరు ట్నెమ్ సేవ్ చేయండి? దానికి అవకాశం ఉందని అన్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎలా చేస్తామంటే కూర్చుంటాను....

మిస్టర్ స్పీకర్:- ఎట్లా కమిట్ చేయమంటారు.. ఐ డెఫినెట్‌లీ కన్‌సల్ట్ ఆల్ ది..

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రాష్ట్రంలో గిరిజనుల రిస్కుకు తమరు రావాలి. పోలీసువారు, ప్రభుత్వం వారు ఏకమైపోతుంటే, కనీసం మీరు అయినా రిస్కుకు రాకుంటే ఎట్లా?.....

Mr. Speaker:- I will definitely consider. Please resume your seats.

Shri Ch. Vidyasagar Rao:- Sir, because you have got all the powers and you can do it. It is also a part of your duties Hon'ble Speaker Sir. మీరు అందరి ఒపీనియన్ తీసుకున్నారు....

Mr. Speaker:- I will definitely consult all the Hon'ble Members on this issue; with all of you and with the Hon'ble Floor Leaders. Then wewill arrive to some conclusion. Please save the time and come to the conclusion.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రేపు సమయం ఉన్నదంటే ఊరుకుంటాము....

Mr. Speaker:- I cannot announce it. Without consulting, time cannot be fixed of which you are well aware. Allowing as

per time is my prerogative and I will use it - but fixing the time for business - it is always done by the floor leaders. Please see that the business is continued. Please co-operate with all the Hon'ble Members and the Chair in conducting this business. Unless all of you co-operate I cannot do anything. Sitting here unilaterally, I cannot announce and everything I I have to consult all the Hon'ble Floor Leaders.

Shri Ch. Vidhyasagar Rao:- Sir, we are depending upon the Hon'ble Speaker but not on the Government...

Mr. Speaker:- As far as the "admission" is concerned you can depend upon me. But fixing the time you can and have to depend on all the floor leaders. Now, let me start my business please.

శ్రీ మహ్మద్ రజబలి (సుజాతానగర్):- అధ్యక్షా, నేను ఒక సజెషన్ చేస్తున్నాను. తమరు ఏమంటున్నారంటే, టెన్‌మ్ సేవ్‌చేయమంటున్నారు. సమస్య చాలా ఇంపార్టెంటు అయినది. దీనికి కాలదోషం పట్టకుండా ఉండాలంటే ఇవాళ దీన్ని చర్చించాలి. దీన్ని కాదు అనకుండా, దీన్ని దాటవేయడానికి అని చెప్పి ఆర్డినెంటుగా వస్తున్నది. ప్రతిష్టంభనకు దారితీయకుండా ఉండాలి. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఆ ఇంపార్టెంటు సమస్యను కొంచెం ఇబ్బందిలో పెడితే దీనిపై రియాక్షన్ వస్తుంది. రియాక్షన్ లేకుండా అన్ని పార్టీలకు తమరు చూడవలసిన బాధ్యత ఉన్నది. దీన్ని 304 కింద తీసుకోవడం చాలా అవసరమని మనవి చేస్తున్నాను. మీరు టెన్‌మ్ సేవ్ చేయమంటే, బి.ఎ.సి. కూర్చోదు కాలదోషం పడుతుంది అనేది నేను మనవి చేస్తున్నాను. దానికి కాలదోషం పట్టిస్తే రియాక్షన్ మిగిలి ఉంటుంది. అది మిగిలి ఉండడానికి వీలులేదు

మిస్టర్ స్పీకర్:- మళ్లీ ఒకసారి చెప్పుతాను. బిఎసిలో ఇది ఇంపార్టెంటు అని పెర్‌స్ చేయబడింది టెన్‌మ్ లిమిటేషన్ వల్ల ఇంపార్టెంటు వాటిని ఇన్‌క్లూడ్ చేశాము గౌరవనీయ సభ్యులు చాలా ఎంఫాసైజ్ చేస్తున్నారు 304ను ఎడ్మిట్ చేయాలా లేదా అనేది నా వాకు, అది నేను చూస్తాను. టీ టెన్‌మ్‌లో చూస్తాను అన్నాను టెన్‌మ్ ఫేక్టు చెప్పేది గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, తరువాత ఫ్లోర్ లీడర్స్ అంతా కలిసి ఒక టెన్‌మ్ ఎడ్జస్టుమెంటుకు వస్తారు. ఇది కొత్త ఏమీకాదు. కనుక సమయం ఇవ్వండి? నన్ను బిజినెస్ చేయనీయండి? అసెంబ్లీ జరుగుతుంటే అవి అన్నీ చూస్తాను.

శ్రీ మహ్మద్ రజబలి:- తెలుగులోకి వచ్చేది ఎట్లా?....

శ్రీ జి. నర్సింహారెడ్డి.- అధ్యక్షా, రూలు 304 కింద నేను ఒక నోటీసు ఇచ్చాను. జవహర్‌నగర్-మధునగర్‌లోని షుగర్ ఫ్యాక్టరీలో వర్కర్స్ అందరూ అన్‌నోటీస్డ్‌గా స్ట్రైకుకు పోయారు. కల్టివేటర్స్‌కు చాలా లాసు అయింది. రు 15 లక్షల రూపాయలు

కల్పివేటర్స్‌కు నష్టం అయింది. కనుక దీన్ని 304 కింద ఎడ్మిట్ చేయాలని కోరుతున్నాను. అది చాలా ఇంపార్టెంటు. రైతులు చాలా బాధపడుతున్నారు. ఆ లాసును ఫ్యాక్టరీవారు కట్టి ఇవ్వాలని మీరు దయచేసి గవర్నమెంటుకు డైరెక్షన్ ఇవ్వాలని మీతో పదేపదే కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి ....

(ఇంటరప్షన్)

(Shri A. Dharma Rao, was trying to speak loudly but could not be heard due to the interruptions, in spite of the directions from the Chair to resume the seat).

మిస్టర్ స్పీకర్:- గౌరవనీయ ధర్మారావుగారు చెప్పేది వినే పరిస్థితి కల్పించేందుకు ప్రయత్నం చేశాను. మీరు ఛైర్‌మీద అంత కోపంగా దయచేసి అనకండి? ఇప్పుడు చెప్పండి ఏమి చెప్పదలచుకున్నారో, వారిని కూర్చోబెట్టి తమతో వినాలని నా అభిలాష. ఛైర్‌మీద సర్‌కాస్టిక్‌గా అనే ప్రయత్నం దయచేసి చేయకండి? మీకు ఇప్పుడు సమయం ఇచ్చాను ఏమిటో చెప్పండి...

Shri A. Dharma Rao (Vemuru):- Sir, either directly or indirectly I did not say anything to the Chair - much less i did not mean any controversy with the Hob'ble Chair, but the manner in which Opposition Members are dealing with....

(Interruptions)

(All the Opposition Members were on their legs.)

మిస్టర్ స్పీకర్:- దయచేసి సబ్జక్టుమీద చెప్పండి....

Shri A. Dharma Rao:- sir, I gave a notice under 304 for discussing about the desparate manner in which the District Co-operative Banks are granting the loans. They are showing descrimination between political parties and financial banks and they are misuing the powers in granting loans by the Central Banks. With the result, lakhs of ryots are deprived the opportunity of getting the loans...

Mr. Speaker:- I have received and as per the agreement between the Floor Leaders in the B.A.C., as the business is only for 2 days, I did not agree. I will consider at Tea-time if possible.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– డా. ఎం.వి. మైసూరారెడ్డిగారిదే మొదలు వచ్చింది...

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. ధర్మారావు:– మేము ఇచ్చిన మూడు కాలింగ్ ఎటెన్షన్లు, మూడు 304లు ఒక్కటికూడా ఎడ్మిట్ కాలేదు. ఒకటిఅయినా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. గత అసెంబ్లీలో – 8వ శాసనసభలో తమకు బాగా తెలుసు. కనీసం మోర్దాన్ హోప్ రూలింగు పార్టీకి ఇచ్చేవారు. లెస్దేన్ హోప్ మాత్రమే అప్పుడు అపోజిషన్‌కు ఇచ్చేవారు. ఈసారి టోటల్‌గా అపోజిషన్‌కు ఇచ్చారు. టోటల్‌గా రూలింగుపార్టీని డెప్రైవ్ చేయడంలో ఏమి న్యాయం ఉందని అడుగుతున్నాను? పైగా వారికి ఇది ప్రివిలేజ్, రైటు అయినట్లుగా, మాకు అటువంటి రైటుగాని లేనట్లుగా వారు ఆరకంగా సభను అల్లరిపెట్టాలని చూస్తున్నారు...

మిస్టర్ స్పీకర్:– మళ్లీ ఒకసారి గౌరవసభ్యులకు చెప్పదలచుకున్నాను. మాదగ్గర సుమారు 100 నోటీసులు 304 కలవు. 100 రూలు 74 నోటీసులు వచ్చాయి. ఫ్లోర్‌లీడర్స్‌ను కన్‌సల్ట్‌చేసి వ్యవధిని దృష్టిలో పెట్టుకుని కొన్ని ఐటెమ్స్‌ను మాత్రమే బిఎసిలో సెలెక్ట్ చేయబడ్డాయి. వాటిని లిస్టులో పెట్టాము. తక్కినవి అన్నీ ఏమీ రిజెక్ట్ చేయలేదు; బ్రేమ్ లేక ఎడ్జస్ట్‌మెంటు లేక పెండింగులో ఉన్నాయి. ఇంతకుముందు చెప్పాను, మళ్లీ చెప్పుతున్నాను. అన్ని పార్టీల ఫ్లోర్‌లీడర్స్ మరియు కాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన లెజిస్లేచర్ మినిష్టరుగారు, చీఫ్‌విప్, ముఖ్యమంత్రిగారు వారు ఇక్కడ నిర్ణయం చేస్తారు. మీకు తెలిసిందే. దాన్ని బిజినెస్ ట్రాన్‌జాక్షన్ చేసే బాధ్యత నాది. రూల్సులో కూడా అట్లాగే ఉన్నది. పక్షపాతంతో వ్యాశాను, కాంగ్రెసు వారిది వ్యాయలేదు అనడం భావ్యం కాదు...

(ఇంటరప్షన్)

30 హౌసును కంట్రోలులో పెట్టే బాధ్యత నాపై ఉన్నది. అది నా డ్యూటీ.. హౌస్‌ను ఆర్డర్‌లో ఉంచడం, చర్చకు తగిన వాతావరణం కల్పించడం నా బాధ్యత. అందుకుగాను మీరందరూ సహకరించండి. మీరు ఫ్రెండ్‌మీద గౌరవంతో, ఎలిగేషన్స్ లేకపోతే సభ బాగా జరుగుతుంది. 304కి సంబంధించినంతవరకు బీబ్రెమ్‌లో ఫ్లోర్‌లీడర్స్‌తో చర్చించి, ప్రయత్నం చేద్దాము. ఈ లోపల బిజినెస్ ట్రాన్సాక్షన్ చేస్తే బాగుంటుంది. బిజినెస్ ట్రాన్సాక్షన్ చేయడం నా డ్యూటీ, లేకపోతే స్పీకర్‌గావుండే అర్హత నాకు లేదు. దయచేసి కోఆపరేట్ చేయండి. Let us go to the 304 please, to continue from where it was left over yesterday. I am also requesting all the Members to Co-operate. I request the Minister for Sugar to look into that and I request Mr. Narasimha Reddy to contact him. Please, Mr. Dharma Rao, you kindly co-operate with Minister for Co-operation. If there is any time available after these discussions, I will try to allow some more time for other 304 and 74 notices, keeping in view the decision of the Business Advisory Committee.

శ్రీ పివిపి. విద్యాసాగర్‌రావు:– మేము హెల్ప్‌లెస్ అవుతున్నాము అధ్యక్షా...

Mr. Speaker:- It is my bounden duty to see that the business of the House is transacted. Otherwise there is no purpose of my sitting here. I have no right to postpone the Agenda of to-day....

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటాము. మీకు కోఆపరేట్ చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిష్టర్‌గారు సభ్యుల మీద ఆరోపణ చేయడం జరిగింది.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- మినిష్టర్‌గారు, గిరిజన యువతులపై అత్యాచారం విషయంలో తప్పుడు స్టేటుమెంట్ యిచ్చినట్లుగా చెబుతూవుంటే, కూర్చోమంటారా?

Mr. Speaker:- There is no purpose of pursuing further. I will sufficiently consider. There is only one way. Please meet me at the tea-time. I will consider. I am not rejecting this in view of the Expression of the Hon'ble Members. The Hon'ble Chief Minister is here. The Hon'ble Members of the Treasury Benches are here. They have sufficiently taken note of. I am also helping you to see that some way out is sorted out...

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈరోజే చివరి రోజు, కనుక టైమ్ లేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు మీ సెంటిమెంట్ ఎక్స్‌ప్రెస్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారుకూడా యిక్కడే వున్నారు.

శ్రీ యస్.టి. రామారావు:- అధ్యక్షా, తమకు సవినయంగా మనవి చేస్తున్నాను. ప్రజలకు కూడా విశ్వాసం కలగాలి. గిరిజన యువతులమీద అత్యాచారం జరిగింది. దయచేసి నవ్వవద్దు (సభ్యుల నుద్దేశించి) దీని విషయం నిర్లక్ష్యం చేయవద్దు. సమావేశాన్ని దయచేసి రేపటికి ఎక్స్‌టెండ్ చేయండి. రేపు కూర్చుందాము.

మిస్టర్ స్పీకర్:- టీ టైములో చర్చించి ఒక నిర్ణయానికి వద్దాము. టీటైమ్‌వరకు ఓపిక పట్టవలసిందిగా కోరుతూ, బిజినెస్‌కు పోతున్నాను.

శ్రీ యస్.టి. రామారావు:- గౌరవనీయ ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను. దయచేసి దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కొంచెం ఓపికపట్టండి. అందరినీ పిలిపించి చర్చించి నిర్ణయం తీసుకుందాము.

శ్రీ యన్·టి· రామారావు:– అధ్యక్షా, రేపు ఎక్స్‌టెండ్ చేస్తున్నామని చెప్పండి·

మిస్టర్ స్పీకర్:– బి·ఎ·సి· ద్వారా నిర్ణయం తీసుకోవలసిన వారు మీరందరే కదండీ·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, మేమందరం కలిసే అడుగుతున్నాము·

మిస్టర్ స్పీకర్:– సెటిల్ చేయవలసింది బి·ఎ·సి·లో కదా·

శ్రీ యన్·టి·రామారావు:– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు యిక్కడే వున్నారు కదా· వారినికూడా అడగండి·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– బి·ఎ·సి·లో అడ్మిట్ చేశామని చెప్పండి·

మిస్టర్ స్పీకర్:– అక్కడ ఫెల్స్ చాలావున్నాయి· మీరు మీ సెంటిమెంట్స్‌ను ఎక్స్‌ప్రెస్ చేశారు· సీరియస్ యిస్యూ అని తెలిసింది·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– చాలాసేపు సమాధానపరచడానికి ప్రయత్నం చేశాము· రాష్ట్రంలో అందరికంటే క్రిందితరగతిగా వున్న గిరిజన మహిళలపై జరిగిన అత్యాచారంపైన కనీసం మీరు అడ్మిషన్‌కు కూడా ఒప్పుకోవడం లేదు కనుక మేము విధి లేక వాకౌట్ చేయవలసి వస్తున్నదని ప్రకటించి, వాకౌట్ చేస్తున్నాము·

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి· మీకే వాక్కులువున్నాయా? నాకు చెప్పే వాక్కు లేదా? There is a charge on me.. please resume your seats. There is an allegation against the Chair and I must explain it first. నేను దాన్ని చర్చించవద్దని అనడం లేదు రిజెక్టు చేశామని అనడం లేదు· టీ బ్రేములో ఆర్డర్ పాస్ చేస్తాను· బిజినెస్ జరిగే మార్గం, జరగడానికి ప్రయత్నం చేద్దామని అన్నాను· తమకు తెలియంది కాదు· స్పీకర్‌కు ఏమీ అధికారాలు వుండవు· మీ అందరి సమ్మతితో హౌస్‌లో పంక్షన్ చేస్తాము· Sufficiently you have focussed the attention. Let us go to the business please. టీ బ్రేమ్‌లో ఒక నిర్ణయానికి వచ్చే మార్గం చూద్దాం· రిజెక్టు చేశామనీ, చర్చించవద్దనీ అనడం లేదు· వాకౌట్ను వద్దు· బిజినెస్ మొదలు కాకముందే వాకౌట్ అంటే ఎట్లా?

శ్రీ యన్· రాఘవరెడ్డి:– మీరు టీ బ్రేమ్‌లో చేస్తారు· అప్పటికే చర్చ అయిపోయి శ్వేతపత్రంమీద చర్చించే అంశానికి పోతాము· ఆ తరువాత చర్చించి ప్రయోజనం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– నా డ్యూటీ చేయనీయకపోతే, మరో మార్గం ఏమిటి?

శ్రీ యన్· రాఘవరెడ్డి:– చేతలు లేకుండా, మాటలతోనే యిప్పటికి అరగంట గడిచింది·

మిస్టర్ స్పీకర్:– అరగంట నావల్ల కాదు అందరివల్ల అయిందని అనుకుంటాను· ఇందులో నా ప్రమేయం ఏమీ లేదు· ఛైర్‌మాట దయచేసి వినండి· 11 గంటలకు కూర్చొని నిర్ణయం తీసుకుందాము·

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిష్టర్‌గారు యిక్కడే వున్నారుకనుక, ఆయన హౌస్ రెస్పాక్టకు వస్తే బాగుంటుంది. సమస్యను సాల్వ్ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారూ, I have already told you several times and from the last give days. You cannot directly address him (The Hon'ble Minister). The Hon'ble Minister will take serious objection if you show hands towards him.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, కోఆర్డినేషన్ కొరకు స్లిప్ పంపకొంటున్నాము. నేను తమద్వారా రిక్వెస్టు చేస్తున్నాను. లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిష్టర్‌గారు సభలోనే వున్నారు కనుక, ఈ యిస్యూలో వారు ఒక స్టేట్‌మెంట్ యిస్తే సమస్య సాల్వ్ అవుతుంది.

మిస్టర్ స్పీకర్:- నేను అడ్మిట్ చేశాక, ఎప్పుడు అనేది సెకండ్ ఫేజ్‌లో వస్తుంది. నేను టీ టైమ్‌లో నా ఆర్డర్ పాస్ చేస్తానని అన్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ రోజు టైమ్ ఎక్కడుంది అధ్యక్షా, టీ టైమ్‌లో అడ్మిట్ చేస్తే, సభ ముందుకు ఎప్పుడు వస్తుంది?

Mr. Speaker:- If you cannot wait till tea-time, I am helpless. You do whatever you like....No more discussion on it please.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, సమయం ఎక్కడుంది? ఇది చాలా ముఖ్యమైన యిస్యూ.

Shri Ch. Vidhyasagar Rao:- Sir, only one word, with your permission please....

Mr. Speaker:- I have nothing to add..... you do whatever you like.....

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు కూర్చోమంటే కూర్చుంటాము. మీరు కోపానికి వస్తే ఎలానండీ.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, యింతగా ప్రాధేయపడ్డా కుదరలేదు అంటున్నారు కనుక విధిలేక, వాకౌట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

(సి.పి.ఐ.యం. పార్టీకి చెందిన గౌ. సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు).

Shri Ch. Vidhyasagar Rao:- Sir, atleast at this stage myke may be given to me....Please let me say one thing. Myke is denied to me. Sir, it is not proper please.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీరు మీ అశక్తతను వ్యక్తం చేశారు కనుక, మేము కూడా నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు).

Shri Ch. Vidhyasagar Rao:- Sir, you are very kind enough and we want to co-operate with you... రాష్ట్రంలో ఉన్న సమస్యల విషయంలో, కొన్ని సందర్భాల్లో, తమపై ఒత్తిడి తెచ్చినందుకు బాధపడుతున్నాము. మీనుండి మేము ఆశించేది హిమాలయపర్వతంలాగా నిశ్చలంగా కూర్చోవాలని అనుకుంటాము. తాము అగ్నిపర్వతంగా మారి మెస్మెక్ యివ్వకపోతే ఎలా అధ్యక్షా. సమయం ఎక్కువ తీసుకోకుండా చెబుతాను. వాకౌట్ చేయబోయే ముందు ఒక్కమాట చెప్పడానికి కూడా మెస్మెక్ యివ్వకపోతే ఎలా? ఇది ఎల్లారెడ్డిపేటలోని గిరిజన మహిళలపై జరిగిన సంఘటన. దానిలో ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ యివ్వడం, పోలీసు వారిమీద సెక్షన్ 376 క్రింద రేప్‌కేసు బుక్ చేసినప్పటికీ - మంత్రిగారు రోశయ్యగారు, వారికి అన్నీ తెలుసు - మంత్రిగారు రేప్ కాలేదు అన్నారు. ఇది వారిని హింసించినట్లు, అగౌరవపరచినట్లు అవుతుంది. అంతే కాకుండా
3.40 పోలీస్ స్టేషన్స్‌లో ఆ అమాయక స్త్రీలను నిలవబెట్టి వారిపై పెస్ కాన్ఫరెన్స్‌ను పెట్టించి
3. ప్రజలందరకు చెపుతున్నారు, తప్పు తోవలు పట్టిస్తున్నారు. పోలీస్ స్టేషన్స్‌లో ఏ వ్యక్తి అయినా ఒక కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్ ఇస్తే that is not admissible in law. మీకు తెలుసు. అటువంటి పెస్ కాన్ఫరెన్సెస్ పెట్టించి ఈనాడు రాష్ట్రప్రజలందరినీ వారు తప్పు తోవ పట్టిస్తున్నారు. నాకు మీరు ఎలా చేయలేదు. మీరు అన్నీ వెయివ్ చేసి ఈ 304కి ఒక 10 నిముషాలు తీసుకుంటే బాగుంటుంది. మీరు ఎలా చేయడంలేదు కాబట్టి మీ నిస్సహాయతను గుర్తించి మిమ్ములను బాధపెట్టకుండా మా పార్టీ ఎమ్.ఎల్.ఏ.లు అందరం వాకౌట్ చేయడానికి విచారపడుతున్నామని మనవి చేస్తున్నాను.

(బి.జె.పి. పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు).

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇంత ప్రయత్నం చేసినప్పటికీ కూడా, అపోజిషన్ బెంచెస్ నుంచి చేసినప్పటికీ కూడా కన్వరన్డ్ మినిష్టర్‌గారు ఎవరైతే స్టేటుమెంటు చేశారో వారు హౌజ్‌లో ఉండి వారు గమ్మున కూర్చుంటే - ఏమీ జవాబు చెప్పకుండా మిమ్ములను నిస్సహాయులుగా చేసినారు కాబట్టి దీనికి నిరసన వ్యక్తం చేస్తూ నేను కూడా వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:- సభా నాయకులు ఉన్నారు. సభను గౌరవంగా నడపాలి. అట్లాగే మంత్రివర్యులు ఉన్నారు. వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వారు ఏమీమాట్లాడకుండా కూర్చున్నారు. గిరిజన యువతులకు, ఆడబిడ్డలకు మానభంగాలు జరుగుతూ ఉంటే మనము హౌస్‌లో ఏమీ మాట్లాడకుండా.... *

(ఇంటరప్షన్స్)

ఆడబిడ్డలకు మానభంగాలు జరిగితే మనకు నవ్వు. హాస్యం – ఇది ఈనాడు ఈహవుస్ మొక్క సేంటస్. ఒకప్రక్క ఆడవారికి మానభంగాలు జరుగుతూవుంటే, దురదృష్టకరమైన నేపథ్యానికి మనం పాల్పడ్డాము కాబట్టి....

మిస్టర్ స్పీకర్:– రామారావుగారు మీరు దయచేసి వినండి. మీరు 304 ఇస్యూ విషయం చెప్పండి. కాని సబ్జక్ట్ మీద డిటెయిల్స్ చెప్పి లాభంలేదు. అది రికార్డులలోకి పోదు.

(ఇంటరప్షన్స్)

సబ్జక్ట్‌మీద అప్పుడే పోకండి. మేము ఎలా చేయలేదు. డిజెలా చేయలేదని మరల ఒకసారి చెపుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– తమరి సిస్పహాయతను నేను గుర్తించాను. కనీసం ఈపేళ కాకపోతే రేపయినా ఈ హవుస్‌ని ఎక్స్‌టెండ్ చేసి దీని విషయములో మాకు డిస్కషన్‌కి అవకాశం ఇవ్వాలని మనవి చేశాను. ఈనాడు మీరుకూడా సిస్పహాయులుగా ఏమీ చేయలేరు కాబట్టి ఇటువంటి హవుస్‌లో కూర్చొని ప్రజల సమస్యలమీద స్పందించకుండా ఉండడంకంటె వెళ్లడం మేలని మా పార్టీకూడా వాకౌట్ చేసోంది.

(తెలుగుదేశం సభ్యులందరు వాకౌట్ చేశారు)

(Shoutings and Clappings from both sides)

Mr. Speaker:- No clappings and shoutings. The out-going Members also should not shout inside the House.

శ్రీ ఎమ్. ఓంకార్:– మీరు తరువాత ఆలోచిస్తామని చెప్పినప్పటికీకూడా వాస్తవంగా పాలకపక్షంనుంది ఖచ్చితంగా టైమ్ ఎక్స్‌టెండ్ చేసి కోఆపరేట్ చేసే పరిస్థితి అగుపడడం లేదు కనుక నేను పాలకపక్షం వారియొక్క పక్షపాత మొండివైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య(సిరిసిల్ల):– ఇది గిరిజనులకు ఈరోజు జరుగుతున్న అన్యాయం. కరీంనగర్ జిల్లా, ఎల్లారెడ్డిపేట నా నియోజకవర్గంలో ఒక భాగం. మేమందరం దానిని చాలా సీరియస్‌గానే ఆలోచించాము. ఎంక్వయిరీ చేసి వచ్చాము. తమరికి 304 క్రింద నేను కూడా ఒక నోటీసు ఇచ్చాను. ఇంతకంటే ముఖ్యమైన విషయాలు ఉన్నాయని ఈ విషయం తీసుకోకుండా ఈరకమైన వైఖరి అవలంబించడం ప్రభుత్వానికి మంచిది కాదు. క్షేమకరం కాదు. దీనిని తీసుకోడానికి నిరాకరిస్తున్నారు అంటే ప్రభుత్వం గిరిజనులమీద మాపించే మొసలి కన్నీరే అని ఈ విషయములో మేము వాకౌట్ చేస్తున్నాము.

(వాకౌట్ చేశారు)

శ్రీ జి. నరసయ్య (ఎల్లందు):– ఈనాడు ప్రభుత్వాలు ఎన్ని మారినా గిరిజనులు అంటే కాని, మహిళలంటేకాని వారిని బేమలు, దోమలులాగ వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ

విధానంగా కప్పిపుచ్చుకోడానికి ఇలా జరుగుతోంది కాబట్టి దీనికి వ్యతిరేకముగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరికీ సమయం ఇవ్వడం లేదు....

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- మా అభిప్రాయాలు చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- దీనిమీద చర్చించడం లేదు ఇప్పుడు. మీరు కూడా వాకౌట్ చేయదలచుకుంటే చేయవచ్చు. 304 - నర్సిరెడ్డిగారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో.....

(ఇంటరప్షన్స్)

شری ابراہیم بن عبداللہ سقطی:- ہم نے بھی ایک 304 رولس کے تحت دونوں شہروں کو پینے کے پانی کیلئے ایک نوٹس دیئے تھے - اسمیں ہمارا نام نہیں ہے -

مسٹر اسپیکر:- اڈیشنل لسٹ میں منگوالیا ہوں - اسمیں آپ لوگوں کے نام بھی ہیں - میں ضرور پ کو بھی وقت دونگا -

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):- నేను ఇంట నగరాలకు నీటి విషయములో నోటీసు ఇచ్చాను.....

మిస్టర్ స్పీకర్:- నేను పిలుస్తాను. లిస్ట్ తెప్పించుకున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇంట నగరాలలో మంచినీటికి చాలా ఇబ్బంది అవుతోంది..

మిస్టర్ స్పీకర్:- ఐటమ్ ఉన్నది, తమరి పేరుకూడా ఉన్నది, నేను పిలుస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మాకు అవకాశం లేదంటే ఎట్లాగ?

మిస్టర్ స్పీకర్:- అది కూడా 304 క్రింద ఉన్నది. తమరి పేరు కూడా అందులో ఉన్నది. నేను తమరినే పిలుస్తాను. రెండును పట్టాలమీద ఎక్కనివ్వండి, మీరు ఇంక దానిలో హ్యాయల్ ఏడ్ చేస్తే నేను చేసేది ఏమీలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- పట్టాలమీద ఎక్కి మళ్లీ దిగుతోంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా.....

(రెండు చేతులు జోడించి మాట్లాడడానికి ప్రారంభించారు)

మిస్టర్ స్పీకర్:- ఈ హౌస్‌లో చేతులు జోడించే సాంప్రదాయం ఉన్నదో లేదో కాని ఈ హౌస్ నడవాలంటే మీరు దయచేసి కోఆపరేట్ చేయండి. ప్రతివారు ఇచ్చిన నోటీసులు ఇంపార్టెంట్. నేను తప్పకుండా 'టీ' బ్రేములో చూస్తాను. నన్ను టిజిసెస్ చేయనివ్వండి.

(ఇంటరప్షన్స్)

నేను ఏమీ వినదలచుకోలేదు. I will be compelled to take drastic action if any Member raises without my permission.

రూలు - 304 క్రింద ప్రభుత్వముదృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) జిల్లా ఎంపిక సంఘాలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో గత సంవత్సరం ఉపాధ్యాయుల ఖాళీలు క్రొన్ని వేల సంఖ్యలో ఏర్పడ్డాయి. దానిని పురస్కరించుకొని జిల్లాలలో ఉండేటట్టువంటి డి.ఎస్.సి.స్ ఎడ్వర్టైజ్‌మెంట్స్ ఇచ్చి కాండిడేట్స్‌ను పిలిపించి ఇంటర్వ్యూ చేసి మెరిట్‌పెన, లేకపోతే ఓరల్ ఇంటర్వ్యూ పెన కాని సెలక్ట్ చేయడం జరిగింది. ఈ రెండింటిని పురస్కరించుకొని సెలక్ట్ చేసిన తరువాత ఒక లిస్ట్ కూడా తయారుచేసి పెట్టారు. మరి దానిని పురస్కరించుకొని ఈ ఖాళీలు భర్తీ చేస్తూ వచ్చారు. ఇలాగ ఇంకా పూర్తిగా ఖాళీలు భర్తీకాకముందే కొన్నివందల ఖాళీలు అలాగే ఉండిపోయాయి. ఈ సెలక్ట్ చేసిన కాండిడేట్స్ లిస్టులు ఉండిపోయాయి. ఇప్పుడు సెలక్ట్ చేసి ఉంచిన అభ్యర్థుల ఖాళీలలో భర్తీ చేయకుండా గవర్నమెంట్ బ్యాన్‌ఆర్డర్ ఇస్యూ చేసింది సెలక్ట్ అయిన కాండిడేట్స్ వయోపరిమితి కూడా దాటిపోతూ ఉన్నది. మరి స్కూల్స్‌లో ఖాళీలు అదే విధంగా ఉండిపోవడం వల్ల ఆ స్కూల్స్ సరిగా పనిచేయకుండా ఉండిపోతున్నాయి. దీనివల్ల విద్య సరిగా జరగడం లేదు. మరి ఈ బ్యాన్ ఆర్డర్ ఎందుకు ఇస్యూ చేసారో? దీని వల్ల అటు ఉపాధి కల్పన కోల్పోతూ ఉంది; స్కూల్స్‌లో ఎడ్యుకేషన్ పాడవుతూ ఉంది. మరి మండలాలలో కాని, జిల్లా పరిషత్తులలో కాని స్కూల్స్ పని చేయకుండా పోయాయి. ఈ బ్యాన్ఆర్డర్‌ను తొలగించి తొందరగా ఈ ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందని తమరి ద్వారా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కూడా, 9.50 అడ్మినిస్ట్రేషన్ అడ్మినిస్ట్రేషన్‌లాగానే ఉండాలి. జిల్లా సెలెక్షన్ కమిటీలు ఏర్పాటు కావడం, ఉపాధ్యాయుల ఎంపిక కావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, పాత ప్రభుత్వం మీద గల వ్యతిరేకతతో బ్యాన్ విధించడం భావ్యం కాదు. వెంటనే బ్యాన్‌ను తొలగించండి. ఎక్కడయినా కొన్ని కేసులలో అక్రమాలు జరిగితే ఆ ఇండివిడ్యువల్ కేసులను వీచారించవచ్చును. దానికి అభ్యంతరం లేదు. కానీ సెలెక్ట్ చేసిన అభ్యర్థులకు ఉద్యోగాలు వచ్చేట్లు చేయాలి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అధ్యక్షా, మరొక రెండు నెలలలో పరీక్షలు రాబోతున్నాయి. టీవర్స్ లేకుండా, పాఠాలు చెప్పకుండా, పరీక్షలు ఎట్లా నిర్వహిస్తారు?

ఆ రకంగా నిర్వహించడం ఎట్లా సబబు? సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఉన్నారు. ఎన్నో వేకెన్సీలున్నాయి. స్కూల్స్‌లో టీచర్లు లేరు. సెలెక్ట్ చేసిన వారికి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వకుండా ఆపారు. బ్యాన్‌ను వెంటనే తొలగించాలి. కృష్ణా, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో – దాదాపు అన్ని జిల్లాలు అని కూడా చెప్పే అవకాశముంది – ఇదే పరిస్థితి ఉంది అభ్యర్థులు తిరుగుతున్నారు. స్కూల్స్‌లో టీచర్ల పోస్టులు ఖాళీగా ఉండి, పిల్లలు బాధపడుతున్నారు. కేవలం పరీక్షలకు రెండు మాసాల వ్యవధి మాత్రమే ఉంది. ముఖ్యమంత్రిగారు దయచేసి గమనించాలి. తప్పులు ఉన్నచోట్ల తప్పకుండా చర్య తీసుకోండి. దానికి అభ్యంతరం లేదు. కానీ బ్యాన్ తొలగించండి. మొత్తంగా బ్యాన్ విధించడం ఏమాత్రం సవ్యంగా లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రూల్ – 304 క్రింద ఉన్న పేర్లు కాకుండా ఇంకా కొన్ని పేర్లు ఉన్నాయి. శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, శ్రీ డి ముద్దుకృష్ణమ నాయుడు, శ్రీ కె. ఎర్రన్నాయుడు, శ్రీ జి. శ్యాంసుందర శివాజీ, శ్రీ గోపాలకృష్ణారెడ్డి, శ్రీ సిపాచ్. పితల్‌రెడ్డి, శ్రీ వి. నారాయణరావు, శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు, శ్రీ బి. బాల్‌రెడ్డి, శ్రీ టి.రాజేశ్వర్, శ్రీ మస్కతి, శ్రీ వి.జయపాల్, శ్రీ డి.శివరామరాజు, డా.ఆర్.రవీంద్ర నాథరెడ్డి, పార్టీకి ఒకరు చొప్పున క్లుప్తంగా పాయింట్స్ చెబితే రిప్లయ్ ఇస్తారు. ఆ తరువాత ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ అడగవచ్చు. ఇప్పుడు శ్రీ శివరామరాజు.

శ్రీ డి. శివరామరాజు (అశ్వారావుపేట):– అధ్యక్షా, ఇది 'అనుమానం పెనుభూతం'గా తయారయింది. ఉద్యోగులకు అనుమానం వచ్చేట్లు బ్యాన్ చేస్తే, ఎఫెక్ట్ అయ్యేది విద్యార్థులే. ప్రభుత్వంయొక్క కత్తివేటు వీరినికూడా వదలలేదు. చాలా స్కూల్స్‌లో ఉపాధ్యాయులు లేని పరిస్థితి ఉంది. సెలెక్ట్ అయి ఉన్న ఉపాధ్యాయులకు ఒకవ్వెపున పోస్టులు ఇవ్వవలసి ఉంది. విద్యార్థులకు పరీక్షలు రాబోతున్నాయి. ఆ ప్రకారంగా ఉన్న పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తూ, "అనుమానం పెనుభూతం" మాదిరిగా ఉండేట్లు వ్యవహరిస్తుండడంవల్ల 3,464 మంది టీచర్లు సెలెక్ట్ అయి ఉద్యోగాలకు సిద్ధంగా ఉన్న సందర్భంలో "కత్తివేటు" వేసినట్లయింది. 477 ఉపాధ్యాయులు లేని స్కూల్స్‌లో....

మిస్టర్ స్పీకర్:– ఉన్న సమయంలో బిజినెస్ ట్రాన్సాక్షన్ కావాలి. క్లుప్తంగా చెప్పాలి. ప్రతి మెంబరూ ఒక్క నిముషంకూడా వదలము అనేట్లుగా ఉంటే సమయం చాలదు.

శ్రీ డి. శివరామరాజు:– ఇది విద్యార్థులకు సంబంధించినది. దీనికికూడా బ్యాన్ పెడుతున్నారా? దీనికి కూడా కోత పెడుతున్నారా? కత్తివేటు వేస్తున్నారా? విద్యార్థులకు మార్చిలో పరీక్షలు టీచర్లు లేకుండానా? ఎట్లా? ఈ విషయం సభ దృష్టికి తేరాదు అంటే ఎట్లా? న్యాయం చెప్పండి. కాంగ్రెస్ ప్రభుత్వము 35 సంవత్సరాలలో.....

మిస్టర్ స్పీకర్ - క్లుప్తంగా చెప్పండి.

శ్రీ డి. శివరామరాజు:- ఫిగర్స్ చెబుతున్నాను. 1982లో మనరాష్ట్రంలో 29.7 శాతం అక్షరాస్యత ఉంటే, కేరళలో 69 శాతము, కర్ణాటకలో 38 శాతము, తమిళనాడులో 46 శాతము ఉంది. ఆల్ ఇండియా రేషియో 36 శాతం ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఐ యాం సారీ శివరామరాజుగారూ, "ఇట్ విల్ నాట్ గో ఆన్ రికార్డ్"·····

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. శివరామరాజు:- ప్రజలు క్షమించరు. వెంటనే బ్యాన్ తీసివేస్తూ, తక్షణమే టీచర్ల నియామకాలు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్ట్‌మీద చెబితే నేను ఇంటర్‌ఫియర్ కాను.

శ్రీ డి. శివరామరాజు:- ఇది సబ్జెక్ట్ కాదా?

మిస్టర్ స్పీకర్:- సెలెక్ట్ కమిటీవారు స్టాప్ చేశారు. అది లేకుండా చేయాలని చెప్పాలి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూల్):- అధ్యక్షా, కర్నూలు జిల్లాలకు సంబంధించి 1100 టీచర్లను అప్పాయింట్ చేసుకొనవలసిన అవసరం ఉండగా, దురదృష్ట వశాత్తు కర్నూలు జిల్లాలో బ్యాన్ విధించారు. రాష్ట్రవ్యాప్తంగానే బ్యాన్ విధించారు కానీ కొన్ని కారణాలవల్ల కర్నూలు జిల్లాలో అసలు సెలక్షన్ కూడా చెయ్యలేదు. ఇప్పుడున్న నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం స్పందించి, వెంటనే బ్యాన్ లిఫ్ట్ చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, రెండు విషయాలు మనవి చేస్తాను. జి.వో. ఎం.ఎస్.నెం. 68ని వెంటనే రద్దు చేయవలసిన అవసరం ఉంది. రు. 392 జీతంమీద 'కట్టుబానిసలు'గా టీచర్లను 16 వేల మందిని పోస్ట్ చేశారు. దానిని వెంటనే రద్దు చేయాలి. తరువాత రెగ్యులర్ పోస్టులలో వారందరినీ నియమించవలసిన అవసరం ఉంది. వెంటనే నియమించాలి. లేకపోతే వెట్టిచాకిరీ క్రిందకు వస్తుంది. కనుక ఆ జి.వో.ను రద్దు చేయాలి. ముఖ్యమంత్రిగారు దోక్కం చేసుకోవాలి. సి.ఎం. గారివద్ద ప్లేలు ఉంది. వెంటనే వారు చర్య తీసుకోవాలి. బ్యాన్‌ను తొలగించాలి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. వెంటనే బ్యాన్ రద్దు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ఈరోజే ప్రకటించాలి. చాలా జిల్లాలలో ధర్నాలు జరుగుతున్నాయి. సెలెక్ట్ అయిన టీచర్లు తమకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆందోళనగా ఉన్నారు. వివరాలు చెప్పాలి. స్కూలు తెరిచేటప్పుడు ఉపాధ్యాయులు లేకపోతే ఆయా గ్రామస్థులు ఎంతో బాధపడతారని మనం అర్థం చేసుకోవాలి. ఇది జటిల సమస్య. కనుక వెంటనే చర్య తీసుకోవాలి.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు: (1) జిల్లా ఎంపిక సంఘాలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వివరాలు చెప్పవలసిన అవసరం లేదను కుంటున్నాను. జిల్లాలవారీగా ఎంపిక అయిన అభ్యర్థుల లిస్టును ముఖ్యమంత్రిగారు తెప్పించుకుని ఉండవచ్చు. సెలెక్ట్ అయిన తరువాతకూడా వారికి అప్పాయింట్‌మెంట్‌ఫై బ్యాన్ పెట్టడంవల్ల, నియామకాలు ఆగిపోయాయి. డూమ్స్ ఫేస్‌తో "మళ్లీ ఆ నియామకాలు రద్దుచేసి ఇంటర్వ్యూలు పెడతారా" ఎన్నో రోజులు బాధపడి సెలక్ట్ అవడం జరిగింది. మా జీవితాలు ఏమిటనీ" అభ్యర్థులు బాధపడుతున్నారు. బ్యాన్ లిఫ్ట్ కావడం డిలే అయితే ఏజ్ బార్ అయ్యే ప్రమాదముంది. దానిపై ఏమీ చేయలేము. బ్యాన్ లిఫ్ట్ చేయాలి. జిల్లాల వారీగా లిస్టులు చాలావరకూ ప్రిపేర్ అయినాయి. ఫిలప్ చేయాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారున్నారు. ఈ సమస్యపైన చర్చను వారు గమనించడం లేదు గమనిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- సంబంధిత మంత్రిగారున్నారు.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):- మేము గమనిస్తూనే ఉన్నాము. అధ్యక్షా, గౌరవ సభ్యులు డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీలలో చేసిన ఉపాధ్యాయుల ఎన్నిక గురించి లేవదీశారు. గత ఏడాది జరిగిన డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలో 23,579 ఖాళీలలో 17,776 ఖాళీలు భర్తీ చేయడం జరిగింది. ఇంకా 5,803 భర్తీ చేయవలసిన అవసరం ఉంది. దీనిలో ఈ 5,803 ఖాళీలలో 3,085 ఖాళీలను అప్పుడు గత ప్రభుత్వం ఇచ్చిన ఆంక్షలు లేక ఆదేశాల వల్ల కొన్ని నిలిచిపోయాయి. అప్పుడు కొన్ని ఫిర్యాదులు వచ్చినందువల్ల ఇప్పటి ప్రతిపక్ష నాయకులూ, అప్పటి ముఖ్యమంత్రిగారు కొన్ని జిల్లాల్లో రిక్యూట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేయడం జరిగింది దీనిలో ముఖ్యంగా విశాఖపట్నంలో జిల్లాపరిషత్తు అధ్యక్షుల వారి అధ్యక్షత క్రింద సెలక్షన్ కమిటీ జరిగితే అవి సరిగా జరగ లేదని ఎవరో ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదు మీద ఐ.జి. ఇంటిలిజెన్సు వారికి ఎంక్వయిరీ చేయమని పంపించడం జరిగింది. ఆ రిపోర్టు ఇంకా రావలసి ఉంది. ఆ పోస్టుల సంఖ్య 1081. మహబూబ్‌నగర్‌లో 302 ఖాళీలలో 159 స్పెషల్ టీచరు పోస్టులు. ఎస్.టి.లకు 60 పోస్టులు రావలసి ఉన్నాయని కొంతమంది ఫిర్యాదు చేయడంవల్ల అప్పటిముఖ్యమంత్రి గారు దీనిని కూడా రేపు అపు చేయడం జరిగింది. అప్పుడు ఎస్.సి. బోగస్ సర్టిఫికేట్లు ఎక్కువగా ఉన్నాయని అన్నందువల్ల వాటిమీద ముఖ్యమంత్రిగారు ఈ రిక్యూట్‌మెంటు అపు చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ విషయం డిపార్ట్‌మెంటుకు వచ్చినప్పుడు ఐ.పి.ఎస్. అధికారుద్వారా ఎంక్వయిరీ చేయడం జరిగింది. కానీ ఎస్.సి. సర్టిఫికేట్లు మాసేది సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు కాబట్టి వారు జాయింటు కలక్టరును నియమించారు. ఆ రిపోర్టుకూడా రావలసి ఉంది. ప్రకాశం జిల్లాలో 14 ఖాళీలు ఉర్దూ మీడియం క్యాండిడేట్సుకు చేయవలసి వచ్చింది. మెరిట్‌లో వచ్చింది ఒక్కరు మాత్రమే. కనుక ఆ 14 ఖాళీలు నిలిచిపోయాయి. వారు ట్రిబ్యునల్‌కు వెళ్లడం అక్కడ ఫిటిషన్ ఎలా చేయడం జరిగింది దానిమీద నిర్ణయం చేయడం జరుగుతుంది. అలాగే ఆదిలాబాదు జిల్లాలో 647 వేకెన్సీలలో 507 స్పెషల్ టీచర్ పోస్టులు, కొంతమంది ఎంప్లాయ్‌మెంటు ఎక్సేంజ్‌లో

ఎస్.సిలను సెలక్ట్ చేయాలని ఫిర్యాదు చేస్తే వాటిని ఆపుదల చేయమని అప్పటి మంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కర్నూలు జిల్లాలో సెలక్షను జరిగేప్పుడు అక్కడున్నటువంటి జిల్లా పరిషత్ అధ్యక్షులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చినందువల్ల ఆపుచేయడం జరిగింది. తరువాత ఎన్నికలు రావడంవల్ల అవి ఆపుదల చేయడం జరిగింది. దానిమీద పరిశీలనచేసాము. దానిమీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లాలో 131 పోస్టులున్నాయి. వాటిని కూడా భర్తీ చేస్తాము. అనంతపురం జిల్లాలో 1266 పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. ఇంకా 709 పోస్టులు ఫిలప్ చేయవలసిన అవసరం ఉంది. దానిని త్వరలో పూర్తి చేస్తాము. మొత్తంమీద 17,776 పోస్టులు ఫిలప్ చేసాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కృష్ణా, నల్గొండ జిల్లాల గురించి ఏమీ చెప్పలేదు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- ఒక్క కృష్ణా జిల్లాయే కాదు మొత్తం జిల్లాల గురించి వివరాలు నావద్ద ఉన్నాయి. అవి ఇప్పుడే సభకు తెలియజేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- లెట్ హిమ్ సర్కులేట్ ఏ పేపర్ బిఫోర్ ది హౌస్.

శ్రీ ఆర్. వైంగారెడ్డి:- అక్కరలేదు అధ్యక్షా, 5 నిముషాలలో మొత్తం చెబుతాను. తొందర లేదు. శ్రీకాకుళంలో మే, 1989లో 127 ఖాళీలు పూర్తి చేయబడ్డాయి. ఇంకా 207 ఫిలప్ చేయవలసి ఉంది. విజయనగరం జిల్లాలో 1328 ఫిలప చేయబడ్డాయి. ఇంకా 162 భర్తీ చేయాలి. విశాఖపట్నం జిల్లాలో 1081 ఫిలప్ చేయవలసి ఉంది. ఈస్ట్ గోదావరి జిల్లాలో 969 ఫిలప్ చేయబడ్డాయి. ఖాళీలు ఉన్నవి 248. వెస్ట్ గోదావరి జిల్లాలో 768 ఖాళీలు భర్తీ చేయడం జరిగింది. ఇంకా 41 ఖాళీలున్నాయి. కృష్ణా జిల్లాలో 1115 ఆల్రెడీ ఫిలప్ చేయడం జరిగింది. ఇంకా 56 ఖాళీలున్నాయి. గుంటూరు జిల్లాలో 728 ఫిలప్ చేయడం జరిగింది. ఇంకా 141 ఫిలప చేయాలి. ప్రకాశం జిల్లాలో 588 ఫిలప్ చేశాము. ఇంకా 166 ఫిలప్ చేయవలసి ఉంది. నెల్లూరు జిల్లాలో 992 భర్తీ చేశాము. ఇంకా 112 ఖాళీలు ఉన్నాయి. కర్నూలు విషయం ఇంతకు ముందు చెప్పాను. దానిమీద మేము నిర్ణయం తీసుకొంటాము. త్వరలో ఉత్తరువులు కూడా వారికి పంపించడం జరుగుతుంది. అనంతపురం జిల్లాలో 1266 ఖాళీలు భర్తీ చేయడం జరిగింది. ఇంకా భర్తీ చేయవలసినవి 709. కడప జిల్లాలో భర్తీ చేసినవి 2449. చేయవలసినవి 65. చిత్తూరు జిల్లాలో 1098 ఖాళీలు భర్తీ చేయడం జరిగింది. ఇక అక్కడ ఖాళీలు లేవు. రంగారెడ్డి జిల్లాలో భర్తీచేసిన పోస్టులు 514. చేయవలసినవి 150. మెదక్ జిల్లాలో భర్తీచేసినవి 928, చేయవలసినవి 199. నిజామాబాదు జిల్లాలో భర్తీ చేసినవి 231. చేయవలసినవి 140. మహబూబ్‌నగర్ జిల్లాలో భర్తీచేసిన పోస్టులు 1219, చేయవలసినవి 302. నల్గొండ జిల్లాలో భర్తీ చేసినవి 672 చేయవలసినవి 90. వరంగల్లు జిల్లాలో భర్తీచేసినవి 1065. చేయవలసినవి 6. ఖమ్మం జిల్లాలో భర్తీ చేసినవి 767. చేయవలసినవి 12. కరీంనగర్ జిల్లాలో భర్తీ చేసినవి 399 చేయవలసిన ఖాళీలు 131. ఆదిలాబాదు జిల్లాలో భర్తీ చేసినవి 253, చేయవలసినవి 647. ఇంతకు ముందు చెప్పినప్రకారం కొన్నిజిల్లాల్లో

గత ప్రభుత్వం చేసిన అంక్షలవల్ల ఇవి నిలుపుదల చేయడం జరిగింది. మిగిలిన 1500 పిల్లర ఫిలప్ చేయడానికి చర్య తీసుకొంటాము.

(అంతరాయం)

20,579 పోస్టులలో కేంద్రప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం ప్రకారం బ్లాక్ బోర్డ్ ఆపరేషన్ క్రింద 16,835 పోస్ట్‌లు శాంక్షన్ అయినాయి. దానిలో ఆల్‌రడీ 14,012 పోస్ట్‌లు ఫిలప్ చేయడం జరిగింది. కానీ దానిలో బ్యాలెన్స్ 2,823 పోస్ట్‌లు ఫిలప్ చేయ వలసివున్నది. ఇప్పుడు బ్యాన్ ఎందుకు పెట్టారో కూడా తెలియజేస్తున్నాను. విశాఖపట్టణం నుంచి కానీ, కరీంనగర్ నుంచి కానీ, ఆదిలాబాదు నుంచి కానీ కొన్ని ఫిర్యాదులు అందడం వలనను, ఇప్పుడే కొత్తగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందువల్లను, కొన్ని ఆర్థిక పరిస్థితుల వల్లను బ్యాన్ పెట్టడం జరిగింది.

(అంతరాయం)

ఇప్పుడు భర్తీ చేయవలసిన పోస్ట్‌లు 5,803. దీనిలో ఈ ఫిర్యాదుల వలన నిలపబడిన పోస్ట్‌లు 3,085. విచారణ రిపోర్టు తెప్పించుకొని త్వరలో ఆ పోస్ట్‌ల గురించి ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. ఇంకా సుమారుగా 2,000లకు పైగావున్న పోస్ట్‌లను కూడా త్వరలోనే ఫిలప్ చేస్తామని మనవి చేస్తున్నాను. దానికి వేరే కారణాలు ఏమీ లేవు. త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- స్టాటిస్టిక్స్‌కు సంబంధించినంతవరకు ఒక స్టేట్‌మెంట్ రడీ చేసి వి డిస్ట్రిక్ట్‌లో ఎన్ని ఫిలప్ చేసినారో ఎన్ని ఖాళీలు వున్నాయో స్టేట్‌మెంట్ మెంబర్స్ ఇన్ ఫర్మేషన్ కొరకు సర్క్యులేట్ చేస్తే సరిపోతుంది.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ):- అధ్యక్షా, కొంచెము స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. నేను మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- 304 నోటీస్ ఇచ్చినదానిలో తమరి పేరు వుంటేనే అవకాశం వుంటుంది. అయినా సమయంవుంటే అవకాశం యివ్వడానికి ప్రయత్నిస్తాను. దయచేసి కూర్చోండి. వాక్కువున్న వాళ్లను పక్కకు పెట్టి మిమ్ములను పిలవలేను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- అధ్యక్షా, వారు స్టేట్‌మెంట్ అడిగారు. స్టేట్‌మెంట్ వారికి పంపించడం జరుగుతుంది.

శ్రీ డి. శివరామరాజు:- గౌరవనీయ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో....

మిస్టర్ స్పీకర్:- బ్యాన్ తీసి వేస్తామన్నారు. అందరినీ అప్పాయింట్ చేస్తామన్నారు. స్టేట్‌మెంట్ కూడా సర్క్యులేట్ చేస్తామన్నారు. మీరు ఒకటే పార్టీలోవుండి ఇంత అల్లరి చేస్తే ఎలా, అయిదు పేరును ఇచ్చినారు. నలుగురికి ఛాన్స్ ఇచ్చినాను. నీర్సిరెడ్డిగారు

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ఇప్పుడు 5,503 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పిటీషన్‌ద్వారా 3,085 ఉంచబడ్డాయని, 2,000 పోస్టులు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. పెట్టిన బ్యాన్‌ను ఎత్తివేస్తామని, ఉన్న పోస్టులన్నీ ఫిలప్ చేస్తామని స్పెసిఫిక్‌గా ఎస్యూరెన్స్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు దయచేసి ఎవరు ప్రశ్న వేసింది వారి పేరు వ్రాసుకొని ఒకటేసారి రిప్లయ్ ఇవ్వండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు చెప్పినది సరైన ఫిగర్స్ కావు. నల్గొండ జిల్లాలో 70 పోస్టులు ఏమో ఖాళీగా వున్నాయన్నది వాస్తవం కాదు. 160, 170 అది కూడా హరిజన, గిరిజన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫిలప్ చేస్తామని గవర్నమెంట్‌కు వ్రాస్తే పరిశీలన యివ్వకుండా ఆపి వేశారు. మరల ఈ రకంగా చెబుతున్నారు. ఫిగర్స్ కూడా సక్రమంగా లేవు. మరి ఈ బ్లాక్ బోర్డ్ ఆపరేషన్ రెండువేలని చెప్పి ఈ అయిదు, రెండు కలిపి ఏడు వేలా, లేక రెండు కలిపి ఏడు వేలా?

మిస్టర్ స్పీకర్:– స్టాటిస్టిక్స్ స్టేట్‌మెంట్ తమకు వస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అప్పర్‌ప్రైమరీ స్కూల్స్‌లో స్పెషల్ టీచర్స్, పి.ఇ.టి.లు మొదలుగాగల టీచర్స్‌ను తీసువేశారు. వాటిని ఇంతవరకు ఫిలప్ చేయలేదు. ముగ్గురితోటి ఏడు తరగతులు నడుస్తున్నాయి. అసలు ఇద్దరితోటే ఏడు తరగతులు నడుస్తున్నాయి కొన్ని చోట్ల. అలాంటి చోట వెంటనే ఫిలప్ చేయించడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన ఫిగర్స్ ప్రకారంగానే ఈ రోజు 5,503 ఖాళీలు వున్నాయి. అయితే వీటిని ఎప్పుడు భర్తీ చేస్తారు? ఏ తారీఖునాటికి భర్తీ చేస్తారు? రేపు ఎగ్జామినేషన్స్ రాబోతున్నాయి. ఎప్పుడో భర్తీ చేస్తాము, వచ్చే సంవత్సరం భర్తీ చేస్తామంటే సరిపోదు. ఎప్పుడు, ఒక 8 రోజులలోనా, 20 రోజులలోనా, నెల రోజులలోనా ఆ విషయం ఖచ్చింతంగా చెప్పాలి. రెండవది మహబూబ్‌నగర్‌లో 159 పోస్టులు ఖాళీగా అలాగే వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగంలో మహబూబ్‌నగర్ అన్నిటికంటే వెనుక బడిన ప్రాంతము. వేకెన్సీస్ అక్కడనే ఎక్కువగావున్నాయి. మరి ఇప్పుడు విద్యావిషయంలో అక్కడ ముందుకు రావాలి. దానికి ఏమయినా ప్రత్యేకత చూపిస్తారా? వెనుకబడిన ఏరియాలను మేము ఐడెంటిఫై చేస్తాము. ఏదో బాగు చేస్తామని అంటున్నారు. ఆ ఏరియాకు ఏమయినా ప్రత్యేకత చూపిస్తారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– జనరల్ టీచర్స్ ఫిగర్స్ సర్కులేట్ చేస్తామన్నారు. వాటిని ఈవాళనే సర్కులేట్ చేయించమని కోరుతున్నాను. వారు కారణాలు స్పష్టంగా చెప్పలేదు. కానీ వారు చెప్పిన కారణాల వరకు సంకోచం ఒక్కటే కనబడుతున్నది. దాని పేరుతో దీనిపి పోస్ట్‌పోన్ చేసే అవకాశం కూడా ఉన్నది. కాబట్టి ఈవాళనే బ్యాన్‌ను లిఫ్ట్ చేస్తామనే ప్రకటన చేయాలి. ఇప్పుడు సెలక్ట్ కాబడిన అభ్యర్థులకు కూడా ప్రభుత్వపరంగా

ఒక ఎస్యూరెన్స్ యివ్వాలి. సెలక్ట్ అయిన వాళ్లకు మరల రీ ఇంటర్వ్యూలు వుండవని, వాళ్లను ఏజ్‌బార్ కాకముందే ఉద్యోగాలలోకి ఖచ్చితంగా తీసుకొంటామనే ఎస్యూరెన్స్ ఇవ్వాలి.

Mr. Speaker:- The G.O. has already extended the age. It is below 35.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక్కొక్కరోజు ఒక్కో గంట కూడా వాళ్ల వయస్సు పెరుగుతుంది. వాళ్లందరికి కూడా ఈ సభా ముఖంగా ఎస్యూరెన్సు యివ్వాలి. అప్పుడే వాళ్లకు నమ్మకం కలుగుతుంది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):- డి.ఎస్.పి. అయిన తరువాత కొంత మందిని రిజర్వేషన్ లిస్ట్‌లో పెట్టారు. వారందరు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో వున్నారు. వారందరిని అబ్జార్వ్ చేస్తారా? దానిమీద ఎస్యూరెన్స్ యివ్వాలి. స్పెషల్ టీచర్స్ 5, 6 సంవత్సరముల నుండి రెగ్యులర్నైజ్ కాకుండావున్నారు. వారిని రెగ్యులర్నైజ్ చేయడానికి ఏమయినా చర్య తీసుకొంటారా?

శ్రీ సిహెచ్. విరల్‌రెడ్డి:- అధ్యక్షా, జి.ఓ. ఎం.ఎస్. 68 ను రద్దు చేయాలి. స్పెషల్ టీచర్స్ 391 రూపాయల వేతనముమీద పని చేస్తున్నారు. వాళ్లందరు సెలక్షన్ అయిన వాళ్లే. వాళ్లను రెగ్యులర్నైజ్ చేసి, పేమెంట్ పెంచడానికి, ఆ జి.ఓ.లను మొదట రద్దు చేస్తారా? టీచర్స్‌ను అప్పాయింట్ చేయకుండా నిషేధించిన జి.ఓ.ను వెంటనే ఉప సంహరించుకొనే విషయం మంత్రిగారు సభకు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- త్వరలో బ్యాన్ లిఫ్ట్ చేసి, రిక్రూట్ చేస్తామని చెప్పారు. చాలా సంతోషం. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలను రీ కాన్స్టిట్యూట్ చేశారా? ఆ కమిటీ ఛైర్మన్ ఎవరు? జిల్లా పరిషత్ ఛైర్మనా, కలెక్టరా. సభ్యులు ఎవరనేది స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, టీచర్స్ రిక్రూట్‌మెంట్ విషయంలో పానల్ తయారుఅయింది. కానీ దానిని ఆపి వేశారు. ఆ ప్యానల్ ఎగ్జాస్ట్ అవడానికి కొంతసమయం ఉంటుంది. ఆ సమయం లోపల బ్యాన్ లిఫ్ట్‌చేసి. వాళ్లందరికి పోస్టింగ్స్ యిస్తారా? రెండవది ఇప్పుడు రాంభూపాల్ చౌదరిగారు చెప్పినట్లు మాకు ఒక రూమర్ వినిపిస్తున్నది. క్లియర్‌గా పత్రికలలో వచ్చింది. సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా జిల్లా పరిషత్ ఛైర్మన్‌వున్నా రాజకీయ దురుద్దేశ్యంతో మార్చి, ఏదో మరల కలెక్టర్‌కు యివ్వాలని, రాజకీయ ప్రతినిధులకు తక్కువ స్థాయిని కల్పించే ఉద్దేశ్యంతో ఏదో చేస్తున్నారని రూమర్‌వున్నది.

డిప్యూటీ స్పీకర్:- పాలసీ ఛేంజ్ అయినదా అని ఒకప్రశ్న అడుగుతే సరిపోతుంది గదా?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అలాంటి ఉద్దేశ్యం ఏమయినా ఉన్నదా? పోస్టింగ్స్ ఇవ్వడానికి ఎంత సమయం పడుతుందో చెప్పాలి. కొంతమంది సబ్జక్ట్ టీచర్స్నుంటారు. రేపు మార్చిలో పరీక్షలువుంటాయి. ఎక్కడయినా మాత్రం టీచర్స్ లేకుండా వున్నా, ఇంగ్లీషు టీచర్ లేకుండావున్నా ఇబ్బంది కలిగే అవకాశంవున్నది. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలోవుంచుకొని త్వరలో పోస్టింగ్స్ యిస్తారా?

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పే ఖాళీలు యింక్రూడింగ్ బ్యాక్‌లాగ్ వెకెన్సీస్ ఎస్.సి., ఎస్.టి. కలిపి చెప్తారా లేక జనరల్ వేకెన్సీస్ గురించి చెప్తారా? 83లోవుండే డిస్క్రిపెన్సీ సెలక్షను కమిటీల రెవ్యూ చేస్తుంది ప్రభుత్వం అని పత్రికలలో చూశాము. అది వాస్తవమా? చాలా పాఠశాలల్లో ఆరుమాసాల నుండి డిప్యూటేషన్ మీద తీసుకున్న వారువున్నారు. గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు ఆ విషయము పరిష్కరించడానికి ఏమి చర్య తీసుకుంటారు? 10.20

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ):- అధ్యక్షా, కొత్త శాసనసభలో వివరణ కూర్చున్న నాకు మొదటిసారి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. విశాఖపట్టణం జిల్లాలో 1000 పోస్టులువున్నవి. 864 పోస్టులకు ఇంటర్వ్యూ చేసి గత ముఖ్యమంత్రి గౌరవనీయ రామారావుగారు వివరణకు వేయడంవల్ల ఆపుదల చేశారు. సదరు వివరణ పూర్తిఅయినట్లు మంత్రిగారు చెప్పారు. ఇవాళ 950 పోస్టులువున్నవి. ఎప్పటిలోగా ఆ పోస్టులను భర్తీ చేస్తారో తెలియజేయాలి.

మిస్టర్ స్పీకర్:- చెంగారెడ్డిగారు, డిస్క్రిప్టివ్‌నెస్ స్టాటిస్టిక్స్ యీ సెషను క్లోజ్ అయ్యేలోపల అందించండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- రేపటిలోగా యిస్తాము.

మిస్టర్ స్పీకర్:- సెన్సిస్ కాపీలే కదా, తీసి యివ్వండి, మా ఆఫీసువారు సహకరిస్తారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, నర్సిరెడ్డిగారు మాట్లాడుతూ, యీ పోస్టులను ఫిలప్ చేయడానికి ఎంతకాలము పడుతుందని అడిగారు. ముందేచెప్పాను. దాని విషయం జాయింటు కలక్టరుగారు విచారణ చేస్తున్నారు – ఎస్.సి., ఎస్.టి. భోగస్ సర్టిఫికెట్ల మీద – వారి రిపోర్టు వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. మిగిలిన పోస్టులు త్వరలో ఫిలప్ చేయడం జరుగుతుంది. విద్యాసాగరరావుగారు అడిగారు బ్యాన్ ఎప్పుడు తీసి వేస్తారని, తమకు తెలియజేశాను. కొన్ని ఫిర్యాదుల వల్ల యీ బ్యాన్ విధించడం జరిగింది – ఆ ఫిర్యాదుల విషయములో కూడ యింతకు ముందు ముఖ్యమంత్రి గారు నిర్దేశించడం వల్ల చాలా ఆలశ్యం అయింది. ఈ ప్రభుత్వం ఏ మాత్రం ఆలస్యం చేయదు. త్వరలో చేస్తుందని మనవి చేస్తున్నాను. ఏజ్ బార్ విషయములో డేట్ ఆఫ్ అప్లికేషను తీసుకుంటాము. అప్లికేషను పెట్టినటువంటి రోజునుండి లెక్క వేస్తాము.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకు వచ్చిన విషయములు: (1) జిల్లా ఎంపిక సంఘాలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి.

అందుకని ప్రతిపక్ష సభ్యులు ఆందోళన పడవలసిన అవసరము లేదని తెలియజేస్తున్నాను. రవీందర్‌రెడ్డిగారు వేటింగ్ లిస్టును ఎంతలోపల పూర్తి చేస్తారని అడిగారు. పేనల్ ఒక సంవత్సరము వుంటుంది. ఆ ఒక సంవత్సరములో వేకెన్సీస్ ఫిలప్ చేయడం జరుగుతుంది. As and when vacancies arise, all those vacancies will be filled up. వితల్‌రెడ్డిగారు స్పెషల్ టీచర్సు – జి.ఓ. రద్దు చేయడం గురించి అడిగారు. అది పరిశీలన చేసిన తరువాత సభకు తెలియజేస్తాను. స్పెషల్ టీచర్సును అందరిని కూడ రెగ్యులరైజ్-చేయడం జరుగుతుంది. త్వరలో పూర్తిచేయడం జరుగుతుంది. ఆల్మోస్ట్ అల్ వేయడం జరిగింది. ఇబ్బందిపుండదని తెలియజేస్తున్నాను. రఘుమారెడ్డిగారు ప్యానల్ తయారు చేశారు, ఎప్పటిలోగా పూర్తిఅవుతుందని అడిగారు. ప్యానల్‌కు సంవత్సరము లైఫ్ ఉంటుంది. సంవత్సరము లోపల వచ్చినవి పూర్తిచేయడం జరుగుతుంది. సెలక్షను కమిటీస్ గురించి మేము పరిశీలన చేస్తాము. మాకు వచ్చినటువంటి ఫిర్యాదులవల్ల జిల్లాలో కొన్ని అవకతవకలు జరిగాయనేది ఉంది. వాటిని దృష్టిలో పెట్టుకొని ఏవిధంగా జిల్లాపరిషత్తులో రిక్రూటింగు సెలక్షను కమిటీలు ఉండాలనేది ఆలోచనచేసి త్వరగా నిర్ణయము తేసుకుంటామని తెలియజేస్తున్నాను. ఎర్రనాయుడుగారు అన్ని వేకెన్సీస్ కలిపి చెప్పారా అని అడిగారు. టోటల్ వేకెన్సీస్ ఎస్.సి., ఎస్.టి.లు కలిపి చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా ఏమీ లేదు. విశాఖపట్టణము గురించి గౌరవసభ్యులు అడిగారు. 1081 ఖాళీలు ఉన్నవి. వాటిలో కొంత మందిని సెలక్ట్ చేయడం జరిగింది. రిపోర్ట్ యీజ్ ఏవేటెడ్. ఇంకా మాకు రిపోర్టు రాలేదు. త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. చాలామంది అనెంప్లాయిడ్ టీచర్సు మావద్దకు రావడం జరిగింది. ప్రభుత్వానికి తెలియజేశారు. త్వరగా నిర్ణయము తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(ప్రతిపక్షమునుండి గౌ. సభ్యులు క్లారిఫికేషన్సు అడగడానికి లేచి నిలబడిరి).

మిస్టర్ స్పీకర్:– దీనిమీద ఫర్దర్ క్లారిఫికేషన్సు లేవు. I am not allowing any further clarifications on this issue. మీరు దయచేసి కూర్చోండి. I am asking you please resume your seats. I am not going to allow anybody for further clarification. 304లో పేరు లేనివారు ఎవరు లేచి అడగడానికి వీలు లేదు. ఫర్దర్ క్లారిఫికేషన్సు లేవు. I am not allowing. Every item on the agenda should be completed. There are nine items more. Please co-operate with me. I cannot function if you do not co-operate.

(Sri N. Chandrababu Naidu rose to speak)

Do not interrupt

విషయములు:

(2) ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·, ఇ·బి·సి·, విద్యార్థులకు విద్యార్థి వేతనాలను చెల్లించకపోవటాన్ని గూర్చి·

Sri N. Chandrababu Naidu:- Sir...

Mr. Speaker:- I will not allow a single clarification in second round. You have nominated somebody to speak on the subject. Please resume your seat. I will not allow anybody to speak on the subject second round not only now but also in future. Mr. Omkar, do you want to say anything on this subject?

శ్రీ యం· ఓంకార్:– అధ్యక్ష్, ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·, ఇ·బి·సి· లకు సంబంధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, మెస్ చార్జెస్ అందడములో చాలా యిబ్బంది జరుగుతున్నది· అందడం లేదు· గత మూడు సంవత్సరాల నుండి ఒకరకమ్మైనటువంటి అనవాయితీగా చేసి యీ సంవత్సరము గడ్డు పరిస్థితిగా మారింది 1988–89వ సంవత్సరానికి సంబంధించిన బకాయి – స్కాలర్‌షిప్స్, మెస్ చార్జెస్, – యింతవరకు పూర్తిగా చెల్లించబడలేదు· 89–90 సంవత్సరానిది కూడ చెల్లించబడలేదు· ఏదో అప్పుడప్పుడు పార్ట్ 10·30
పేమెంట్‌గా ఆయా కాలేజీలకు, స్కూల్సుకు పంపిస్తే కొతమందికి ఇవ్వడం, కొంతమందికి ఉ·
ఇవ్వకపోవడం – ఈ ఇబ్బందులన్నీ జరుగుతున్నాయి· దీనితోబాటు వరంగల్ జిల్లాలో ఎస్·సి·ల ఆశ్రమ స్కూల్సు రెండు ఉన్నాయి· ఒకటి కొత్తగూడెం, మరొకటి వేలువాక, వారిక్కైతే గత 2 సంవత్సరాలనుంచి కావలసినటువంటి బియ్యం కాని సామాను కాని ఏమీ లేవు· టీచర్సు అక్కడ, ఇక్కడ అప్పులు తెచ్చి నానా ఇబ్బందులు పడుతున్నారు· ఇతర ఎస్·సి· స్కూల్సునుంచి కొంత ఎడ్జస్టు చేసుకొంటున్నారు· అది సెంట్రల్ గవర్నమెంటు స్కీము కనుక రాష్ట్రప్రభుత్వం ఇవ్వకుండా ఉంటున్నది· ఇప్పటిక్కైనా ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·, ఇ·బి·సి· లకు ఇటు పోస్టు మెట్రిక్‌కు కాని ప్రిమెట్రిక్‌కు కాని వెంటనే స్కాలర్‌షిప్స్, మెస్ ఛార్జీలు చెల్లించాలి· దానికి ఫలానా టైము లోపల చెల్లిస్తామని సిర్దిష్టంగా హామీ ఇవ్వాలి· అట్లాగే కొత్తగూడెం, వేలువాక హరిజన ఆశ్రమ స్కూల్సుకు గత రెండు సంవత్సరాలనుంచి బడ్జెటు లేదు· ఒక్కప్పెసా ఇవ్వడం లేదు· ఆ స్కూల్సు మూసివేసే వరకు వచ్చింది· వాటికి డబ్బు ఇచ్చి వాటిని నిలబెట్టాలని మనవిచేస్తున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్ష్, ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·, ఇ·బి·సి· విద్యార్థులకు సరిగా స్కాలర్‌షిప్స్ ఇస్తేనేవారు విద్యనభ్యసించడానికి సక్రమంగా అవకాశం కల్పించినట్లు అవుతుంది· వారికి స్కాలర్‌షిప్స్ ఇస్తామనే కమిట్‌మెంటు గవర్నమెంటు ఎప్పుడో చేసింది· ఈ గవర్నమెంటే కాదు· గత గవర్నమెంట్సు అన్నీ చేసి ఉన్నాయి· తప్పకుండా ఇచ్చి తీరవలసిన బాధ్యత గవర్నమెంటుమీద ఉంది· ఇప్పుడు ఇవ్వకపోవడంవల్ల ప్రత్యేకంగా వెనుకబడినవారు, బీదవారు విద్య మానుకోవడం, ఇంటి దగ్గర ఉండడం, అక్కడ అటెండెన్సు రోల్సులో పేరు ఉండడం జరుగుతున్నాది· వారు అక్కడ ఉండి చదువు కొనడానికి అవకాశంలేకుండా పోతున్నది· దానివల్ల ఎగ్జామినేషన్సు వచ్చేప్పటికి వారు పాస్ కాకుండా పోతున్నారు· వారికి బాలా తీరని నష్టం జరుగుతున్నది· ముఖ్యంగా బ్యాక్‌వర్డ్

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు: (2) ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి., విద్యార్థులకు విద్యార్థి వేతనాలను చెల్లించకపోవటాన్ని గూర్చి.

ఏరియాస్‌లో ఇంకా నష్టం జరుగుతున్నది. సెంట్రల్ గవర్నమెంటు ఫండ్సు ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. అందుకు సరిగా స్కాలర్‌షిప్స్ చెల్లించడం లేదు. ఇది చాలా లేవ్రమైన విషయం. దీనిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఇప్పటి నుంచి అయినా ఈవిధంగా చెల్లించకుండా ఉంటే అలవాటు మానుకొని తప్పకుండా ఇచ్చి వారికి విద్యావకాశం కలుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఏఏ జిల్లాలలో ఎంతమంది ఇదివరకు స్కాలర్‌షిప్స్ పొందుతున్నటువంటివారు ఉన్నారు, వారిలో ఎంతమందికి రెన్యువల్ చేసారు. కొత్తవారికి ఎంతమందికి స్కాలర్‌షిప్స్ ఇచ్చారు అనే విషయాలు మంత్రిగారు దయచేసి వివరించాలి. అట్లాగే ఇ.బి.సి.లకు మెస్ ఛార్జెస్ మీరు ఇవ్వలేదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు మెస్ ఛార్జెస్ ఇవ్వలేదు. అటువంటివి ఎంతమందికి ఇచ్చారు, ఎంతమందికి ఇవ్వలేదు అనే విషయం చెప్పాలి. వారికి ఎప్పుడు ఇస్తారు? ఇప్పుడు సంవత్సరం చివరకు వచ్చింది. రెండు మాసాలు అయితే చదువులయి విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోతారు. ఇప్పటికి కూడా రాకపోతే వారికి ఎప్పటికి వస్తాయి? వారు ఏమి తింటారని ఆలోచించి ఇక ముందు నుంచి ఆ విధంగా జరుగకుండా చూడండి. ఇప్పుడు ఉన్నవరకు విడుదలచేసి ఇకముందు ఒక పద్ధతి రూపొందిస్తారా? ఇప్పుడు జిల్లావారీగా మాకు వివరించమనండి. ఇకముందు స్కూల్సు ప్రారంభించినప్పుడు ఆగష్టులో మీరు వారికి అందజేస్తే తప్ప ప్రయోజనం ఉండదు. సంవత్సరం అంతా అయిపోయిన తరువాత చివరలో ఇస్తే వారికి ఉప యోగపడకుండా ఉండే పరిస్థితి ఉంది. అది గుర్తించి ముందుముందు అటువంటి పద్ధతి లేకుండా మార్పు చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– అధ్యక్షా, మార్చి, ఏప్రిల్ మాసాలలో ఎగ్జామినేషన్సు అయిపోతూ ఉంటాయి. మనం వారికి బడ్జెటు, స్కాలర్‌షిప్స్ మంజూరు చేసినప్పటికి ఎప్పటికప్పుడు బడ్జెటు ఎలోకేషను గవర్నమెంటు ఇవ్వవలసి వస్తున్నది. ట్రెజరీస్‌కు మనం ఆర్డర్సు ఇస్తే వారు హానర్ చేస్తూ ఉంటారు. ఇంతకు ముందు గత ప్రభుత్వంలో డిశంబరు, జనవరి – ఆ ప్రాంతంలో ఆ స్కాలర్‌షిప్స్ వెంటనే పే చేయాలని శ్రీ ఎన్.టి. రామారావుగారు ఆదేశాలు ఇస్తూ వచ్చారు. మనం స్పెసిఫిక్‌గా ఆదేశాలు ఇవ్వకపోతే అక్కడ ఉన్నటువంటి ట్రెజరీ ఆఫీసర్సు కాని అక్కడ ఉన్నటువంటి అఫీషియల్సు కాని దీనికి ప్రయారిటీ ఇవ్వకుండా అక్కడ కలెక్ట్ అయిన రెవిన్యూ ఇతర పద్దులకు ఖర్చుచేస్తూ ఉంటారు. గవర్నమెంటే స్పెసిఫిక్‌గా ఆదేశాలు ఇవ్వవలసి ఉంది. స్కాలర్‌షిప్స్‌కు మెస్ ఛార్జీలకు వెంటనే డబ్బు పే చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయవలసిన అవసరం ఉంది. దీనికి ప్రయారిటీ ఇవ్వాలి. ఒకవేళ రెవిన్యూ కలెక్షను తక్కువ అయినా మిగిలిన బిల్సు ఆపి ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి., విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్స్ ఇప్పించి వారికి మెంటల్ టార్చర్ లేకుండా చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే ఇక్కడున్నటువంటి ప్రిన్సిపాల్స్ హాల్ టికెట్సు ఇవ్వరు. ప్రియివేటు ఇన్‌స్ట్రక్షన్సు అయితే డబ్బులు – హాల్ టికెట్సు ఆపి ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఎస్.సి.,

ఎస్·టి·లకు అయితే అందరికీ స్కాలర్‌షిప్స్ వస్తాయి· అదేవిధంగా బి·సి·లకు, ఇ·బి·సి·లకు – అందరికీ రావడం లేదు· మెరిట్ కం· మీన్స్ అని పెట్టారు· అది లేకుండా ఈ కొత్త ప్రభుత్వం ఎవరికైతే ఎలిజిబిలిటీ ఉందో వారికందరికీ స్కాలర్‌షిప్స్ ఇచ్చే ఉద్దేశ్యం ఏమైనా ఉందా?· బి·సి·లకు ముఖ్యంగా ఇంజనీరింగు కాలేజీల ట్యూషను ఫీజు పేమెంటే చేయలేదు· వారికి ఇచ్చే రాయితీలు ఇవ్వలేదు, చాలా ఇబ్బందులు పడుతున్నారు· అధ్యక్షా, ఇ·బి·సి·ల గురించి మీకు తెలుసు· ఇంతకుముందు శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీలో యాజిటేషను జరిగితే అప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారి దగ్గరకు రావడం, ముఖ్యమంత్రిగారు శాంక్షను చేయడం జరిగింది· విద్యార్థులు చాలా ఆందోళన పడుతున్నారు· విశ్వవిద్యాలయాలలో ఇ·బి·సి· స్కాలర్‌షిప్స్‌మీద పెద్ద తగాదాలు జరుగుతున్నాయి, స్ట్రయిక్సు జరుగుతున్నాయి· కనుక ఇ·బి·సి స్కాలర్‌షిప్స్, బి·సి· స్కాలర్‌షిప్స్ ఎలిజిబిలిటీ ఉన్నవారందరికీ – 6 వేల రూపాయల ఆదాయం ఉన్నవారందరికీ ఇచ్చే ఏర్పాటు ఈ ప్రభుత్వం చేస్తుందా అని అడుగుతున్నాను·

శ్రీ కె· ఎర్రినాయుడు:– అధ్యక్షా, నాన్‌పేమెంటు ఆఫ్ స్కాలర్‌షిపప్స్ రిగార్డింగు ఎస్·సి·, ఎస్·టి·లకు పెద్ద ప్రాబ్లం ఉండడం లేదు· ఎంతమంది స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తు చేస్తే అంతమందికి ప్రభుత్వం ఇస్తున్నది· బి·సి·, ఇ·బి·సి·లకు ప్రాబ్లం ఉంది· జీల్లాకు ఇంతమందికి అని నిర్దిష్టమైన అంక్ష ప్రభుత్వం పెట్టింది· ఉదాహరణకు శ్రీకాకుళం తీసుకుంటే 1700 మంది బి·సి· విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్నది· అప్లికేషన్సు 6 వేలమంది పెట్టుకొంటున్నారు· అందులో మెరిట్ కం మీన్సు అంటున్నారు, 1700 మందికే వస్తున్నాయి· మిగిలిన బి·సి· విద్యార్థులను రిజక్టు చేస్తున్నారు· ఇ·బి·సి· విద్యార్థులను తీసుకుంటే ఇంకా అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయి· 100, 200 మందికి వస్తున్నాయి· బి·సి·లకు ట్యూషను ఫీజు గురించి ప్రభుత్వం జి·ఓ· ఇచ్చింది కాని 8 సంవత్సరాలనుంచి రీఎంబర్సు జరగడం లేదు· ఆ కళాశాలల ప్రిన్సిపాల్సు బీ·సి· వెల్ఫేరు డైరెక్టరుగారికి డి·ఓ· లెటర్సు వ్రాస్తున్నారు· కనుక ఆయా ఇనిస్టిట్యూషన్సుకు ట్యూషను ఫీజు ఎంత బకాయి ఉన్నారో చూసి అది వెంటనే చెల్లించడానికి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, గత 2, 3 సంవత్సరాలనుంచి ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·, ఇ·బి·సి, విద్యార్థులకు మెస్ ఛార్జెస్, స్కాలర్‌షిప్స్ డబ్బు సక్రమంగా చెల్లించడం లేదు· ఈ సందర్భంలో హైదరాబాద్‌లో ఆల్ ఇండియా విద్యార్థి ఫెడరేషను వైపు నుంచి వివరాలతో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇచ్చారు· కానీ ఇంతవరకు స్కాలర్‌షిప్స్ డబ్బులు రిలీజు కాలేదు· ఇవి సెంట్రల్ గవర్నమెంటు నిధులు· వీరికి రిలీజు చేయడానికి ఎంతమొత్తం అవసరమో ఫిగర్సుతో సహా చెప్పాలి· వాటిని వెంటనే రిలీజు చేయడానికి మంత్రిగారు పూనుకుంటారా?

Minister for Social Welfare (Smt. J. Geeta Reddy):– Awarding of pre-matric and post-matric scholarships is one of

the Welfare Department's Schemes which is being implemented by the Government. The Government of India releases Central Assistance to implement post-matric scholarships over and above the committed expenditure in respect of Scheduled Castes and Scheduled Tribes. The post-matric scholarships are being sanctioned to 2,52,788 Scheduled Castes, Scheduled Tribes and Backward Classes students with a total expenditure of Rs. 3266.26 lakhs annually, that is:-

	Total Beneficiaries	Amount involved (Rs. in lakhs)
Scheduled Castes	1,08,000	1,533.50
Scheduled Tribes	4,788	176.60
Backward Classes	1,40,000	1,556.16
Total:	2,52,788	3,266.26

2. Necessary budget provision has been made in the plan and non-plan to meet this commitment.

3. Already scholarships have been sanctioned to 1,90,738 beneficiaries belonging to Scheduled Caste, Scheduled Tribe and Backward Classes Categories, that is:-

Scheduled Castes	81,000
Scheduled Tribes	4,738
Backward Classes	1,05,000

4. There is no doubt some delay in the actual disbursement of the scholarships sanctioned as, according to the existing procedure individual account payee cheques in favour of each student have to be issued every month. Preparation of nearly 2,52,000 cheques every month involve several practical problems. The Government are actually considering this issue to simplify the procedure of disbursement.

5. An amount of Rs. 827.46 lakhs has been released under pre-matric Scholarships during current year, that is -

(i) Scheduled Castes	Rs. 300.00 lakhs
ii) Scheduled Tribes	Rs. 230.00 lakhs
iii) Backward Classes	Rs. 297.46 lakhs

As per the rules and procedure, Economically Backward Classes students are also sanctioned scholarships by the Education Department.

6. The Government are fully alive to the situation and sanctioning and disbursement of scholarships to all eligible students would be completed in a month's time.

శ్రీ ఎం· ఓంకార్:– మొదటి విషయం ఏమిటంటే వారు చదివినటువంటి ఫిగర్స్ యదార్థానికి దూరంగా ఉన్నాయి· అంత పెద్ద మొత్తంలో అంత పర్సంటేజ్ ముట్టలేదు· ఉ· బహుశ వారు యీ ఫిగర్స్ ఎట్లా మెయిన్టెన్ చేసినారో నాకు తెలియదు· కాలేజీలోను, స్కూల్స్‌లోను చూసి వారు చెప్పినట్లు ఉంది· ఇప్పటికే జిల్లావారీగా ఏ సెక్షన్‌కు ఎంత పర్సంటేజ్ ఇచ్చినారు· ఎంత బాకీ ఉంది అన్నది తర్వాత అయినా మాకు సప్లయి చేయాలి· వారు వాగ్దానం చేసినట్లుగా చెల్లిస్తే, వేలుపాక, కొత్తగూడెంలో ఎస్·టి· రెసిడెన్షియల్ స్కూల్స్‌కు గత 2 సంవత్సరముల నుంచి బడ్జెటు రావడం లేదు· దానిని గురించి చూసి వెంటనే పంపించేటట్లు చూడాలి· 10·40

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారు 25 పర్సంటు ఇవ్వనే లేదు· 75 పర్సంటు ఇప్పుడు నెలనెలకు పంపించే దానిలో ఉందని అన్నారు· మంత్రిగారిని అడిగేదేమిటంటే జిల్లా వారీగా పోయిన సంవత్సరం రెన్యువల్ చేసినవి ఎన్ని? మీరిచ్చిన దానిలో ఈ సంవత్సరం క్రొత్తగా చేసినవి ఎన్ని? మాకు వివరాలు ఇస్తే ఎవరికి ఎంతయిచ్చినది మాకు అర్థం అవుతుంది· 25 పర్సంటు మొత్తం నెలలోపల అందరికీ పూర్తిగా పంపిస్తామని చెబుతున్నారు· ఆవిధంగా నెలలోపల అందరికీ పంపించే ఏర్పాటు చేయాలి· ఇప్పటికయినా ఆ లిస్ట్ మాకు పంపించండి· ఈ జిల్లావారీగా రెన్యువల్ చేసినవి ఎన్ని? మెస్‌కు ఎంత యిచ్చినారు ఇవన్నీ వివరంగా పంపించేటట్లు చూడాలి·

శ్రీ మహమ్మద్ రజబలి:– వారు ముప్పావలావంతు స్కాలర్‌షిప్స్‌కు చెల్లించినామని లెక్కలు ఇచ్చినారు· కాని అది ఆచరణలో కనపడడం లేదు· రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాల్లో ఈ తరగతులకు చెందిన విద్యార్థులు బజారులో ఎంత మొత్తుకుంటున్నారనేది మనకు తెలుసు· ఇప్పుడే వీరల్‌రెడ్డిగారు చెప్పినారు· గవర్నమెంటుకు తెలియజేయవలసి ఉంది· సకాలంలో వారికి స్కాలర్‌షిప్స్ రానందువల్ల అనేకమంది విద్యార్థులు చిప్పపట్టుకుని

అడుక్కోవడంతోపాటు పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేకపోతున్నారు. అందువల్ల రాఘవరెడ్డి గారు చెప్పినట్లు అసలు జిల్లాలవారీగా ఆ లెక్కలు యివ్వండి. ఇందులో చీటింగ్ జరిగినదా అన్నది వారిచ్చిన ఫిగర్స్‌బట్టి అర్థం అవుతున్నది. ఇది ప్రాపర్‌గా పంపిణీ జరిగినదా? లేదా? అన్నది తేల్చవలసిన అవసరం ఉంది. చీటింగ్ యెందుకు జరిగిందంటే, ఈ షార్ట్‌పీరియడ్‌లో గవర్నమెంటు కుర్చీలు మారినాయి. మన అడ్మినిస్ట్రేషన్ మెకానిజమ్‌లో కూడా యీ తతంగం ఉంది. అందువల్ల దీనిని ఏరకంగా అయినా పరిష్కారం చేయడానికి ఇన్వెస్టిగేషన్ సర్క్యులేట్ చేయించి మా సహకారాన్ని తీసుకుని అందనటువంటి చోట ఇవ్వడానికి దానిని సెట్‌రైట్ చేయడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇప్పుడు 75% of the scholarships has been disbursed already అన్నారు. ఇంకా 25 పర్సంటు రిలీజ్ కావాలని అన్నారు. మంచిదే. ఇప్పుడు దీనిని ఎంతకాలంలో చెల్లిస్తారు? వారికి పరీక్షలు దగ్గరగా ఉన్నాయి కనుక దీనిని 15 రోజులలో అందేటట్లు చూస్తారా?

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారు ఒకనెలలో అని చెప్పినారు కదా.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఒక నెల అంటే చాలా దూరం అవుతుంది. విద్యార్థులకు పరీక్షలు దగ్గరగా ఉన్నాయి వారి ఖర్చులకు అవసరం కనుక 15 రోజులలో వచ్చేటట్లు చూడాలి. లేకపోతే చాలా యిబ్బంది అవుతుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఈ బి.సి. లకు ట్యూషన్ ఫీజు యిస్తున్నారా? లేదా? మంత్రిగారు వారి స్టేటుమెంటులో చెప్పినారేమో కాని నాకు వినపడ లేదు. అది క్లారిఫై చేయాలి.

మిస్టర్ స్పీకర్:- వారు రైజ్ చేసినవి మంత్రిగారు చెప్పగలిగితే చెప్పండి.

Smt. J. Geeta Reddy:- I assure, Sir, the suggestions made by Honourable Members will be implemented and information asked for will be given. I have district-wise breakup. If the Chair permits I may give.

Mr. Speaker:- You may circulate that information so that the members may go through it and make suggestions.

Smt. J. Geeta Reddy:- Next, I asked time of one month; but certainly we will hurry up and try to do it within one month.

(3) మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ పాలకొండరాయుడుపై తప్పుడు కేసులు బనాయించటాన్ని గూర్చి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయము. ఎందుచేతనంటే ఎలక్షన్ వచ్చే సందర్భంలో యీ పాలకొండరాయుడుపైన కొన్నికేసులు పెట్టి ఆయనను ఏ విధంగా మానసికంగా బాధలు పెట్టాలో ఆ విధంగా పెడుతున్నారు. ఈ సంఘటనకంటే ముందు ఈ ప్రభుత్వంవచ్చి 50 రోజులు అయింది. ఈ 50 రోజులుగా ఇప్పటికే ఎన్నో సంఘటనలు జరిగినాయి. ఎన్నో దౌర్జన్యాలు, మానభంగాలు జరిగినాయి. ప్రతిరోజు అసంబ్లీలోకాని బయటకాని ప్రతిపక్షంగా చెప్పినాము. బడాయిగడ్డ తాండా మొదలుకొని కందుకూరు, కోదండరామపురం, మిర్యాలగూడలో సామూహిక మానభంగాలు కాని రామగుండంలో సాటి ఉద్యోగులచే యువతి వస్త్రాపహరణకాని, భువనగిరిలో తెలుగు మహిళపై దౌర్జన్యం కాని ఎల్లారెడ్డిపేటలో గిరిజన యువతులపై పోలీసుల మానభంగం కాని ఇటువంటి ఎన్నో సంఘటనలు జరిగినాయని చెప్పినా యింతవరకు ప్రభుత్వం స్పందించ లేదు. ఇందులో మానభంగాలు కాని దౌర్జన్యాలుకాని తెలుగుదేశం పార్టీని మిత్ర పక్షాల పార్టీవారు బలపరచినారనే ఆరోపణతో జరిగినాయి. ఎంతోమంది హరిజన, గిరిజన వెనుక బడిన వర్గాలపై దాడులు చేసినారు. కుంటుమద్దిలో దాడి జరిగింది. చిత్తూరు జిల్లాలో ఈశ్వరయ్య యానాది కాలనీలో దాడి జరిగింది. నంబూరిలో ఎన్నో దాడులు జరిగినాయి. తెలుగుదేశం పార్టీని మిత్రపక్షం పార్టీవారు బలపరచినారని యీ దాడులు జరిగినాయి. అదే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, మిత్రపక్షం పార్టీ కార్యకర్తలను, ఎంతో మందిని చంపడం జరిగింది. ఈ విషయాలన్నీ హౌస్‌కు చెప్పినాము, మరల గవర్నమెంటుకు చెప్పాలి కాబట్టి చెబుతున్నాము. అవనిగడ్డలో 5 మందిని హత్యచేయడం, రామబాబు త్రిపురాపురంలో హత్య చేయడం, ధనివెంకుల శ్రీరాములు, మార్కాపురం, మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తిలో చంద్రయ్యను, నక్కెకల్-గురవయ్యను, కర్నూలు జిల్లాలో యిటు వంటివి చాలా చేసినారు. ప్రజా ప్రతినిధులపైన కొన్ని కేసులు పెట్టడం జరిగింది. ఇంతకు ముందు ఎన్నో పర్యాయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి పత్రికా వితేఖరుల ద్వారా గవర్నమెంటు దృష్టికి తీసుకుని రావడం జరిగింది. గవర్నమెంటు వర్య తీసుకోలేదు. అంతే కాకుండా – ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఆల్ పార్టీ డెలిగేషన్ పోయి ఈ సమస్యలను వారి 10·50
దృష్టికి తీసుకుని వస్తే – వారు ఏమన్నారు అంటే – అదేవిధంగా మీ కార్యకర్తలు ఉ· చేస్తున్నారు – అవసరమైతే మేముకూడా ఎలిగేషన్ను విషయంలో కౌంటర్ పిటీషను ఇస్తే మీరు ఏమి చేస్తారని వారు మమ్మలను అడగడం జరిగింది. మా వాళ్ళు అంతా చెప్పడానికి వెళ్తే మాముందు శ్రీ ఇందారెడ్డిగారినీ····

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డిగారు మాట్లాడడానికి లేచారు)

మిస్టర్ స్పీకర్:– రాజగోపాల్ రెడ్డిగారూ దయచేసి కూర్చోండి···

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను ఎందుకు చెబుతున్నానంటే – మరల అక్కడ బై ఎలక్షను వస్తున్నది. కాబట్టి అవి చెప్పవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్:– అందుకు సంబంధించిన విషయాలు చెప్పండి. ఉద్యోగాలు అక్కర లేదు. ఎక్స్‌చేంజ్ ఆఫ్ వ్యూస్ అక్కరలేదు. ఎటెన్షన్ డ్రా చేయండి. డిటెయిల్స్ చెప్పండి. స్టేట్‌మెంటు ఇచ్చినతరువాత డౌట్స్ ఉంటే మీరు క్లియరు చేసుకోండి. వారిపైన ఎన్ని కేసులున్నాయో చెప్పండి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రాయచోటి ఎలక్షను ఎందుకు ఆపారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈ ఎలక్షను ఏవిధంగా బై ఎలక్షనుకు దానితోసిందో తెలుసుకోవలసిన అవసరంఉంది. 22.11.1989న జరిగిన ఎలక్షన్సులో రాయచోటి కానిస్టిట్యూయన్సీ నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ పాలకొండరాయుడుగారు, కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ శ్రీ నాగిరెడ్డిగారు పోటీచేసారు. నాగిరెడ్డిగారి వంటమనిషి, పని మనిషి అయిన ఆవుల సుబ్బారెడ్డి అనే కుర్రవానిని 21వ తేదీ రాత్రి చంపి 22వ తేదీన చిత్తూరు – కడప రోడ్డు మీద సమ్మెపల్లి దగ్గర పడవేయడం జరిగింది. ఆ రకంగా ఎలక్షను వాయిదా పడింది. అతనిని వారి ఇంట్లో చంపడమే కాకుండా – శ్రీ పాలకొండరాయుడుగారి మీద ఈ కేసు పెట్టాలని చూశారు. పోలింగు రోజున రాయచోటిలో అహ్మదుల్లా భాషా అనే ఉర్దూ టీచరు పోలింగు ఆఫీసరుగా పనిచేస్తూ ఉంటే అతనిని....

మిస్టర్ స్పీకర్:– పాలకొండరాయుడు గారిమీద ఎన్ని ఫాల్స్ కేసులు పెట్టారో చెప్పండి. ఎటెన్షను డ్రా చేయండి స్టేటుమెంటు ఇచ్చిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇది చాలా ముఖ్యమైన విషయం. కావాలని చేస్తున్నారు. మాకు ప్రొటెక్షను కావాలి. ఎలక్షన్సు జరుగుతున్నాయి. వారిని బై ఎలక్షనులో కంటెస్ట్ చేయనివ్వకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో వారిని హరాస్ చేసి, మానసికంగా కృంగదీసి, వారిని బ్లాక్ మెయిల్ చేసి వారిని ఎలక్షను కంటెస్ట్ చేయకుండా ఉండడం కోసము ఇవ్వన్నీ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఆయన మీద ఎన్ని ఫాల్స్ కేసులు పెట్టారో నెంబరు చెప్పండి.

(శ్రీ పి. పెంచలయ్య మాట్లాడడానికి లేచారు)

పెంచలయ్యగారు కూర్చోండి. మీ పేరు లేదు. 304 రూలు మీద మాట్లాడుతుంటే ఆ విధంగా లేవడానికి వీలులేదు. మీ పార్టీవారే వారి పేరు నామినేట్ చేశారు. మీరు లేస్తే డిట్టో చేసినట్లవుతుంది. He does not require your assistance. Scope of 304 is very limited. Do not give details. You can just say, "There are 27 cases". You may seek clarifications after statement.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ..... అహ్మదుల్లా భాషా అనే ఉర్దూ టీచరు పోలింగు ఆఫీసరుగా పనిచేస్తూ ఉంటే అతనిని బయటకు లాగి దారుణంగా అతని గొంతుక కోసి చంపడం జరిగింది. అతనిని తిరుపతికి రెండు కిలోమీటర్ల దూరములో కాల్చడానికి ప్రయత్నం చేశారు. ఆ రోజునే పోలీసులు పట్టుకోవడం జరిగింది. నాగిరెడ్డిగారి జీప్‌ను పట్టుకోవడం జరిగింది. కొంతమందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కాని ఆ కేసులన్నీ పాలకొండరాయుడుగారి మీద పెట్టి పాంసిస్తున్నారు. సురేష్‌కుమార్ అనే పోలీసు ఆఫీసరు అడ్డము వస్తే అతని చేయి నరికివేశారు. 22.11.1989వ తేదీన కొత్తపేట పోలింగు స్టేషనుకు శ్రీ నాగిరెడ్డిగారు వచ్చినప్పుడు తెలుగుదేశం కార్యకర్తలు అక్కడ ఉంటే వారి మీద కాల్పులు జరిపారు. నాగిరెడ్డిగారు కాల్పులు జరిపితే శ్రీ ఆనందరెడ్డి మరణించారు. శ్రీ వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇన్సిడెంట్ ఈ విధంగా జరిగితే 46 మంది మీద తప్పుడు కేసులు పెట్టడమే కాకుండా శ్రీ పాలకొండరాయుడు మీద, పోలింగు ఆఫీసరు మీద కేసులు పెట్టడానికి ప్రయత్నం చేశారు. వారు ఈ విధంగా చాలా దారుణంగా, ఎంతో అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. నాగిరెడ్డిగారి స్వగ్రామమైన కోటరెడ్డిగారిపల్లిలో కొన్ని వందల బాంబులు తయారు చేశారు. ఆ బాంబులు పేలినాయి. సుమారు 7 మంది పనిపోయారు. కాని ఇంతవరకు ఎవరిమీద యాక్షను తీసుకోలేదు. కేసులు బుక్ చేయలేదు. ఇన్ని కేసులు జరిగితే ఇవ్వన్నీ పాలకొండరాయుడుగారి మీద పెట్టడమే కాకుండా వారిపట్ల దారుణంగా, అనాగరికంగా, అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. 22.11.1989వ తేదీన రాయచోటి మండలం పాపిరెడ్డిపల్లెలో కేశవరెడ్డి, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, జయరామిరెడ్డి, నాగిరెడ్డి – వీరిలో తగాదాలు వస్తే – మూడు రోజుల తరువాత కేశవరెడ్డి ఆస్పత్రిలో మరణించారు. పాలకొండరాయుడు బంధువులపైన కేసులు పెట్టారు. ఆయన అన్నకొడుకైన గిరిరామప్రసాద్‌పైన, అతని స్నేహితుడైన యం. రాజారెడ్డిపైన కేసులు పెట్టారు. ఆ రోజున కేసు బుక్ చేయలేదు. 24 తేదీన కేసు బుక్ చేశారు. రెండవ యఫ్.ఐ.ఆర్. రెండవతేదీన సబ్‌మిట్ చేసి ఫాల్స్ కేసు వీరి మీద పెట్టారు. హరిజనుడైన శ్రీ రొక్కం కిష్టయ్య – ఆయన తెలుగుదేశం పార్టీ కార్యకర్త. అట్లాగే చెన్నారెడ్డిగారి ఎద్దులను పట్టుకుని పోయారు. పోలీసు కంప్లయింట్ ఇచ్చారు. పోలీసువారు వీరిని పిలిచి ఎదురు ప్రశ్నలు వేసి పంపించారు.

Mr. Speaker:– I am helpless. 304 has very limited scope. You could have concluded in just one sentence. Do not create embarassing situations.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– బయట ప్రజలకు తెలియ చేయవలసిన అవసరం ఉంది ..... హౌస్ కమిటీనైనా వేయండి. లేక జుడిషియరీ ఎంక్వైరీ చేయించండి.. ...

(Interruptions)

Mr. Speaker:– We cannot deviate from the Rules. This is not a discussion on Demand. The scope of Rule 304 is very

limited and don't over-exploit it. I am not concerned with facts. I request you to resume your seat. There are so many signatories. 304 రూలు క్రింద డిబెయిల్డ్‌గా చెప్పకండి. మీరు ఒక పాయింటు ఏవ్పి కూర్చోండి. స్పీచ్ అవుతుంది. రూల్సు పర్మిట్ అవ్వవు.

శ్రీ ఎన్.టి. రామారావు:– మా అభ్యర్థన అంతా మా అభ్యర్థికి అక్కడవున్న ప్రస్తుత పరిస్థితి, జరగబోయే ప్రమాదం గురించి చెప్పాము. సభా నాయకులువున్నారు. అందరికీ న్యాయం కలుగ జేయమనండి. లేదా జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి. మేము కేవలం ఆరోపణ చేయాలి కాబట్టి చేస్తున్నాము అని వారు అనుకున్న పక్షములో హౌస్ కమిటీని వేయండి. లేదా జుడీషియల్ ఎంక్వయిరీ పెట్టించండి. అదే మేము డిమాండు చేస్తున్నాము.....

(Interruptions from Treasury Benches)

Mr. Speaker:– It is between the Chair and the Member. If any other Member intervenes, it will become very difficult. I will definitely call people whose names are there.

(Interruptions)

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇది అత్యంత ప్రాముఖ్యతగల అంశము. 294 స్థానాలు మన రాష్ట్ర శాసనసభలో ఉంటే, అందులో ఒక స్థానానికి ఎన్నిక జరగలేదు. పోటీ చేస్తున్న అభ్యర్థిని మర్డర్ చేసినందువల్ల. అందువల్ల ఆ ఒక స్థానానికి ఎన్నిక జరగలేదు. ఇది అందరికి తెలుసు. ఇపుడు అక్కడ ఎన్నికలు ప్రశాంతంగా జరిపిస్తారా లేదా అనేది ఆందోళనగా ఉంది. ఆందోళన చెందవలసిన అవసరం లేదు అంటే, అక్కడ పోటీ చేసే అభ్యర్థులకు రక్షణ ఉంటుందా లేదా? ఎందుకంటే మెజారిటీలు, మైనారిటీలు ఏమీ కారుమారు కావు. కొత్త ప్రభుత్వము వచ్చిన తరువాత రక్షణలేని పరిస్థితి వస్తుందా? అనే అంశము ఈనాడు ప్రధానమైనదిగా ఉంది. ఎందుకంటే గతములో పోటీచేసిన అభ్యర్థి కాంగ్రెసు అభ్యర్థి. ఆయన అమయాయుడు, ఆయన ఇంట్లో పనిచేసే ఆయనే హత్యకు గురయ్యాడు. ఆయనే ఇండిపెండెంటు అభ్యర్థిగా నామినేషన్ వేయడం, పోలింగు డే తెల్ల వారుతుండగా ఆయన హత్యకు గురి కావడం దారుణమైన విషయం. ఇపుడయినా సరే, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికి కావలసిన ఏర్పాట్లు ఏమి చేస్తున్నారు? పాలకొండ రాయుడు ఎవరయితే పోటీ చేస్తున్నారో వారు ఇదివరకే నామినేషన్ వేశారు. ఇపుడు మరల నామినేషన్ వేయవమ్మననుకుంటా. ప్రశాంతంగా పోలింగు జరగడానికి ఏమి చేస్తారు? లేక మమ్ములను వెళ్లమంటారా? మీరేమైనా ఎలక్షన్ కమిషన్‌ని స్పెషల్‌గా వేస్తారా? లేదా ఆబ్జర్వర్స్ లీడర్స్‌ని పర్యవేక్షించాలా? ఆయనను హౌస్ చేయకుండా ఆయనపై ఫాల్స్ కేసులు పెట్టకుండా వారికి రక్షణ కల్పిస్తారా? అది క్లారిఫై చేయాలి.

మిస్టర్ స్పీకర్:– రాఘవరెడ్డిగారు, విద్యాసాగరరావుగారూ, మీరు రిప్లయి వచ్చిన తరువాత మాట్లాడండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– అధ్యక్షా, ఇంతవరకు పాలకొండ రాయుడు మీద తప్పుడు కేసులు పెడుతున్నారని 304 క్రింద నోటీసు ఇచ్చారు. ఇందులో ఆయన్ని గురించి చెప్పాలంటే ... పురాణాల్లో, ఇతిహాసాల్లోను తెలియజేయబడిన రావణాసురుడు, శిశుపాలుడు, లేదా కంసుడు, వీరు కూడా సరిపోరు అధ్యక్షా, అధ్యక్షా, వారిని గురించి చెప్పాలంటే.....

(ఇంటరప్షన్)

నేను ఇవన్నీ మాట్లాడడానికి నోటీసు కూడా ఇచ్చాను. కావాలంటే....

(ఇంటరప్షన్)

Mr. Speaker:– If you provoke. I will be helpless and it will become very difficult for me to run the House.

డి. ఎం.వి. మైసూరారెడ్డి:– ఒక రోజులో జరిగినవి చెబుతున్నాను. నేను కంపేర్ మాత్రమే చేస్తున్నాను.....

Mr. Speaker:– Kindly state the facts and confine to the subject.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– గత వార్షిక ఎన్నికలలో శాసనసభలకు,పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. శాసన సభ్యుడు శాసన సభ్యత్వానికి ఒక అభ్యర్థికి నామినేషన్ వేస్తే, అతను హత్య గావింపబడ్డాడు. 22వ తేదీన 7.45 నిముషములకు కౌంటరమాండ్ చేశారు. 22వ తేదీన ఎన్నిక సందర్భంలో ఒక్కొక్క బూతు దగ్గర జరిగింది మీకు ఇపుడు వివరిస్తాను. రాయచోటిలోని దిబ్బలబండి బూత్‌లో క్యాండిడేట్‌గా నిలబడిన సాయి ప్రకాశ్‌గారు వీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్లమెంటుకు నిలబడ్డారు. సాయిప్రకాశ్‌గారు, నాగిరెడ్డి, సంజన్న అని వి.సి.సి. (ఐ) జాయింట్ సెక్రటరీగా అందరూ కలిసి వెళ్ళి బూత్‌ను పర్యవేక్షిస్తూవుంటే.....

శ్రీ ఎం. ఓంకార్:– అసలు పెట్టిన తీర్మానానికి విరుద్ధంగామాట్లాడవచ్చా?

(ఇంటరప్షన్)

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– లేదండి. నేను ఇచ్చిన నోటీసు చూడండి. రెండు జీపుల్లో, రెండు కార్లలో బూతు దగ్గరకు వచ్చి, పాలకొండరాయుడు తుపాకి తీసుకొని వాళ్లను బెదిరించి – 200 మంది మారణాయుధాలుగల వ్యక్తులతో.....

(ఇంటరప్షన్)

పాలకొండరాయుడుగారు 200 మందిని మారణాయుధాలతో తీసుకొని వచ్చి, అతను తుపాకిని గురిపెట్టి సాయిప్రకాష్ మీద, సంజన్నమీద గురిపెట్టి, సంజన్నను పొడిస్తే, అతను 20 రోజులు దారుణంగా అసుపత్రిపాలయినాడు. అంతేకాకుండా, రాయబోటి బరిగి బాపిరెడ్డిగారి బూత్‌లో.....

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- మేము ఇచ్చిన నోటీసుకు అయన ఇచ్చిన నోటీసుకు సంబంధమే లేదు.

(Interruptions)

1.07 Mr. Speaker:- After tea break, there will be no matters under Rule 304 and Rule 74. The House is adjourned for tea.

(The House then adjourned for tea.)

సభ తిరిగి మ. 12.02 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Speaker:- All the papers included in the Agenda are deemed to have been laid on the Table.

PAPERS LAID ON THE TABLE

1. re: 14th Annual Report of A.P. State Film Development Corporation.

A copy of the 14th Annual Report of the Andhra Pradesh State Film Development Corporation for the year 1988-89, in compliance with Section 619-A of the Companies Act, 1956.

2. re: Annual Administration Reports of Vijayawada Municipal Corporation.

Copies of the Administrative Reports on the Administration of Vijayawada Municipal Corporation for the years 1981-82 to 1987-88, as required under Section 181 of the Municipal Corporation of Hyderabad Act, 1955.

3. re: Report of Anil De Commission of Inquiry

A copy of the Report of Anil De Commission of Inquiry on the working of the Andhra Pradesh State Textile Development Corporation Limited together with the Memorandum of action taken thereon, as required under Section(4) of Section 3 of the Commissionsof Inquiry Act, 1952.

4. re: Annual Administration Reports of APSRTC

A copy of the Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 1986-87, as required under Sub-section (3) of Section 35 of the Road Transport Corporation Act, 1950.

5. re: Rules relating to the admission of students into professional courses.

A copy of the Rules relating to admission of students into First Year under graduate courses in Engineering, Agriculture and Medical Faculties through Common Entrance Test issued in G.O.Ms.No. 62, Education, dt. 10.2.1989, as required under sub-section (2) of Section 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

6. re: Rules relating to the establishment of Schools.

A copy of the Rules relating to establishment, registration, recognition, administration and control of all categories of Schools issued in G.O.Ms.No. 524, Education, dated 20.12.1988 as required under sub-section (3) of Section 99 of the Andhra Pradesh Education Act, 1982.

7. re: Rules relating to the admission of students into B.Ed. courses.

A copy of the Rules relating to admission of students into B.Ed. Course offered in various Colleges of Education through Common Entrance Test issued in G.O.Ms.No. 154, Education, dt. 27.4.1989, as required under sub-section (2) of

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

Section 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Administrations and Prohibition of Capitation Fee) Act, 1983.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము- మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ పాలకొండరాయుడుపై తప్పుడు కేసులు బనాయించటాన్ని గూర్చి.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, 304 క్రింద ఇందాక డిస్కషన్ జరిగింది దానిమీద మంత్రిగారి సమాధానం చెప్పాలి.

Mr. Speaker:- By 11.00 0' Clock all these things should be over.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- డిస్కషన్ జరిగింది. దానికి జవాబు రావాలి కదా.

Mr. Speaker:- I consulted the Floor-leaders. You be in touch with your leader.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చాంబరులో మాట్లాడినది మీరు ఎనౌన్స్ చేయాలి అధ్యక్షా.

Mr. Speaker:- After 11 0' clock we will go to the regular business. With regard to matters under Rule 304, for paucity of time. సమయం లేనందున ఎంత ముఖ్యమైన అంశం అయినా నేను టైము ఎడ్జస్ట్ చేయలేక, అకామడేట్ చేయలేక పోతున్నాను కనుక డిస్ ఎలౌ చేసినాను. మంత్రిగారు ఏమైనా చెబితే చెప్పవచ్చు.

Sri P. Nageswar Rao:- We abide by that. మీనిస్టరు కన్సరన్డ్ ఏమైనా చెబితే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రాయచోటిలో ఇప్పుడు ఎన్నిక కానివ్వండి, మరి ఎక్కడైనా కానీ ఎన్నికలు జరిపించే సందర్భంలో ఈ ప్రభుత్వము తగు జాగ్రత్తలు తీసుకుని ఎన్నికలు ప్రశాంతంగా జరిపించే దానికి సర్వవేళల కృత నిశ్చయముతో ఉంది అని చెబుతున్నాను. లెట్ లూజ్ అనే ప్రశ్న లేదు. అభ్యర్థులు అయిన వారందరికి తగు రక్షణ కూడ కల్పించడం జరుగుతుంది. అధ్యక్షా, రెండవది సిన్న, ఈ రోజు ఎల్లారెడ్డి పేటలో జరిగిన సంఘటన గురించి కూడ మిత్రులు ప్రస్తావన చేశారు. తమరు సమయం లేని కారణంగా డిస్ ఎలౌ చేసినా అటువంటి సందర్భంలోకూడ ఒక మాట మాత్రం చెప్పి మనం మిగిలిన కార్యక్రమానికి వెడదాము. అధ్యక్షా, ఆ విషయంలోకూడ దోషులు ఎవరు అనే మాట ప్రభుత్వం తెలుసుకుని తగు చర్య తీసుకుంటుంది. ఆరోపణ వచ్చిన తరువాత దోషులను రక్షించాలి అనిగాని వారిపట్ల మెతకతనముతో ఉండాలి అనే భావన గాని ఈ ప్రభుత్వానికి లేదు. ఆరోపణ రాగానే ప్రభుత్వం చర్య ప్రారంభించింది. అదే వారిని

సస్పెన్షన్‌లో పెట్టడం, అయితే తగు ఎంక్వయిరీ చేసిన తరువాత, ఇంకా సంపూర్ణమైన విచారణ చేసిన తరువాత దోషులు అని నిర్ధారణ అయితే తప్పకుండా శిక్షింపబడతారు· ఇక్కడే కాదు ఎక్కడైనా ప్రత్యేకంగా హరిజన, గిరిజన, పేద వర్గాలపైన అత్యాచారాలు గాని, దాడులుగాని జరిగితే ఈ ప్రభుత్వం శ్రద్ధవహించి తగుచర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను·

స్వల్ప వ్యవధి చర్చ:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికవ్యవస్థ, ఆర్థిక వనరులపై శ్వేత పత్రముపై చర్చ·

Sri P. Ashok Gajapati Raju (Vijayanagaram):- Mr. Speaker, Sir, I have a rather unusual task to perform today - unusual it is because the white paper, particularly on finance matters, has been governed by certain traditions. This white paper appears to be a political pamphlet of the ruling party. It has no ingredients of white paper as far as the factual report is concerned. 12.10 P.M.

Sir, in the West-Minister form of democracy that we have adopted and given to ourselves, whenever a white paper on financial matters is placed before the House, a discussion has to be automatically permitted. Sir, I may be permitted to quote from 'British Government and Politics' page 317, the Treasury and National Finance:

> "Since 1970, the principle of annual financing has been modified to some extent. When a white paper is published, which outlines the Government's proposed expenditure over a five year period, the estimates of the future and the expenditure, it is open to debate in Parliament."

Here, there was no open debate. As suggested by the Government we were forced to give a notice under Rule 60. Even that has come up after an extremely long gap. This time was utilised by a person no less than the Minister for Finance to give a public statement that the Telugu Desam Party is afraid of the white paper. This is un-becoming of a person holding the office of the Finance Minister.

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

The white paper talks about the bankruptcy. It appears to be the theme of this document. This argument of bankruptcy is not new to us and we have been hearing about the bankruptcy, particularly in this House, for the past three to four years. When the Congress-I was in Opposition, a large number of Members took pleasure in pointing out that the Telugu Desam Government was bankrupt. If there is any bankruptcy, it has amply been demonstrated. When the new Government came to power, the Chief Minister gave a statement. He appeared to be very much worried about the bills that were not paid to the contractors. This Government was very very concerned about that. This demonstrates their bankruptcy of thought.

Another important thing here is, a sort of confusion is sought to be created. The white paper not only talks about the finances of the State, but also the economy. With regard to the finances of the State, the State Government is responsible and ought to be accountable. With regard to the economy, we are part of the country and the economic factors are more controlled by the National Government rather than the State Government. With regard to the finances, distortions are sought to be created taking periods of convenience by withholding the data. In fact, if the finances of the State are taken into account, the revenues, as admitted, have increased by leaps and bounds. It is there in the white paper itself, but they have thought of criticising the previous Government by raising the bogey of deficit financing. Deficit financing is not a new concept in our country. In fact, the figures show that the deficit financing in the State of Andhra Pradesh has been rather meagre as far as the Government of India is taken into comparison. In 1984-85 the deficit in the State was Rs. 169 crores as against the deficit of Rs. 3,497 crores in the Government of India. In 1985-86, the deficit in the State was Rs. 7.31 crores as against Rs. 5,565 crores of the Government of India. In the year 1986-87, the deficit in the

State was Rs. 188.45 crores as against Rs. 7,776 crores of the Government of India. When there was no deficit in the State during 1987-88 and on the other hand when there was a surplus of Rs. 37 crores, the Government of India had a dificit of Rs. 9,137 crores. If one sees it in terms of percentage, during 1984-85 in Andhra Pradesh the deficit was 6.86 per cent as agaainst the All-India deficit of 12.54 per cent. During 1985-86, the deficit in Andhra Pradesh was 0.26 per cent while the deficit in the Government of India was 16 per cent. In 1986-87, there was a deficit of 5.5 per cent in the State as against a deficit of 18.28 per cent in the Government of India. In 1987-88, while there was a revenue surplus in the State, the Government of India had a revenue deficit of 19.70 per cent. In 1988-89 the State had a revenue deficit of 1.65 per cent as against the All-India figure of 20.36 per cent. The white paper is particularly sought to withhold information. Presenting half truths, bordering untruths and creating confusion appears to be the sole purpose of this white paper.

Further, Sir, the white paper sought to belittle the Spectacular achievements of the Telugu Desam regime in the revenue angle. They have made an attempt to show that taxation has been progressively deteriorating in the State and the revenue mobilised have been coming down. When the Telugu Desam Party came to power, we sought to plug the loopholes in taxation Acts, toned up the Administration and generally rationalised the taxation structure in our State. The result is for all to see. I will compare a few figures of major revenue items in our State. Dr. Channa Reddy headed a ministry in 1978. From 1978-79 to 1982-83, Stamps and Registration yielded a revenue of Rs. 17,393 lakhs. From 1985-86 to 1989-90, the same Stamps and Registration yielded a revenue of Rs. 38,691 lakhs. The increase of 122.45 per cent. The State excise is a very important part of the State revenue.

From 1978-79 to 1982-83, it yielded Rs. 84,387 lakhs. The same State Excise yielded Rs. 2,28,490 lakhs during the Telugu Desam rule. The increase is 170.76 per cent. Sales Tax which is known as Commercial Taxes, yielded Rs. 1,42,120 lakhs during the period 1978-79 to 1982-83. The same sources yielded the Telugu Desam Government a revenue of Rs.4,28,048 lakhs. The increase of 201.19 per cent. Another major source of revenue is the Motor Vehicles Tax. Here again, when the revenue was Rs. 26,134 lakhs, the Telugu Desam regive was able to mobilise Rs. 66,337 lakhs during 1984-85 to 1988-89. The increase of 153.83 per cent. Despite all these increases, the Finance Minister is aware I hope, when rationalisation is done, when loopholes are plugged and when Administration is toned up, the initial growth per cent in the revenues will not keep repeating itself in subsequent years. Knowing fully well, he deliberately tried to mislead the people of Andhra Pradesh through this August House. This is un-becoming of this Government.

This Government also sought to give an impression that they had left a very comfortable ways and means position to the State Government when the Telugu Desam Party came to power. This is far from truth. The Telugu Desam Party had to clear an overdraft of Rs. 136 crores and another Rs. 40 crores ways and means backlog. We were also forced to inherit about Rs. 100 crores financial commitment as election promises of the previous regime. Here, I am very happy to say that the Telugu Desam Party Government implemented those election promises of the previous regime. I think this Government is also in a position, if it can muster will - because will is the only thing - they can achieve these promises also....

2.20 P.M. Sri K. Rosaiah:- I am not trying to interrupt, but if you permit me I will ask one clarification.

Chairman:- Not now. That is not proper.

Sri P. Ashok Gajapathi Raju:- This 9th Legislative Assebly is somewhat running on contrary lines to the previous

Legislative Assemblies. I happened to be a legislator - though I do not claim to be a very, very senior legislator - for four terms including this term. Unfortunately, it is now for the Opposition to give clarifications. The Leader of Opposition is sought to clarify on everything. This is an unusual thing. Now, the Ministers are seeking clarification. They are welcome. If it is in my power, I will certainly clarify.

Sri K. Rosaiah:- When you said no, I withdraw myself without uttering a single word. Still if he wants to make comment, I will answer at the end.

Sri P. Ashok Gajapathi Raju:- The Hon. Minister for Finance can definitely clarify. As long as he is the Minister for Finance, it is his duty to clarify and if does not clarify, he will not performing his duties.

Chairman:- You better come to the point instead of rubbing on the wrong side.

Sri P. Ashok Gajapathi Raju:- The revenues went up in the State of Andhra Pradesh from Rs. 1639.07 crores to Rs. 4,271.87 crores in 1988-89. It is anticipated. I was also a Minister and I know the sources of finances. It would have definitely reached, since the Government is capable of creating that level of efficiency, Rs. 4,511.78 crores in 1989-90. That is an increase of about three times. It took 35 long years for the Congress Party to raise the level of revenue to Rs. 1639.07 crores in the State of Andhra Pradesh. It took only seven years for the Telugu Desam Party under the leadership of Sri N.T. Rama Rao to achieve Rs. 4,511.78 crores. If this Government is serious and has the will, I am sure, it will be able to mobilise the revenues not only to continue the commitments of the previous regime, but also to implement their own policies and programmes. This is what exactly the Telugu_Desam Party did when it was in power. It raised additional revenues and implemented its policies. It did not implement its policies at the cost of the commitments made by the previous regime.

We are actually proud to say that the Plan outlays in the State were not only achieved, but we were able to exceed it. When a Rs. 5,200 crores Plan was committed by the previous regime, we could implement a Plan of Rs. 6,098 crores. We wanted to do a larger Plan, but we were confronted by the Central Government who not only did not extend cooperation to the State Government but took a positively hostile attitude to the development of Andhra Pradesh. They made the people of Andhra Pradesh suffer because they voted a particular political party to power in the State. The Plan assistance was also slashed drastically. Before i come to that, I would like to mention here that from 1978-79 the approved Plan outlays also were not achieved. The approved Plan outlay during 1978-79 was Rs.449 crores but the achievement was only Rs. 437.35 crores, even though they received Central assistance to the tune of 46.90 per cent. The Plan achievement in 1979-80 was a little higher. When the approved Plan was Rs. 450.83 crores, the achievement was Rs. 459.16 crores. They received a Central assistance of 43.78 per cent. In 1980-81, Rs.491.51 crores Plan was approved by the Planning Commission and the Central Government. The Government then could only achieve Rs.471.52 crores despite Central Assistance to the tune of 40.41 per cent. In 1981-82, when Rs. 536.72 crores was the approved Plan, the Government could only achieved Rs. 518.50 crores Plan with the Central assistance of 33.52 per cent. In 1982-83, the approved Plan was Rs. 605 crores. The Government achieved Rs. 555.98 crores with a Central assistance of 33.45 per cent. This was all during the previous Government. The Telugu Desam Government.....

Chairman:- Your time is only five minutes.

Sri N.T. Rama Rao;- I request you to give him enough time.

Chairman:- How is it possible? We have to adjourn by 1.30.

శ్రీ ఎన్.టి. రామారావు:- అసలు ఏమీ అక్కరలేదు. కూర్చోండి. అంటే కూర్చుంటాం.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రధాన ప్రతిపక్షంపై ఆరోపణ చేస్తూ ఈ 'వైట్ పేపర్‌ను' పబ్లిష్ చేశారు - మా పార్టీ తరఫున అశోక్‌గజపతిరాజుగారు ఒక్కరే మాట్లాడతారు. వారికి ఇంకో గంట టైం ఇవ్వండి.

Sri N.T. Rama Rao:- Certain allegations have been made incorrectly and it is our duty to make the people of Andhra Pradesh know. Let us reply to them through this House.

Chairman:- It is decided in the Business Advisory Committee that we have to conclude by 1.30 P. M. Your Member is given half-an-hour. Other Members are given only ten minutes.

Sri P. Ashok Gajapathi Raju:- My submission to you, Sir, is that the Government disregarded all norms when they placed this White Paper in this House. They did not allow a discussion. We had to move a motion under Rule 60. I am repeating this again for emphasis. If the August House also does not give us an opportunity on such a vital matter, I am afraid, Sir, the truth might be burried so deep as never to be able to manifest itself in the near future. This should be compared to the previous regime. In 1983-84, the Planning Commission approved a plan of Rs. 773.79 crores and the achievement was Rs. 769.13 crores. It was less than the approved plan outlay. Because the TDP was in power, at that time the Central was slashed to 27.93%. In 1985-86, the Planning Commission approved a Plan of Rs. 810 crores. The TDP Government thought it could implement the plan of Rs. 1,044 crores. The achievement was Rs. 942.92 crores. It received an assistance of 35.02%. In 1986-87 the Planning Commission approved a Plan of Rs. 1,000 crores and Rs. 1,328 crores was that we thought we could achieve when we were in Government. We were able to achieve Rs. 1,239.29 crores with the Central Assistance of 23.51%. In 1987-88 the Planning Commission approved a Plan of Rs. 1,200 crores and we were able to achieve Rs. 1,156.89 crores slightly less-this received an assistance of 30.53%. In 1988-89, the approved plan outlay was Rs. 1252.29 crores. We thought we could achieve Rs. 1,338.78 crores and we achieved Rs. 1,370.68 crores. The assistance that was

12.30 P.M.

extended to the State Government by the Central Government was 27.33%.

(Bell)

Sir, I have stated earlier also. If you do not give us an opportunity even to talk in this, it is unfair. We have been victims.

Chairman:- I am sorry. It is not the question of not giving the opportunity. It is a question of time. Due opportunity has been given. Time is limited. There are several speakers to speak on the subject.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, any accused.....

(Interruptions)

Sri N.T. Rama Rao:- Sir, we are sacrificing the names of other people from our party for the sake of one speaker. Let him continue.

Chairman:- Alright. One more speaker from your party. Ten more minutes.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I will have to place my subject and that is the only thing I am doing. I am not even deviating anywhere.

Chairman:- Please co-operate with the Chair.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, during the VII Plan period, Agriculture and Rural Development - the approved plan outlay was Rs. 525 crores. The actual plan expenditure was Rs. 771.71 crores plus Rs. 252.17 crores. In Irrigation, the approved plan outlay was Rs. 1488.71 crores and the actual expenditure was Rs. 1472.92 crores - slightly less - Rs.15 crores less than what was anticipated. But here, we have to keep in mind that certain irrigation projects have been implemented outside the plan also. With regard to power,

the Plan outlay was Rs. 1105.90 crores and the actual expenditure was Rs. 994.50 crores - A shortfall of Rs. 11.40 crores. A lot has been talked about power here. We have been recently seeing unusual situations there also. No power cut, but no power also. Here also deliberate misleading has been done. We are given to understand that there was no growth, in installed capacities. If facts are brought, things become very clear. The installed capacity as on 31.3.1983 was 2715.4 MW in our State and this went up to 4,542 MW as on 31.3.1989 - an increase of 54.4%. Efficiency on plant load factor was increased. The efficiency as on 31.3.1983 was at 52% and it went up to 69.5% as on 31.3.1989. Million units generated went up by 38%. The per capita consumption of power in our State-we had surplus power because we did not allow our people to use power. The per capita consumption of 128 went up to 214-67.2% increase. Length of lines for distribution (EHT and HT) went up by 49.6% L.T. went up by 79.8% averaging an increase of 67.4%. Sub-stations went up. 533 EHT & HT sub-stations were increased to 1019 with an increase of 91.2%. 33 KV sub-stations went up from 424 to 866 - an increase of 104%. Distribution transformers which were at the level of 42,977 as on 31.3.1983 went up to 73,258 as on 31.3.1989 - 70.5% increase. Towns and villages electrified - there was an increase of 30.7%. Consumers connected as on 31.3.1983 were 28,88,608 and this went up to 58,79,972 as on 31.3.1989 an increase of 103.6%. L.T. Industrial connections went up from 63,065 to 1,10,305 - an increase of 75% Agricultural services we are predominantly an Agricultural State. As on 31.3.1983, the Agricultural connections stood at 5,35,773. This went up to 10,33,941 - an increase of 93%. The connected loan went up by 62%. Plan expenditure wet up by 49%. Generation went up by 121%. Revenues went up from 332 crores to Rs. 833 crores - an increase of 149%.

Sir, these are no mean achievements, if one takes into account, positively the hostile attitude that the people of our State had to suffer because the Congress(I) Party was

then in power at the Centre. Coal linkages were denied. Schemes were just keep pending for years, years and years. I have a list of fifteen schemes which have been pending, pending and pending. I can read out that list also but since you are pressing me for time, I do not go into that. But here Sir, a particular mention I would like to make about the Agricultural Pumpsets because our State is predominantly an Agricultural State. In 1983-84, the State could energise 43,513 electrical motors, in 1984-85 it was able to energise 56,717 electrical motors and in 1985-86 it could energise 88,712 and during 1986-87 it was able to give farmers 94,808 connections. In 1987-88 it was able to give 1,17,235 connections. In 1988-89 it was able to give 97,363 connections. Sir, this is no mean achievement, if one keeps in mind the lot of set backs we have had.

(Bell)

As far as Monsoon conditions are concerned, we had consequtive droughts in our State. These droughts have taken the toll not only in our State but throughout the country. In 1984, we had drought, in 1985, we had a drought, in1986 we had drought and floods. In 1987 we had drought. The surprising thing here is that even in natural calamities when assistance was sought and the assistance given to us, there also the State of Andhra Pradesh and the people of Andhra Pradesh had to suffer discriminatory attitude of the then Central Government. During the previous regime wherever natural calamities occurred and the State sent its recommendations, the Government of India released 24.23% of those recommendations.

Chairman:- Your time is over.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is unfair. Totally and completely unfair. We are hung, tottered. T.D.P. is one sought to be hung, tottered by this so-called White Paper, Sir. It is totally and completely unfair to stop us. If I go into the previous things, you can stop me.

(Interruptions)

Chairman:- This has to be concluded by 1.30 P.M.

Sri P. Ashok Gajapathi Raju:- Please wait.

Chairman:- Please Cooperate.

Sri P. Ashok Gajapathi Raju:- The discrimination of the then Central Government could be demonstrated by previous Government i.e., the then Congress(I) Government. Whenever natural calamities occurred, assistance to the assistance sought was 24.23%. This came down to 12.36% when the Telugu Desam Party was in power in the State. For Andhra Pradesh it was 12.36%. If this is compared to other States, Bihar received 17.38%, Gujarat - 17.78%, Jammu and Kashmir - 23.6%, Kerala - 15.4%, Madhya Pradesh - 18.15%, Maharashtra - 20.55%, Orissa - 17.74%, Rajasthan - 19.09%. This was the level of assistance. Discrimination .....

Chairman:- Now, Mr. Mysoora Reddy.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we are not permitted to say when .... this is totally unfair.

Chairman:- I have to abide by the decision of the Speaker. I have given the maximum possible time. I have to accommodate other Members also.

Sri P. Ashok Gajapathi Raju:- I have so much to tell. Telugu Desam is the one that is discriminated against...

Chairman:- You are supposed to sum up within the stipulated time. Please conclude in two minutes.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, may I remind that Mr. Mysoora Reddy who has been a friend of mine from a long time now, he is not even a signatory to the notice under Rule 60. We had signed it and we had demanded it and we are not given time for discussion.

Chairman:- You have been given all possible time.

Sri P. Ashok Gajapathi Raju:- We have so much to tell.

Sri M. Raghuma Reddy:- Kindly extend the time of the House. Yesterday, we extended.

Chairman:- That has to be decided by the House after 1.30 P.M. The House will take a decision if it wants. I do not have objection.

Sri M. Raghuma Reddy:- Sir, we are prepared to sit beyond 1.30 P.M.

Sri P. Ashok Gajapathi Raju:- I will try to be brief since you are hurrying me up. By being brief, I will be missing out a few points.

Chairman:- Only two minutes.

Sri P. Ashok Gajapathi Raju:- With regard to the growth of industries. The White Paper itself admits that the growth initially brought was sustained here. We are denied certain projects also. to be quick, I won't mention all of them but some of them I will mention. The Colour Pictures Tubes at Medak, Petro Chemicals Complex, Naptha Cracker at Visakhapatnam, Propellant Factory at Warangal, Alumina and Aluminium Project for Visakhapatnam. A few like this we had been denied. When Mr. N.D. Tiwari was the Union Minister for Industries, the State of Uttar Pradesh received 42% of National finances for that State. We also had the good fortune of having the Industries Minister from our State but we had the misfortune that he never bothered about this State. Despite all this, the industrialisation for historical reasons, we have been behind not because of effort. Despite all that, when the unemployment picture is taken into consideration, because industrialisation is basically to solve unemployment, it is well-known that excepting the power Sector 47% of the Country's capital provided, 14% only is meant for employment in our country. This is the situation unemployment is sought

to be Project in the White Paper that Telugu Desam Party is the villain of the piece. Therefore, I wanted to put few things in front of you.

In 1981, for unemployment the All India figure was 2.4% of the population and in Andhra Pradesh it was 2.7%.

In 1982, 2.8% is All India figure whereas it is 2.9%-A.P.
In 1983, 3% is All India figure whereas it is 3.3% - A.P.
In1984, 3.2% is All India figure whereas it is 3.6% - A.P.
In 1985, 3.5% is All India figure whereas it is 3.8% - A.P.
By 1986 both the State and All India levels were 4%.

Sir, the White Paper sought to picture the Telugu Desam regime was responsible for employment in the State. This is far from fact. This can be clearly understood by the Table. I know I have taken some time. That is why, I do not want to go into so many issues that have been brought in the White Paper which I have thought it necessary to mention but I cannot mention because of lack of time. But I would like to make one suggestion to this Government. Why do you resort to such dubious ways? There is no need. You can say whatever you want to do. If you want to implement the programme initiated by the previous regime, you can honestly and sincerely say that. Or if you do not want to implement them, you can honestly say that also. There is no need to damn another person or any political party.

To-day, the Hon'ble Minister for Agriculture, while answering a Question, said that he could not fill up the posts for want of money. But you have money for Legislative Council. You have removed all the restriction for the expenditure of Ministers. You have money for it. You thought that it is the priority item. You are free to do that. But why do you damn on others. The Ministers are sought to go to the extent of damning the Ex-Chief Minister for expenditure in the official capacity i.e., for security. Last year, the Prime Minister for his security (special protection force) alone spent Rs. 7,47,11,680/- per one year only.

Sri Ch. Hararama Jogaiah (Palakol):- Sir, Point of Order ....

(Interruptions)

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, this is unfair and unwarranted. I protest it. I sit down.

(Interruptions)

2.50 శ్రీ ఎన్.టి.రామారావు:- తప్పయితే చెప్పండి. ఫిగర్స్ కరక్ట్.

డాక్టర్ ఎమ్.వి మైసూరారెడ్డి - అధ్యక్షా, మన ప్రభుత్వం ప్రకటించిన శ్వేత పత్రంలో మరి చెప్పినటువంటి డెఫినిట్ అయితేనేమి, రెవిన్యూ ఎకౌంట్ అయితేనేమి, డెట్ పొజిషను గురించి నేను మళ్ళీ చెప్పడం చర్వితచరణం అవుతుంది ఏమో? ఈ శ్వేతపత్రం తెలుగుదేశం యొక్క రూల్‌లో అర్‌బిట్రరీ అండ్ పీమ్‌సికల్ రూల్‌లో ఆర్థిక పరిస్థితి దివాళా తీసింది అన్నది తేటతెల్లమైంది. మన గ్రోత్ రేట్ ఏడవ ప్లాన్‌లో 1.7 శాతం ఉంటే నేషనల్ ఏవరేజ్ 5 శాతం మాసుకుంటే తగ్గిపోయింది. ఖచ్చితముగా మన ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నది చెప్పవలసిన అవసరం లేదు. శ్వేతపత్రములో చెప్పినారు కాబట్టి మళ్ళీ చెప్పడం చర్వితచరణం అవుతుంది. అయినా మరి సహచరులు దాని గురించి ఏవేవో చెప్పడం ఎట్లా ఉంది అంటే మేడి పండు చూడు మేలిమై ఉండు పోట్టవిప్పి చూడ పురుగులుండు' అన్నట్లు ఉంది ప్లాన్ అవుట్‌లే పెంచామని చెప్పారు. మొదటి ప్రణాళికలో ప్లాన్ అవుట్‌లే రు. 107 కోట్లు అయితే ఏడవ ప్రణాళిక వచ్చేసరికి రు. 5200కోట్లు అయిందని దానిమీద కూడా మేము పెంచడం జరిగిందని చెప్పి ఇంతకుముందు మాట్లాడిన మిత్రులు చెప్పారు. అయితే మహారాష్ట్రలో మనకున్నంత జనాభాయే ఉంది. అక్కడ కూడా మొదటి ప్రణాళికలో రు. 125 కోట్లు అయితే ఏడవ ప్రణాళిక వచ్చేసరికి రు. 11,718 కోట్లు ఉంది. కేవలం ఇక్కడే పెరిగింది అంటే మనము దానితో కంపేర్ చేసుకుంటే ఎంత పెంచినామో అర్థమవుతుంది మరి షేర్‌కేపిటా ఇన్‌కమ్ గురించి చెపితే 1982-83లో మనరాష్ట్రం 7వ రేంక్‌లో ఉంటే ఐదున్నర సంవత్సరాల తరువాత ఈ ప్రభుత్వ హయాములో పదవ స్థానానికి పోయింది నేను చెప్పడం కాదు. వారు ప్రకటించిన ఏడవ ప్రణాళిక వివరాలలోనే ఈ ఫిగర్స్ ఉన్నాయి ప్లాన్ అవుట్‌లేన్ పెంచామని చెప్పారు. 1985-86లో రు. 1545 కోట్లకు ప్లాన్ అవుట్‌లే పెంచామని చెప్పారు కాని పెంచి ప్రకటించినా ఉపయోగం లేకుండా పోయింది. ఖర్చుపెట్టినది ఒకసారి చూడండి. రు.1100 కోట్లు ఖర్చు పెట్టినట్లు చూపించారు 1986-87లో రు 1328 కోట్లు అయితే రు.1220 కోట్లు ఖర్చు పెట్టారు. చెప్పడం అయితే గొప్పగా చెపుతున్నారు కాని ఖర్చు పెట్టినది ఏమీలేదు. వీటిని అన్నిటిని పెట్టి లెక్కలు చెపుతూ పోతే ఏదో పాపం దానికి టింకరింగ్ చేయడానికి ప్రయత్నం చేశారు మా మిత్రులు. శ్వేతపత్రం ప్రకటించక ముందు శ్వేతపత్రం నిద్దం చేయండని చెప్పి ప్రభుత్వానికి సవాలు విసిరారు పేపర్స్‌లో ప్రకటించు

కున్నారు. ప్రకటించిన తరువాత దానిని మాత్రం పత్రికలలోకి ఎక్కకుండా మూడండని అసెంబ్లీలో గగ్గోలు పెట్టారు.

(ఇంటరప్షన్స్)

మరి ఇక్కడికి వచ్చేసరికేమో నిజాలు దాచిన పత్రమని చెప్పి వారు ఒక యెల్లో పేపర్ ప్రకటించారు. మేము చేసిన ఘనకార్యాలు రోశయ్యగారు చెప్పలేదని చెపుతున్నారు. అంటే ఆయన పాపం మేధావులకు అర్థమయ్యే భాషలో అంకెలతో రాష్ట్రంయొక్క ఆర్థికపరిస్థితిని శ్వేతపత్రములో ప్రకటించారు కాని పామరులకు అర్థం అయ్యేలా చెప్పలేదని వారి భావన ఏమో. మరి తెలుగుదేశం పాలనలో ఆర్థిక విధానం బాగా ఉంటే మరి పి.ఏ.ఓలను జిల్లా కలెక్టరే ఆఫీసర్స్‌ను పిలిపించి వారిని చెల్లింపులు ఏమీ చేయవద్దని ఎందుకు ఉత్తరువులు జారీ చేశారు? మరి ప్రభుత్వోద్యోగులకు వాహనాలకోసం, అలాగే గృహనిర్మాణం కోసం మంజూరు ఇచ్చిన రుణాలను మంజూరు చేసి చెల్లింపచకపోవడములో అంతర్యం ఏమిటో చెప్పమనండి. వైద్య, విజ్ఞాన పరిషత్తు అని ఒక అజ్ఞాన పరిషత్తును వీరే పెట్టారు. కొన్ని రోజులు వారికి జీతాలు కూడా చెల్లించలేదు. స్టేషనరీ శాఖలో పేపర్స్ కొనడానికి డబ్బులు లేక చాలా రోజులు అలాగే ఉండిపోవడం జరిగింది. ఇవన్నీ శ్వేతపత్రములో చెప్ప లేదని బాధ ఉందా వారికి? ఉద్యోగులకు డి.ఏ. ఇవ్వవలసి ఉంటే ఆ డి ఏ.ను ఇమ్‌పౌండ్ చేశారు. ఆర్థిక పరిస్థితి శుభ్రంగావుంటే మరి డి.ఎ.ను ఇమ్‌పౌండు చేయవలసిన అవసరం ఏమిటన్నది వారికే తెలియాలి. మరి నిధులు లేక జిల్లాలలోఅధికారులు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నారు. టెలిఫోన్స్ కూడా కట్ చేయబడిన ఆఫీసులు ఉన్నాయి. విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ లేకుండా ఎం.ఆర్.వో., కలెక్టర్ ఆఫీసులలో చాలారోజులు సిలచిపోయి ఉన్నాయి. ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగా, ఆహ్లాదకరంగా ఉంటే, చిన్న చిన్న పనులు చెయ్యకుండా ఎందుకు నిలచిపోయాయి? రాబడి పెంచాము ఎక్సయిజులో అన్నారు. స్టాంపు అండ్ రిజిస్ట్రేషన్సులో 1978–79 వరకు రు. 17,393 లక్షలు ఉంది. దానిని రు. 38.691 లక్షలకి పెంచినట్లుగా స్టేట్ ఎక్సైజ్ వారే చెప్పారు. కనుక వదిలే అవసరం లేదు. పెంచడం 1.00 అయితే పెంచారు కానీ ఎంత మాత్రం ఆదాయం ప్రభుత్వానికి దీని ద్వారా వచ్చింది? టాక్స్ మ. పెంచి, ఇంత ఆదాయం రావచ్చని అన్నారు. అయితే పెంచిన రేట్లవల్ల రిజిస్ట్రేషన్స్ తగ్గి, రాష్ట్ర ఖజానాకు వచ్చే ఆదాయం తగ్గింది. ఎక్సైజ్ గురించి చెప్పారు. 'తెలుగు వారుజీ వాహిని' అని దానికి ముద్దు పేరు గత ప్రభుత్వం పెట్టుకున్నది. 1978వ సంవత్సరం నుంచి 1987వ సంవత్సరం వరకు రు. 84.387 లక్షలు ఉంటే, దానిని రు. 228.198 లక్షలకు పెంచామన్నారు. ఈ డబ్బంతా చెమటోడ్చి సంపాదించిన పేద ప్రజల నుండి వచ్చింది. వారి జేబులు దోచి, సారాయి రేట్లు పెంచి, ఖజానాకు తెచ్చారు. ఈ విషయం ఆ కాలంలోనే చెప్పాము.

సేల్స్ టాక్స్ పెంచామన్నారు. 1979–83 మధ్య రు. 1 లక్ష 42 వేల 120 ఉంటే దానిని రు. 4 లక్షలా 23 వేల, 048కి పెంచామని వారు చెప్పారు. తిలకం మీద సేల్స్ టాక్స్, కాటుక మీద సేల్స్ టాక్స్, అగ్గిపుల్ల, బీడీ, సిగరెట్ మీద కూడా ఈ రకంగా టాక్స్‌లు వేసి, సేల్స్ టాక్స్ ఆదాయం పెంచారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా,.....

ఛైర్మన్:– నో ఇంటరప్షన్స్ ప్లీజ్.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు ఒకేసారి లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఇదేం మర్యాద చెప్పండి. ఇందాక ఒక్కమాట క్లారిఫికేషన్ అడిగితే వాళ్ళు "వళ్ళంతా వించుకున్నారు", ఇప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడుతుంటే, ఇంతమంది లేచి మాట్లాడడం ఏమి సాంప్రదాయం?

(ఇంటరప్షన్స్)

తమరి పర్మిషన్‌తోనే ఒక్కమాట క్లారిఫికేషన్ అడిగితే ఇట్టు పీక్కున్నారు, చొక్కాలు వించుకున్నారు.

ఛైర్మన్:– దయచేసి కూర్చోండి. ఇంటరప్ట్ చేస్తే టైం వేస్ట్ అవుతుంది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, సామాన్య మానవుడి జీవితంమీద భారం మోపి, సేల్స్ టాక్స్ ఆదాయం పెంచామని చెప్పుకున్నారు. మంచిదే. వాహనాల పన్ను విషయం గతంలోకూడా శాసనసభలో మేము ప్రస్తావించాము. వాహనాలకు లైఫ్ టాక్స్ వేశారు. వచ్చే ప్రభుత్వం కూడా దివాలా తీసి, చేతికి చిప్ప రావాలనే ఉద్దేశంతో, తాము టాక్స్ పెంచడం జరిగింది కనుక, మళ్ళీ టాక్స్ పెంచడానికి ఏమాత్రం వీలే లేదనే రకంగా, వాహనాలమీద పన్ను పెంచుకున్నారు. ప్రతి విషయంలోనూ గోళ్ళూడకొట్టి పన్నులు వసూలు చేసి, రాబడి పెంచుకున్నారు. మంచిదే. పెంచడమయితే పెంచారు కానీ అభివృద్ధి కార్యక్రమాలేమయినా చేపట్టారా అంటే అదీ లేదు. ఏ మాత్రం సామాన్య ప్రజానీకానికి సంబంధం లేని, ఉపయోగ పడని విధానాలు చేపట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించారు. ఎలక్ట్రిసిటీ జనరేషను పెంచామని చెప్పారు. 4,542 మెగా యూనిట్లకి పెంచామన్నారు కానీ గత ప్రభుత్వం వచ్చిన తరువాత 7 సంవత్సరాలలో ఏ ఒక్క జనరేషన్ ప్రాజెక్టుకు అయినా ఇన్వెస్టిగేషన్ చేయించారా? ఇదిగో, ఈ ప్రాజెక్టుకి ఇన్వెస్టిగేషన్ చేయించినాము, దీనికి క్లియరెన్స్ తెచ్చాము, ఈ పథకాన్ని పూర్తి చేశాము, దీని ద్వారా ఇంత జనరేట్ అయింది అన్న పథకం ఒక్కటీఉంటే వారిని చెప్పమనండి. కేవలం ఎవరో ఇన్వెస్టిగేట్ చేసి, మొదలు పెట్టిన పథకాలు పూర్తిచేసి, పూర్తిచేసిన వాటికి రిబ్బన్ కట్‌చేసి, వారే చేసినట్లుగా చెప్పుకున్నారు. ప్రాథమిక సర్వే నుంచి, పూర్తి చేసిన పథకం ద్వారా ఒక్క యూనిట్‌ని జనరేట్ చేసినదేమయినా ఉంటే అటువంటి జనరేషన్ స్టేషన్ ఒకటి అయినా వారిని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– విజయవాడ థర్మల్ సెకండ్ ఫేజ్ ఎప్పుడయింది?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– పెచ్.పి., ఎల్.టి. లైన్స్, ట్రాన్స్‌ఫార్మర్లు పెంచుతూ పోతామన్నారు. కేవలం ఆర్.ఇ.సి. నిధుల క్రింద కేటాయించిన డబ్బు ఖర్చు చేశారు. ఈ ప్రభుత్వం ఈ డిపార్టుమెంటుకి ఏవిధంగా ఈ రంగంలో అభివృద్ధి చేసినట్లో ఒక్కసారి చెప్పమనండి. ఒకప్పుడు ఈ రాష్ట్రము ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసే దశలో ఉండేది. ఈ రోజున పవర్ కట్ విధించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? వివరించాలి. వారి లెక్కలు కరెక్టు అయితే, జనరేషన్ పెరిగితే, ఈ రోజు ఈ రాష్ట్రంలో విద్యుత్ కోత ఎందుకు విధించవలసి వచ్చింది; గతంలో లేని విధంగా గత 7 సంవత్సరాలలో ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందనేది వివరించాలి.

ఛైర్మన్:– 5 నిముషాలలో పూర్తి చేయండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, నీటి పారుదల ప్రాజెక్టులను తీసుకుంటే, ఇన్వెస్టిగేట్ చేసి, పూర్తిచేసిన ప్రాజెక్టు ఒక్కటికూడా లేదు. ఇన్వెస్టిగేట్ చేసి, డబ్బు మంజూరు చేసి, సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు తెప్పించి, ప్రాజెక్టు పూర్తిచేసి, ఒక్క ఎకరానికి నీరు ఇచ్చామన్న ప్రాజెక్టు ఒకటి ఉంటే చెప్పమనండి. అటువంటి పనులేవీ చెయ్యలేదు. చేసిన పనులు కేర్తి కండూతికోసం చేసినవే. పేద ప్రజల నుంచి ఏటా ధనాన్ని వసూలు చేయాలి. టాక్సుల రూపంలో ఎట్లా వసూలు చేయాలనేదే ఉండేది. ఆ రకంగా చేస్తూ 'తెలుగు గ్రామీణ క్రాంతి పథకం' అని పెట్టి, దాని క్రింద డబ్బు కేవలం పచ్చచొక్కాల వారికే రు. 170 కోట్లు మంజూరు చేశారు. పాలకొండరాయుడుగారి గురించి చెబుతూ, ఈ పథకంలో రు. 40 లక్షలు వారు తిన్నారని వచ్చింది. ఏమయిందో తెలియదు. 5గుంది సూపర్‌వైజర్లు కూడా సస్పెండ్ అయ్యారు.

తెలుగు వారుణి వాహిని అని పెట్టారు. దీనిలో 30 కోట్లు బాటిల్స్ తయారు చేయించి, మూల పడేశారు. 'తెలుగు వెలుగుల జిలుగు' పథకం అని రు. 30 కోట్లు కల్యాణం చేశారు. రాబడి పెరిగింది. సరే. ఇదేమిటి? తెలుగు సమాచారం పత్రిక ఉండేది. ఈ సమాచారం ఏమంటే ఆయన వేసిన వేషాలు దర్శనం ఇవ్వడానికి, ప్రచారం చెయ్యడానికి మాత్రమే ఉండేది. చూడండి. ఒక బుక్ చూపిస్తాను. వేమన వేషం ఆయన వేస్తే, ఆఫోటో వేసి మనకు సప్లయి చేయడం. ఏమిటిది? తెలుగు నాట వెలుగు వెల్లువలు అని పాంప్లెట్ ప్రచురించారు. ఈనాడు పవర్ కట్‌వల్ల రోశయ్యగారి బుట్టు ఊడేట్లుంది. ఆ పాంప్లెట్ వేసిన మరునాడే పవర్ కట్ వచ్చింది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్....

(ఇంటరప్షన్స్)

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– తెలుగు సమాచారం అని పెట్టి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారు. రాబడి పెంచామన్నారు. పెంచితే పెంచారు. ఇటువంటివేమిటి? ఆయన సుందరాంగ విగ్రహాన్ని ప్రతి మండల ఆఫీసులో ఫోటో పెట్టి ఫిక్స్‌చేయాలని అన్నారు. ఎంతో ఖర్చు చేశారు. రాబట్టడం రాబట్టారు. కానీ ఖర్చు చేసింది ఇట్లా.

బుద్ధ పూర్ణిమ పేరుతో బుద్ధ విగ్రహాన్ని తరలించడానికి సంబంధించి, రు. 1 కోటి పేతులు మారాయన్నారు. అభియోగం వచ్చింది. సేల్స్ టాక్స్ పెంచి, రెవెన్యూ రాబడి పెంచుకొని....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రమణారెడ్డి.- ఇది వైట్ పేపర్ మీద డిస్కషనా?

ఛైర్మన్:- మీరు చెప్పేది మీరు చెప్పారు. వారు చెప్పేది వారు చెబుతున్నారు. మీరు కూడా సహనంగా వినాలి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఇవన్నీ ఆర్థిక పరిస్థితి పరమైన నేరాలు, శ్వేత పత్రంలో ప్రకటించలేదు...

(ఇంటరప్షన్స్)

ఇవన్నీ తెలుగు శిరోభారాలు అవుతాయి. వారు ఇచ్చిన కమిట్‌మెంట్ ఒకటి ఉంది. కర్షక పరిషత్ అని, దానికి అల్లుడిని ఛైర్మన్ చేయాలని పెట్టారు. 'కృషి నగర్' అని రు 200 కోట్లు ఖర్చుచేయాలన్నారు. ఇదంతా ఎక్కడ నుంచి తెచ్చారో తెలియదు. ఇంతవరకూ దాని గురించి కూడా ఏమీ అర్థం కావడం లేదు. ఎన్నో తెలుగు విజ్ఞాన పరిషత్తులూ, తెలుగు వైద్య ఆరోగ్య పరిషత్తులూ, ఇలా 13, 14 పరిషత్తులు పెట్టారు. ఈ పరిషత్తులకు మీరు డబ్బు ఎక్కడనుంచి తెచ్చారు? అంటే పేద ప్రజానీకం నుంచి వచ్చిన రాబడిని రాష్ట్రాభివృద్ధికి కాకుండా, కీర్తి కండూతి కోసం చేసిన పనులు ఇవన్నీ. దీనిని శ్వేతపత్రంలో ప్రకటించి ఉంటే బాగుండేది. ప్రకటించలేదని వాళ్ళు బాధ పడుతున్నారు. అర్థం కాలేదంటూ. ఇక తెలుగు శిలా ఫలకాల గురించి చెప్పవలసిన అవసరమే లేదు. దానిని గురించి చెప్పాలంటే మీరు మరో అరగంట సమయం కేటాయిస్తే వివరించగలను.

(బెల్)

మేమయితే 15 ప్రాజెక్టులకు కేంద్రానికి క్లియరెన్సుకు పంపించాము కానీ వాటికి క్లియరెన్సు రాలేదూ, వచ్చి ఉంటే ఈనాడు ఇంద్రభవనం చేసి ఉండేవాళ్ళం ఈ రాష్ట్రాన్ని అని చెప్పారు. చాలా సంతోషమే. మొన్న ముఖ్యమంత్రిగారు రాయలసీమ శాసన సభ్యులను సమావేశ పరచినప్పుడు ఆ ప్రాజెక్టులకు వారు ప్రకటించిన పథకాలకు దాదాపు రు.2999 కోట్లు అవసరమవుతుందని అన్నారు ఇంత డబ్బు ఎక్కడనుంచి తెచ్చేవారు తెలియదు కానీ ఈ పథకాలు మంజూరు చేస్తే బాగానే ఉండేది. కానీ ఈ పథకాలకు కేంద్రం నుంచి క్లియరెన్సు తెచ్చుకొని దానికి కూడా మిగులు నీరు అని పెట్టారు. ఈ మిగులు నీరు గురించి ఇంతకు ముందు చాలాసార్లు చెప్పాము. ఈ మిగులు నీరు తెచ్చుకుంటే ప్రాజెక్టులకు క్లియరెన్సు రాదు. కేవలం అస్యూర్డ్ వాటర్ కావాలి ఆ ప్రాజెక్టులకు అని చెబితే మా మాటను పెడచెవిన పెట్టి మిగులు నీరుతో పథకాలను పంపించడం జరిగింది. దానివల్ల కేంద్రం క్లియరెన్సు లేదని చెప్పారు. కానీ ఈ దినం ఏమంటున్నారంటే కాంగ్రెసు

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందనీ, అస్యూర్డ్ వాటర్‌ని గురించి ఎందుకు అడగలేదనీ ఒక నేరారోపణ చేస్తున్నారు· మొన్న ఒక మెమో వెలువడింది· ఆ మెమోరాండంలో సి·ఇ రాజారావుగారు, దాదాపు 224 టి·ఎం·సి నీరు ఉందని తెలియజేసారు దానిమీద మేము ఏమయినా ప్రాజెక్టు తీసుకొవాలా అని వ్రాస్తే It is simply said: Information has not been received so far in the matter to clarify whether the surplus of 22 TMC stated to be available in Krishna by Expert Committee for 19 years from 1964-65 to 1982-83 could be taken as authentic for the purpose of planning.

శ్రీ సి·నర్సిరెడ్డి:– సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సభ్యులు డీవియేట్ అవుతున్నారు· ఆయన ఇరిగేషన్ మీద డిస్కషన్ చేస్తున్నారు· రాజారావుగారి రిపోర్టుకు, శ్వేతపత్రానికి సంబంధం ఏమిటి?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– నేను డీవియేట్ కావడం లేదు· నేను చెప్పడం పూర్తి కానివ్వండి· సంబంధం ఉందో, లేదో మీకే తెలుస్తుంది·

ఛైర్మన్:– టైం వృధా అవుతోంది సబ్జక్టు చెప్పండి· దయచేసి మీరు కూర్చోండి·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– పెద్దలు నన్ను పూర్తిగా వినీ అప్పుడు సంబంధం ఉందా, లేదా చెప్పండి· ఈ మెమో మీద With reference to his letter, the Engineer-in-Chief is informed that till the Government specific orders are received in the matter, no conclusion should be drawn from the report of any Committee. ఒకప్రక్క మీరులు జలాల మీద ప్రాజెక్టులకు సి·డబ్ల్యు సి· క్లియరెన్సుకు పంపిస్తున్నారు ఒకప్రక్క ఈ మెమో పంపించారు· పంపించి మేము దీనికి ఏదో చేసేవాళ్లం అంటున్నారు· అంతటితో ఊరుకోకుండా మీరేదో 370 టి·ఎం·సి·లు అడిగారు· దాని గురించి అడగలేదని చెప్పి మమ్మలను అంటున్నారు· ఆ 370 టి ఎం సి·ల గురించి కూడా ఒక్కమారు చెబితే కనుక నేను సంతోసిస్తాను· ఇప్పటికయినా చెప్పండి· మేము అడిగిన 370 టి·ఎం సి·ల గురించి మీరు ఒక్కమారు జవాబు చెబితే మేము దానికి సమాధానం చెబుతాము· ఈరోజే కాదు ఇంతకు ముందు 370 టి·ఎం·సి·ల గురించి అడిగాము· ఇప్పుడయినా అడుగుతాము· భవిష్యత్తులోనయినా అడుగుతాము· కాబట్టి మీ వైఖరి ఏమిటో మీరు చెప్పండి· జంట నగరాలకు నీళ్లు లేకుండా రు· 10 కోట్లు ఖర్చు పెట్టినారు· ఇటువంటి ప్రాజెక్టులకు నీరే లేకుండా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టాము అంటున్నారు గాలేరు నగరికి పౌండేషన్ వోన్స్ వేసారు· రు· 45 లక్షలు ఖర్చుపెట్టామన్నారు·

ఛైర్మన్:– మీరు సబ్జక్టు డీవియేట్ అవుతున్నారు ప్లీజ్ బీ సీటెడ్ ప్లీజ్·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– అధ్యక్ష, రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి·

ఛైర్మన్:– ఇప్పటికే చాలా టైం తీసుకొన్నారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, శ్వేతపత్రానికీ, జంటనగరాల నీటికీ సంబంధం ఏమిటీ?

ఛైర్మన్:– నా పర్మిషన్ లేకుండా ఎవర్తూ మాట్లాడవద్దు. నేనెవరినీ ఎలౌ చేయడం లేదు. దయచేసి అందరూ కూర్చోండి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– నేను కన్‌క్లూడ్ చేస్తాను. నేను కన్‌క్లూడ్ చేసిన తరువాత నేను చెబుతున్న విషయాలకూ, శ్వేత పత్రానికీ సంబంధం లేకుంటే పిటీషన్ చేసుకుంటాను. ఆ 370 టి.ఎం.సీ.ల నీరు గురించి నేషనల్‌ఫ్రంట్ ఛైర్మన్‌గాఉన్న ఎక్స్ సి.ఎం. గారైన, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు గారిని ఒక్కమారు క్లారిఫై చేయమనండి. గవర్నరు గారి ప్రసంగంలో కూడా మిగులు జలాల నీరు గురించి చెప్పారు. అస్యూర్డ్ వాటర్ గురించి ఒక్కమాట చెప్పలేదు. ఎందుకు అడిగామూ అంటే.....

ఛైర్మన్:– నో, నో, ప్లీజ్ బీ సీటెడ్. ఐ యామ్ సారీ. నేను ఎలౌ చేయను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ప్రకారం సర్‌ప్లస్ వాటర్ 1000 టి.ఎం.సి.లు ఈ రాష్ట్రంలో ఉంది. సోన్‌ఏరియాలో 70శాతం డిపెండబులిటీ ప్రకారం తీసుకొంటే కనుక ఇది మూడు ప్రాంతాలకూ సమానంగా అస్యూర్డ్ వాటర్ ఇచ్చే దానికి వీలుంటుంది. అందువల్ల అస్యూర్డ్ వాటర్‌లోనే ఈ ప్రాజెక్టు తీసుకొంటామని చెప్పి అమలు చేయనందువల్ల మేము ఆరోజు నిరాహార దీక్ష చేయడం జరిగింది. మేమందరమూ సంతకాలు చేసిన డాక్యుమెంటు కూడా ఉంది. ఈ ప్రాజెక్టులు తీసుకొంటామని చెప్పి నప్పుడు దానిని ఖాతరు చేయలేదు. మిగులు జలాల మీద గాలేరు, నగిరి ప్రాజెక్టులు ఎనౌన్సు చేసి రు. 45 లక్షలు ఖర్చుచేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసి, ఒక శిలా ఫలకంవేసి మేము మంజూరు చేసామని చెప్పి ఎల్లో పేపర్లో ఇస్తే దాని అర్థం ఏమిటీ? హుండీ – నీవా కూడా అంతే. వీళ్ల లక్ష్యం ఏమిటీ? ఉద్దేశ్యం ఏమిటీ? చెప్పమనండి. ఈ ఎల్లో పేపర్లో ఇవన్నీ చెప్పుకుంటే – మసి చేసి మారేడుకాయ చేసినట్లు ఉంది. ఎల్లో పేపరు ప్రకటించినంత మాత్రాన ప్రజలు నమ్ముతారు అనుకోవడం అవహాస్యం చేసినట్లు అవుతుంది. ప్రజలు తిరస్కరించారు.

ఛైర్మన్:– దిసీజ్ వాట్ ది వే. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. ఐ యాం సారీ.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ప్రభుత్వం మారింది. మా చేతికి ఒక శ్వేతపత్రం వచ్చింది. తద్వారా ఆర్థిక మంత్రిగారు మా దగ్గర డబ్బు లేదనీ భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమనే అవే నెపానికి ఈ శ్వేతపత్రం ఇస్తే మాత్రం మేమెం అతి జాగ్రత్తగా ఆలోచించాలి. లేకపోతే భవిష్యత్తులో పన్నులు మన ప్రజల మీద వేయడానికే చెబుతున్నారా? ఈ సంవత్సరం చేయమని చెబుతున్నారు. అయినా కూడా మనం గతంలో చాలా తప్పాం. ఆర్థికనెమ్ములు ద్వారా కూడా పన్నులు వేసిన అనుభవాలున్నాయి

ప్రస్తుతానికి వేయకపోయినా భవిష్యత్తులో పన్నులు వేయడానికి ఇది ఒక ప్రిటెక్స్ట్‌గా ఉపయోగపడుతుంది కనుక నేను నా అభిప్రాయాలను చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. సహజంగానే కొత్త పంచవర్షప్రణాళిక ప్రారంభం అవుతోంది కాబట్టి ఉన్నటువంటి వాస్తవ ఆర్థికపరిస్థితిని అర్థం చేసుకోవడంలో మన రాష్ట్రాభివృద్ధి కోసం, రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం, వనరులు పోగు చేసుకోవడం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే మాకేమీ అభ్యంతరం లేదు. ఒకవేళ అటువంటి ప్రయత్నాలలో లోపం ఉంటే వాటిని సరిచేసి మేము సరయిన మార్గాన ప్రయాణం అవుతామని చెప్పడంలో వాస్తవమయిన దృక్పథం ఉంటుంది. కానీ శ్వేతపత్రం ద్వారా ఏకపక్షంగా అంకెలు వేసి, లేక గత ప్రభుత్వం చేసిన దానికి బురద చల్లడానికి ఉపయోగించే విధంగా కాకుండా, సక్రమంగా పాజిటివ్, నెగటివ్ ఫ్యాక్టర్స్ అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మనం పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రం భారతదేశంలో ఒక భాగం. భారతదేశం ఒక డెవలపింగ్ కంట్రీ. భారతదేశంలో జరిగే ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాల నుంచే మన రాష్ట్రాన్ని వేరు చేసి మాసే పరిస్థితి ఉంటే బహుశా మనం తప్పుడు మార్గాన పోతామని నాకున్న అభిప్రాయం. అంతమాత్రం చేత గత ప్రభుత్వం చేసిందంతా సవ్యంగానే వుందని 1·20
మేము సర్టిఫికేట్ యివ్వడానికి సిద్ధంగా లేము. కొన్ని ప్రాధాన్యతా రంగాలలో ఇంకా మరిన్ని కేటాయింపులు జరిగితే మంచిదని మేము గతంలో చెప్పాము. ఇప్పుడు కూడా చెప్పడానికి మేము వెనుకాడబోము. ఉదాహరణకు ఇప్పుడు ఏ కారణం వల్ల అయిన మన రాష్ట్రంలో తలసరి ఉత్పత్తి తగ్గింది. ఇది వాస్తవం. దానిని మనం దృష్టిలో పెట్టుకొని పెంచడానికి ఏ వైపు నుండి ప్రయత్నం చేయాలనేది పరిశీలన చేయాలి. ఉత్పత్తి రేటున వాళ్లు ఇచ్చిన లెక్కలు కానీ, వీళ్లు ఇచ్చిన లెక్కలు కానీ పరిశీలన చేస్తే కొందర్ వైట్ పేపర్ కూడా వచ్చింది. అందులో వాస్తవాలు ఉన్నాయి. అవి వాస్తవాలు కావని చెప్పడానికి వీలు లేదు. ఇది కూడా వైట్ పేపరే. ఆయనగారు ఇది పచ్చ పేపరని, ఎర్ర పేపరని అంటున్నారు. ఏ పేపరయినా మన దగ్గర గత ప్రభుత్వం ఇచ్చిన పేపరు, ఇప్పటి ప్రభుత్వం ఇచ్చిన పేపరు, రెండు పేపర్లు ఉన్నాయి, వీనిని పరిశీలన చేస్తే రెవిన్యూ లోటు అనేది చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ రెవిన్యూ లోటు ఏ దేశానికీ, ఏ రాష్ట్రానికీ మంచిది కాదనేది నా అభిప్రాయం. అలాగే ప్లాన్ ఎక్స్‌పెండిచర్, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను ఓవర్‌లాప్ చేసే పరిస్థితి రావడం కూడా ఆరోగ్యకరమైన లక్షణం కాదనే దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను.

విద్యుత్ ఉత్పత్తిలో ఇప్పుడు ఏర్పడిన కొరత ప్రభావం వ్యవసాయం మీదా అలాగే పరిశ్రమల మీదా పడే వాస్తవాన్ని మనం పరిశీలన చేయవలసిందే. ఈ రంగాలకు ప్రధానంగా ఎక్కువ కేటాయింపులు జరగాలని గతంలోచెప్పాము. అది జరగలేదు. మేము ఫలానా విధంగా జరుపుతామని కాంగ్రెసువారు వెబితే బాగానే ఉంటుంది. అందుకని గత ప్రభుత్వం అంతా దివాళా తీయించిందని, ఇంకా మాకు ఏదో అదనపు భారాలు వస్తున్నాయనే అభిప్రాయంతో మొత్తం శ్వేతపత్రం తయారు చేశారు.

ఇప్పుడు నిరుద్యోగ సమస్య పెరుగుదల అన్నారు. ఈ ఫినామినా ఇతర రాష్ట్రాలలో, దేశంలో ఉన్నది. అదికాదని మనం ఒక్క రాష్ట్రాన్నే మాడము గదా? ఇప్పుడు దేశంలో కూడా

నిరుద్యోగ సమస్య బాగా పెరిగింది. బహుశ నాలుగు కోట్లు దాటిపోయింది. మొన్న 30 లక్షలు దాటింది. ఇది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం పోయి, వారు టి.డి.పి.కి ప్రభుత్వాన్ని అప్పగించినపుడు కూడా 16 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఎలా పెరిగింది? అప్పటికే ఆరు పంచవర్షప్రణాళికలు అయివోయాయి. ఏడవ పంచవర్ష ప్రణాళిక మధ్యలో వీళ్లు వచ్చారు. అందుకని నిరుద్యోగ సమస్య అనేది దేశంలో, రాష్ట్రంలో కూడా ఒక బాధాకరమైన పరిణామాన్ని తీసుకువస్తున్నది. దీనిని భవిష్యత్‌లో ఎదుర్కొవలసిన అవసరం ఉన్నది. చెన్నారెడ్డిగారు రాష్ట్రాన్ని పరిపాలించినా ఈ నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. లేకపోతే మా చేతికి అధికారం ఇచ్చినా తక్షణమే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందనే మేము అనుకోవడం లేదు. ఓవర్ ప్రామిస్‌లు చెప్పడానికి సిద్ధంగా లేము. కానీ వాస్తవాలు మాత్రం వాస్తవంగా ఉండాలి. విడదీసి చూడడం అనేది సాధ్యం కాదు. తెలుగుదేశ ప్రభుత్వం చెడు పరిపాలన వల్లనే నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని అంటే గత కాలంలో ఎందుకు పెరిగింది? బ్రిటీష్ వాళ్లు దేశాన్ని వదలిపెట్టి వెళ్లినప్పుడు దేశం మొత్తంమీద ఏడు లక్షలమంది నిరుద్యోగులు ఉన్నారు. ఇప్పుడు 5 కోట్లు ఉన్నారు. ఎలా పెరిగింది? అందుకని మనం అనుసరించే ఆర్థిక విధానాలలోని లోపాలవల్ల మనకు ఈ పరిస్థితులు వస్తూ ఉన్నాయనేది పరిశీలన చేయాలి.

ధరల పెరుగుదల గురించి కూడా కంపారిటివ్‌గా ప్లెక్ ఇండెక్స్ చూపించారు. ఈ ప్లెక్ ఇండెక్స్ రోశయ్యగారు చెప్పిన ప్లెక్ ఇండెక్సేనా? కేంద్ర ప్రభుత్వంలో పెరిగింది. అలాగే రాష్ట్రంలో కూడా ధరల పెరుగుదల కనిపిస్తున్నది. ఇది విషస్ సర్కిల్. దేశంలో ఉన్న పరిస్థితిని అర్థం చేసుకోవాలి తప్ప ఒక రాష్ట్రానికి దీనిని అన్వయించి, బాగా లేదనడానికి వీలు లేదు. అలాగే రాష్ట్రంలో అప్పులు, దేశంలో అప్పులు పెరిగాయి. రెండు లక్షల కోట్ల రూపాయల అప్పులు దేశంలో ఉన్నాయి. అలాగే మన రాష్ట్రానికి అప్పుల బాధ వేల, కోట్ల రూపాయలలో పెరిగిన మాట వాస్తవం. దానిని ఎవరు కాదనడానికి వీలు లేదు. ఆ బరువును మన ప్రజలు మోయవలసిందే. కాబట్టి కొన్ని వాస్తవాలను మనం గమనంలోకి తీసుకోవాలి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ఆదాయం పెరిగిన విషయం దృష్టిలో పెట్టుకోవాలి. ప్లస్ పాయింట్ ఉంటే ప్లస్ పాయింట్, మైనస్ అయితే మైనస్ వేయడానికి మనకు అభ్యంతరం లేదు. ఆదాయాన్ని పెంచడానికి ఒక ప్రయత్నంచేశారు. దానిని ప్రధానంగా గుర్తించవలసిన అవసరం ఉన్నది. అలాగే కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటా శాతం తగ్గిన పరిస్థితిని గమనంలోకి తీసుకోవాలి. 23.5శాతం నుంచి 18.4 శాతానికి తగ్గిందని చెబుతున్నారు.

పంచవర్ష ప్రణాళిక కేటాయింపులోకూడా ఈ రాష్ట్రానికి తలసరి కేటాయింపులు కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తూ వచ్చింది. దానిని కూడా పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. రామారావుగారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాళ్లది సంక్షేమ ప్రభుత్వమని చెప్పారు. ఇందులో కూడా రెవిన్యూ పర్‌స్పెక్టివ్ అని చెప్పాను. వైట్ పేపర్‌లో కూడా మేము సంక్షేమ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నాము. డీవియేట్ అవుతున్నామని చెప్పారు. ఓపెన్‌గా వాళ్లు ఒప్పుకొన్నారు. సంక్షేమ పథకాలను మనం పూర్తిగా నిర్లక్ష్యం చేశాము.

రెండురూపాయలకు కిలోబియ్యం పథకాన్ని వారు రద్దు చేస్తారా చేస్తామని చెప్పలేరు గదా? వొౌసింగు స్కీము మీద సభలోను, అన్ని జిల్లాలలోను అల్లరులు జరుగుతూ ఫున్నపి· ఈ స్కీమ్స్‌ను మనం కరెక్ట్ పర్‌స్పెక్టివ్‌గా తీసుకోవాలి· గ్రామీణ ప్రాంతంలో అణగారిన జనానికి మేలు జరుగుతూ ఉంటే ఆ యాస్‌పెక్ట్‌ను పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది· రెవిన్యూ లోటు కేవలం వారు చెప్పినట్లు ఏదో కారణం వల్ల జరిగింది· గోతిలో పడేశారు అనే దానికంటే మనదేశంలో, రాష్ట్రంలో ఏ స్కేల్స్ రిపిజన్ కరువు భత్యం వేటి వల్ల అదనపు భారాలు అనుకోకుండా వచ్చినవి కొన్ని ఉన్నాయి· అలాగే గత ప్రభుత్వం లోకల్ బాడీస్‌కు చాలా కాలం ఎన్నికలు జరపకుండా వదిలిపెట్టింది· ఈ ప్రభుత్వం ఎన్నికలు పెట్టింది· ఒక మండల్ సిస్టమ్ తెచ్చిన దానికి ఖర్చు అయింది· అలాగే సింగిల్ విండో ఎన్నికలు పెట్టినందుకు ఖర్చు అయింది· రేపు చెన్నారెడ్డిగారు పెట్టినా కూడా ఖర్చు అవుతుంది· అందుకని గతంలో 11 సంవత్సరాలు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగని పరిస్థితివున్నది· ఈ మధ్య కాలంలో దానివల్ల అదనపు ఎక్స్‌పెండిచర్ వస్తుంది· అందుకని కరెక్ట్ పర్‌స్పెక్టివ్‌తో ఇదంతా ప్లాన్‌లోకి రాదు· కాబట్టి ఇలాంటి పరిస్థితిని మనం దృష్టిలో పెట్టుకోవాలి·

అలాగే ప్రకృతి వైపరీత్యాలు కూడా తక్కువగా ఏమీ జరగలేదు· మూడుసార్లు కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి· 1986వ సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను మేము ఎప్పుడూ చూడలేదు· 1983వ సంవత్సరంలో ఒకసారి గోదావరి వరద వచ్చింది· ఖమ్మం జిల్లా మీదుగా గోదావరి పోతుంది గనుక మాకు తెలుసు· 1986వ సంవత్సరములో వచ్చిన వరదల వల్ల లక్షోప లక్షల ఎకరాల పంట భూములు నాశనం అయ్యాయి· దానినుంచి కూడ ఓవర్‌కమ్ అవవలసిన అవసరం ఉన్నది· అందుకని మూడు, నాలుగు సంవత్సరాల వరదలవల్ల, కరువు వల్ల ఈ రాష్ట్రం ఆర్థికపరిస్థితిలో ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది· దానిని కూడా ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని కరెక్ట్ పర్‌స్పెక్టివ్ అవసరం ఉన్నదని నేను అభిప్రాయ పడుతున్నాను· అలాగే గత ప్రభుత్వం కరెంటు విషయంలో పెట్టిన స్టాబ్ సిస్టమ్ విధానం వల్ల రైతాంగానికి కొంత కన్‌సెషన్ వచ్చింది· ఇప్పుడు మనం ఆర్థిక పురోభివృద్ధి సాధించడానికి పూర్తిగా సంక్షేమ పథకాల మీదనే ఆధారపడితే నష్టాలు, కష్టాలు ఉంటాయి· మా అభిప్రాయం ఏమిటంటే 50 శాతం ప్రయాణం చేయాలి· దీర్ఘకాలికంగా రాష్ట్రంయొక్క పురోభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసం ఉన్నది· ఇదే సందర్భంలో వేద ప్రజలకు, రైతాంగానికి మేలు జరిగే కొన్ని చర్యలు వేబడితే వాటిని కరెక్ట్ పర్‌స్పెక్టివ్‌తో ఆలోచించాలి· ఈ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమే· ప్రధానమైన రంగం·మేము డీవియేట్ అవుతున్నామని చెప్పారు· దానిని కరెక్ట్ పర్‌స్పెక్టివ్‌తో తీసుకోవాలి· ఈ ఓవర్ డ్రాఫ్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉండినది· తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఓవర్ డ్రాఫ్ట్ పద్ధతిని రద్దు చేశారు· డ్రా చేసే అధికారం లేదు గదా? మీకు వేస్ అండ్ మీన్స్‌కు క్వశ్చన్ వుండదు· ఆ వాస్తవాలను కూడా దృష్టిలో పెట్టుకొందాము· నెగిటివ్, పాజిటివ్‌ను కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉన్నదనే విషయం మనం పరిశీలన చేయాలి· అట్లాగే వీధుల్చక్కికి సంబంధించి నేషనల్

ధర్మల్ పవరుస్టేషన్లు ఉన్నవి. నెల్లేలి, కల్పాకం ఉన్నవి రామగుండం ఎన్.టి.పి.సి.లు మన రాష్ట్రములో ఉన్నవి. మనకు వచ్చే వాటాలో తేడా చూపెట్టవలసిన అవసరం లేదు. గత కేంద్ర ప్రభుత్వం అటువంటి తేడాలు చూపెట్టింది. దానివల్ల మనకు రావలసిన వాటాలో తగ్గుదల కన్పించింది దానిని పరిశీలనలోకి తీసుకోవాలి. తరువాత సెంట్రల్ అసిస్టెన్స్, డ్యూటీస్, వరదలు వచ్చినప్పుడు క్రిమేజా తగ్గుతూ వచ్చింది. ఇతర స్టేట్లుకు యిచ్చినటు వంటి సెంట్రల్ అసిస్టెన్స్ ప్రపోర్షనేట్‌గా మనకు రాలేదు. దానిని కూడ పరిశీలన చేయాలి. నేను చివరగా చెప్పేదేమిటంటే, గత ప్రభుత్వము మా విధానం మార్చుకుందని సంక్షేమ ధ్యేయమని చెప్పింది. మీది ఏ విధానమో చెప్పలేదు. గతములో మీరు వారికి వ్యాండోవరు చేసిన సందర్భములో కూడ సాధకబాధకాలు ఉన్నవి. అంత అప్పులు లేవని రోశయ్యగారు అన్నారు. కాని ఏదో కొంతవుంది. అంత ఆహ్లాదకరంగా లేదు.

దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి (శ్రీ యం. రవీంద్రనాథ చౌదరి):– ఆ స్నేహం ఎక్కడ పోతుంది?

శ్రీ పి. నాగేశ్వరరావు:– విధానాలకు సంబంధించి స్నేహముపేరుతో మేము రాజీపడము.

శ్రీ కె. రోశయ్య:– తమ్ముడు తన వాడ్నైనా ధర్మం చెప్పాలనే సూత్రాన్ని నేర్చుకోవాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– విధానాలలో మేము ఎవరితో రాజీ పడలేదు. గతములో చెప్పాము. ఇప్పుడు చెబుతున్నాము. మీమీద చెప్పాము. వారిమీద చెప్పాము. అంతమాత్రము చేత స్నేహానికి భంగం రావలసిన అవసరం లేదు, సభలో బాగానే వుంటాము, బయట ఏమైనా – ఇప్పుడు మీరు శ్వేతపత్రము ద్వారా చెబుతున్నారు. నేను విజ్ఞప్తి చేసేది, ఈ రెవిన్యూ లోటును భర్తీ చేయడానికి, మిగులునుతేవడానికి ఏమి పథకాలు మీరు చేపడుతున్నారు? ఏ విధంగా తీసుకువస్తారు, యీరాష్ట్రాన్ని ఎట్లా నడుపుతారనేది స్పష్టంగా చెబితే మంచిది. అట్లాగే నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచరు అదనంగా ఉంది. ఓవర్‌ల్యాప్ అయింది. అది ఏ రాష్ట్రానికి కూడ మంచిది కాదు. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండించర్ గురించి ఏమి చేయబోతున్నారో, వేస్ అండ్ మీన్స్ చెబితే బాగుంటుంది. అట్లాగే అడ్‌హాక్ ఎలోకేషన్సు బడ్జెటు మండి బయటకు దాటి చేసేది, ఏ ప్రభుత్వము చేసినా మంచిది కాదు. అయితే స్కెంక్షన్స్, డ్యూటీ వచ్చినప్పుడు తప్పదు. అడ్‌హాక్ అరేంజ్‌మెంట్స్‌తో పథకాలు నిర్వహణం చేసేది సర్వేన పద్ధతి కాదు. ఏదైనా బడ్జెటు ఎలోకేషన్సును దృష్టిలో పెట్టుకొని ఉండాలి. బడ్జెటు ఎలోకేషన్సు లేకుండా జనరంజకమైన పథకాలను ప్రకటించడం మంచిది కాదు మా డైరీ మీద చెన్నారెడ్డిగారి ఫోటో వేశారు. ఈ మధ్యన మానీ వేశారు. మీరుకూడ అదే పద్ధతిలో పోతున్నారు. వారి ఎడ్వర్టయిజ్‌మెంట్సు యిస్తున్నారు. అది తగ్గించుకుంటే మంచిదని మా అభిప్రాయము. అట్లాగే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఎలోకేషన్సు ఇవ్వడములో ప్రాధాన్యత ఇవ్వండి. ఇరిగేషనుకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నారు. తప్పకుండా ఇవ్వాలి. రాష్ట్ర పురోభివృద్ధికి ఇరిగేషనుకు పవరుకు అదనంగా కేటాయింపులు జరగాలి. ముఖ్యంగా విద్యుచ్ఛక్తి కొరకు హెడల్ ప్రాజక్టుల మీద ఆధారపడకూడదు.

వర్షాల సంగతి, నమ్మకం ఉంటే భగవంతుడు లేకపోతే లేదు. మన చేతిలో చేదని చెప్పడమే పరిస్థితి వుంటుంది. అపారమైనటువంటి బొగ్గు నిలవలు వున్నాయి కొన్ని రాష్ట్రాలలో బొగ్గు ఉత్పత్తి కావడానికి అవకాశము ఉంది. కరీంనగరము, ఖమ్మంలలో దాదాపు అవకాశం ఉంది. థర్మల్ యూనిట్స్‌ను ఓపెన్ చేయడంద్వారా కరెంటు ఉత్పత్తికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఇండస్ట్రియల్ గ్రోత్‌కు ప్రయత్నం చేయాలి. ఎక్కువ ఇండస్ట్రీస్ వస్తే ఎక్కువ ఉద్యోగాలు వస్తాయి. ఉత్పత్తులు పెరగాలి. ప్రజలు కొనుగోలు శక్తి పెరగాలి. అది జరగాలంటే మేము చెప్పే పథకాల ద్వారా జరగాలి. గ్రామీణ ప్రజలకు పెట్టో కుంటో ఉండాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. కనీసం మినిమం వేజెస్ ఇవ్వాలి, కూలీ రాలేని పరిస్థితి ఉంది. పోతే గత ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పెళ్లి [illegible] అన్నింటిని ప్రక్కన పెట్టి వీధంగా గాకుండా మే షుడ్ కంటిన్యూ రేషనల్ థింకింగ్‌తో చూడండి, పరిశీలన చేయండి. రెండురూపాయలకు కిలో బియ్యము, హాకింగ్ పోగ్రాం, స్నాబ్ సిస్టం, ధోవతులు ఇచ్చే స్కీం, బ్యాంకువడ్డీ రాయితీలు, పిల్లలు ఇచ్చేలాంటి వెల్ఫేరు మెజర్సులో మీరుకూడ పోటీపడి రాష్ట్ర వనరులను పెంచడము ద్వారా అభివృద్ధిని సాధించడానికి ప్రయత్నం చేయండి. ప్రజలు మీకు అధికారము ఇచ్చారు మీ ప్రయారిటీస్ ఏమిటి అనేవి నిర్ణయముచేసి ఎలోకేషన్సు యివ్వండి ఆ పథకాలను కొనసాగించడానికి ప్రయత్నం చేస్తూ, తద్వారా మంచి పేరు తెచ్చుకోండి. ఇటు అటు అంటే ప్రజలనుంచి తిట్లు దీవెనలు వస్తాయి. రోశయ్యగారు రెవిన్యూ సర్‌ప్లస్‌లో మంచిని మంచిగా తీసుకొని, చెడువుంటే చెడును వదలి వేయాలని స్నేహపూర్వకంగా అపీలు చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:– సభ్యులకు అభ్యంతరం లేకపోతే సభను గంటసేపు ఎక్స్‌టెండు చేస్తున్నాను.

శ్రీ పి.శ్రీరామమూర్తి (ఆముదాలవలస):– అధ్యక్షా, మొన్నటి ఎన్నికలలో ప్రజలు 1.40
కాంగ్రెస్‌ప్రభుత్వంపై కొండంతఆశతో వారితాలూకు కోర్కెలను నెరవేరుస్తారని, గత ప్ర-
భుత్వంలో ఉన్నటువంటి లోపాలను సరిదిద్ది వారి కార్యక్రమాలలో పాల్గొంటారనే ఆశతో
ఓటుచేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థికపరిస్థితినిబట్టి రాష్ట్రప్రజలకు
ఎంతవరకు ఈప్రభుత్వం చేయగలదు అనేది ఈసభద్వారా తెలియజేయడం అవసరమని ఈ
శ్వేతపత్రం పెట్టినాన్నమినిస్టరుగారు సభకు సమర్పించడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వంలో
ఆర్థిక వనరులు అధికంగా పెరిగినా అది ఏ రూపేణా ఖర్చు అయిందనేది ఒకసారి ఆలోచన
చేస్తే అది ఎంతవరకు దుర్వినియోగం జరిగిందో మనకు తెలుస్తుంది. సంక్షేమ కార్య
క్రమం పేరు పెట్టి రెండు రూపాయలకు కిలోబియ్యం ప్రజలకు మేము అందజేస్తామని
అన్నారు. కాని 2 రూపాయలు కిలో బియ్యం మీరు 10 రోజులకు ఇస్తున్నారు. మిగిలిన
20 రోజులు కిలో బియ్యం ఎంతకు కొంటున్నారనేది మీరు ఎప్పుడైనా ఆలోచించారా అని
ఆనాటి మంత్రులను అడుగుతున్నాను. మిల్లర్లుతో లాలూచీపడి ఇతర రాష్ట్రాలకు బియ్యం
పంపుకొనుటకు పర్మిట్లు ఇచ్చి వారితో చేతులు కలిపి కిలో నాలుగు రూపాయలకు
అమ్ముకున్నా ఇబ్బంది లేదనుకున్నారు. కిలో 4 రూపాయలకు అమ్ముకున్నా ఆ మిల్లరు
పైన కాని వర్తకునిపైన కాని కంట్రోలు లేదు. నీవు కిలోబియ్యం రు. 2 లకు మాకు

ఇచ్చివేయి, నీవు ఏ ధరకు అయినా బ్రెట అమ్ముకో, మాకు సంబంధం లేదని అంటే ఎలాగ? ఆ కార్మికుడికి రెండు రూపాయలు చొప్పున 10రోజులు ఇచ్చి బ్రెట 20 రోజులకు కొనిపిస్తూ ఉంటే ఎంతవరకు సబ్సిడీ ఇచ్చి ఆయనను మీరు పోషించారో ఆలోచించండి.

(ఇంటర్ప్షన్స్)

కిలో రు. 2 ల బియ్యం ట్రాన్స్పోర్టుకు సంవత్సరానికి రు. 100 కోట్లు ఖర్చు అయింది. మిల్లరు దగ్గరనుంచి ప్రొక్యూర్మెంట్ చేసి జిల్లా హెడ్క్వార్టర్సులో ఉన్న గొడౌన్సుకు చేరవేసి మళ్ళీ మండలాలకు పంపించి; మండలాలనుంచి గ్రామాలలో ఉన్న డీలర్సుకు పంపించడానికి సంవత్సరానికి ట్రాన్స్పోర్టుకు 100 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. ఇది ఎక్కడ పెడతారు? చివరకు ఇంట్లోనే పెట్టారు. ఆ రకంగా దుర్వినియోగం జరిగింది. ఈ విధంగా దుర్వినియోగం చేసి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసారు. హౌసింగు కాలనీస్ కట్టారు. ప్రజా సంక్షేమంకోసం మా ప్రభుత్వం ప్రజలకు ఇళ్ళు కట్టిస్తుందని వాగ్దానం చేసిందని తెలుగుదేశం పార్టీవారు అన్నారు. ఈ సభలో అధ్యక్షులవారు అనుమతిస్తే, లెజిస్లేటివ్ ఎఫెయిర్సు మినిస్టరుగారు అనుమతిస్తే దీనిపైన ఒక హౌసు కమిటీ వేయండి. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఎన్నోసార్లు అన్నారు. 6 కోట్ల ఆంధ్రులు నా ప్రజలనీ. ఆయన కోర్టుకు వెళ్లవలసి వస్తే నాది కాదు. అది 6 కోట్ల ఆంధ్రులదని అన్నారు.

(ఇంటర్ప్షన్స్)

హౌసింగు స్కాగ్రా జరిగింది. ఇది పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోఉండేది. అధ్యక్షా, తమరు ఈ హౌసులో ఉన్నారు. నేను కూడా 10 సంవత్సరాలు ఉన్నాను. తెలుగుదేశం వారికన్నా నాకు 3 సంవత్సరాలు ఎక్కువ ఎక్స్పీరియన్సు ఉంది. శ్రీమతి ఇందిరాగాంధీగారి పాలసీల ప్రకారం ఉన్నటువంటి బీదవారందరినీ మనం సర్వేచేసి అధికారులద్వారా పట్టాలు ఇచ్చి వారిచేత ఇళ్ళు కట్టించాలి. ఆ విధానం ఇదివరకు డాక్టరు వెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత శాసనసభ్యుల కోటా పెట్టి గ్రామంలో 50 మంది బీదవారుంటే తెలుగుదేశం పార్టీవారికి 15 మందికి ఇళ్ళు కట్టించడం జరిగింది. కాంగ్రెస్, కమ్యూనిస్టులకు ఇళ్ళు లేకుండా చేసిన సంఘటనలు ఉన్నాయి, కాదని చెబుతారా? ఈ రకంగా దుర్వినియోగం చేసి ప్రజలను రెచ్చగొట్టి మీరు అవినీతిపరులు అయ్యారా లేదా అని అడుగుతున్నాను.

(ఇంటర్ప్షన్స్)

బ్యాక్వర్డ్ రీజియన్సు డెవలప్మెంటు అన్నారు. గత ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు గారు శ్రీకాకుళం జిల్లా రెండుసార్లు వచ్చారు. అక్కడ వంశధార ప్రాజక్టు ఉంది. దానికి లింక్ కెనాల్ త్రవ్వించారు. రు. 50 లక్షలు ఖర్చుపెట్టి బ్యాన్ ఇంపోజ్ చేసారు. ఈవేళ 40 వేల ఎకరాలకు నీరు లేకుండా చేయడంవల్ల పంటలు పోయిన పరిస్థితి కలిగింది. అగ్రికల్చర్ డెవలప్మెంటుకు మీరు చూపించారు. ఇదివరకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉన్నప్పుడు బస్కు కిలో మీటరుకు ఒకపైసా పెంచితే కమ్యూనిస్టులు కాని ప్రతిపక్షాలవారు కాని హార్తాల్ జరిపి బస్కు అడ్డంగా నిలబడిపోయేవారు. కాని ఈ వేళ

రూపాయికి రూపాయి పెంచితే ప్రతిపక్షాలలో ఉన్నటువంటి మిత్రులు కొన్ని పథకాలు బస్ ఛార్జీలు ఎంతవరకు పెంచారు? ఈ డబ్బు అంతా ఏమి అయిందో ఎంత దోపిడీ అయింది? ఇందాకా శ్రీ మొసూరారెడ్డిగారు చెప్పారు· గ్రామీణ క్రాంతి పథకం మేటర్ దానికి ఒక కాంట్రాక్టరు లేడు, బిండరున్ లేవు· తెలుగుదేశం కార్యకర్తకు పని ఇచ్చి వేయడం, ఎమ్·ఆర్·ఓ· బిల్లు వేయడం, ఆ చెక్ తీసుకొనిపోవడం జరిగింది ఎక్కడైనా ఇరిగేషను పనులు జరిగాయా? మీకు మేము గ్రాంటును ఇచ్చామని చెప్పారు కాని గ్రామాలలో మంచినీటి సౌకర్యం కాని వ్యవసాయదారులకు నీటిసష్లయి కాని చేసారా అని అడుగుతున్నాను· ఇటువంటి పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వంమీద విశ్వాసంతో ఓటు వేసారు· ఈ విషయాలన్నీ ప్రజలకు చెప్పే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది అందుచేత ఇప్పుడు అది మా ప్రభుత్వం చేసిందని మనవిచేస్తున్నాను· ఎలక్ట్రిఫికేషనులో – 5 లక్షల మోటార్లకు కనెక్షన్లు ఇచ్చారు· వాటికి రోజుకు 6 గంటలు అయినా మీరు కరంటు ఇచ్చారా? ఊరికే కనెక్షన్లు ఇవ్వడం కాదు, కనెక్షన్లు ఇచ్చి మీరు కరంటు ఇవ్వాలి కరంటు ఇచ్చినటువంటి గంటలు ఎన్ని? మీరు వసూలు చేసిన రెవిన్యూ ఎంత? ఈ రకంగా ఈ పేరిట, ఆ పేరిట దుర్వినియోగం చేసారు· ప్రజల డబ్బును వృధా చేసారు· పీపుల్ ఆఫీసర్లును తీసివేశారు· వారు కోర్టుకు వెళ్ళారు· మీరు పీపుల్ అసిస్టెంట్లును వేసారు దానికి ఎంత ఖర్చు అయింది? ఉద్యోగుల రిటైర్‌మెంటు వయసును 58 సంవత్సరాలనుంచి 55 సంవత్సరాలు చేశారు· వారు కోర్టులకు పోయారు· మీరు ప్రావిడెంట్ ఫండ తీసుకున్నారు· వారిని ఇళ్ళలో కూర్చోబెట్టి ఎన్నో కోట్ల రూపాయలు బీతాల క్రింద ఇచ్చారు· మరల 55 నుంచి 58 సంవత్సరాలు చేశారు· మీరు ఈ రకంగా దుర్వినియోగం చేసారే, ఇది ప్రజల సొత్తు కాదా, ఇది మీరు చేసిన అవివేకం పనులు కావా? మీరు సంక్షేమ కార్యక్రమాలుచేసి ప్రజల మెప్పు పొందితే ఈ 7 సంవత్సరాలలో ఇంత దౌర్భాగ్యానికి దిగజారి పోయేది కాదు కదా; ప్రజలు మీముఖాలను తిరస్కరించి ఉండేవారు కాదు· ఇంకో రెండు సంవత్సరాలలో మీ పార్టీలో ఎంతమంది ఉంటారో, ఎంతమంది పోతారో మీకు తెలియదు·

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

1986వ సంవత్సరంలో లాండు రెవిన్యూ నూటికి నూరు శాతం పెంచారు· కాని పంటలమీద రైతాంగానికి ఎంత వస్తుందో తెలియని పరిస్థితి ఉంది· అది ముఖ్యమంత్రిగారు పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు·

1982–83 సంవత్సరంలో మనకు రుణాలు రు· 2,078 కోట్ల 16 లక్షలు ఉండే వడ్డీ రు· 112 కోట్ల 16 లక్షలు ఉండేది· 1989–90వ సంవత్సరానికి వచ్చేసరికి అది రు· 5,220 కోట్ల 68 లక్షలకు పెరిగి వడ్డీ రు· 455 కోట్ల 18 లక్షలు అయింది· ఈ రకంగా రెవిన్యూ పెంచి వడ్డీలు చెల్లించవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను·

ఈనాడు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలో 28 లక్షలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకొని ఉన్నారు· గత ప్రభుత్వం ఉపాధి కార్యక్రమాలు వేంట్లాడినని చెప్పినా

నిరుద్యోగ సమస్య ప్రతి సంవత్సరం పెరిగింది కాని వారి ప్రభుత్వ హయాములో ఎటువంటి ఉపాధి కల్పనా కార్యక్రమాలు జరగలేదు ఈ వాస్తవాలను మనం ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ శ్వేతపత్రం ఇప్పుడున్న పరిస్థితిని తెలియజేస్తూ, దీనికి కారణాలేమిటో తెలియజేస్తూ, ముందు దీనిని ఎట్లాగ మారుస్తారో, ఏమి చేయగలుగుతారో తెలియజేస్తూ ఒక రెఫ్యూగా ఉంటుందని మేము అనుకున్నాము· కాని ఇది అర్థ సత్యాలతో ఉన్నది· అక్కరలేనివి తోసివేసి, కొన్నింటిని జాతీయస్థాయితో పోల్చి, కొన్నింటిని రాష్ట్రీస్థాయివరకే పెట్టి, ఎక్కడ ఏది అవసరమైతే ఆ రూపంలో పెట్టడమనేది మన ఆర్థికశాఖామాత్యుల అంకెల గారడీపత్రంగా కనిపిస్తున్నది· ఇది వాస్తవంగా శ్వేత పత్రంగా కనిపించడం లేదని మనవిచేస్తున్నాను· ఈ రాష్ట్రంలో మన నికర ఉత్పత్తి తగ్గిందని చెప్పారు· అప్పటినుంచి మీరు ఉన్నారు అధ్యక్షా, ప్రతి బడ్జెటు సందర్భంలో ఇక్కడ మేము మాట్లాడినప్పుడు మన నికర ఉత్పత్తి తగ్గుతున్నది, మనకు కేంద్రంఇచ్చే సహాయం తగ్గుతున్నది, మన ప్లాన్ ఎలోకేషను తగ్గుతున్నది అని చెబుతూ వస్తున్నాము· కేంద్రంనుంచి వచ్చే ప్లాన్ అసిస్టెన్సు తగ్గుతున్నది, నికర ఉత్పత్తి తగ్గుతున్నదని వెప్పాము· ఇది కొత్తగా వచ్చిందని చెప్పారు· మీరు ఇచ్చిన లెక్క నేను ఇప్పుడు చెబుతున్నాను· 1966–69లో మీరే పాలించారు· కేంద్రంలో 4·5 నికర ఉత్పత్తి ఉంటే మన రాష్ట్రంలో 1·8 ఉంది ఆరోజున కూడా· దానికి కారణం ఏమిటి అంటారు? ఎప్పుడైనా ఈ రాష్ట్రం నిలకడగా ఉందేమో చూడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

మీరిచ్చిన అంకెలలోనే ఎప్పుడూ నికరంగా లేదు· 1961–66లో జాతీయ ఉత్పత్తి 3 ఉంటే 2·5 మనది ఉంది· 1966–69లో జాతీయ ఉత్పత్తి 4·5 అయితే మనది 1·8 ఉంది· ఇపుడువారిచ్చిన లెక్కలలో, అట్లాగే 1969–74లో మాత్రమే మనది ఎక్కువగా ఉన్నట్లు చూపించినారు· అతర్వాత ప్రతిసందర్భంలో ఎగుడుదిగుడు ఉన్నది· దీనికి ప్రధాన కారణం ఏమిటన్నది పరిశీలిస్తే అర్థం అవుతుంది· మన స్టేటు ఇప్పటికీ, మీరు 35 సంవత్సరములు పరిపాలించిన తర్వాతకూడా కేవలం వ్యవసాయ రాష్ట్రంగా మిగిలిఉన్న విషయం అవాస్తవమా? 50 పర్సంటుకు పైగా యీ రాష్ట్ర నికర ఆదాయం వ్యవసాయం మీద వస్తున్న మాట యదార్థమా? కాదా? వ్యవసాయం ఒడుదుడుక్కుల పాలైనప్పుడల్లా దీని నికరాదాయం నికర ఉత్పత్తి దెబ్బతిన్న విషయం నీజమా? కాదా? చెప్పండి· మీరు ఏదోవిధంగా దీనిని అంకెల గారడీగా చూపడమే కాదు· ఈ లెక్కలు ఇదివరకు అధికార డాక్యుమెంటులో ఈ రెండూ ఇచ్చినవే అని చెప్పినారు· అది వాస్తవమా? జాతీయ స్థాయితో పోల్చుకుని చూసినవి కొన్ని, పోల్చుకుండాచూసినవి కొన్ని ఉన్నాయి· ఈ తలసరి విషయం యీ శ్వేతపత్రంలో చెప్పినారు· కొన్నిటిని మొత్తం రాష్ట్రాలతో లెక్కకట్టి చూపించినారు· కొన్నిటిని పెద్ద 15 రాష్ట్రాలతో లెక్కకట్టి చూపించినారు· అక్కడ ఉన్న బోట ఇది, అక్కర లేనిచోట అది; ఖర్చు యేమో అది, రాంక్ ఏమో ఇది చూపిస్తారు· నేను అడుగుతున్నాను· అన్నీ కలిపి లెక్క చేసి చూడండి· మనము ఏ రేంక్‌లో ఉన్నామో చూడండి· రాంకింగ్ కనుక మీరు చూస్తే 7వ ప్లాన్ వాల్యూమ్ పేజీ 21, 22లోచూడండి· తలసరి ప్రణాళిక ఖర్చులో ఎ·పి· రాంక్ 1వ ప్లాన్‌లో 9వ రాంక్‌లో ఉందని చెప్పినారు· తర్వాత యీ మొత్తం అన్నిటితో కలిపి చూస్తే

రెండవ ప్లాన్‌లో 13వ స్థాయికి పడిపోయింది. అట్లాగే 1961-80లో 15కి పోయింది 1980-85, 6వ ప్లాన్‌కు వచ్చేప్పటికి 16వ రాంక్‌కు పోయినాము. ఆ తర్వాత మొత్తం ఏవరేజ్ చేసి చూస్తే, ఇది తలసరి ప్రణాళిక మొత్తం కలిపి చూస్తే 10వ స్థాయికి వచ్చినాము. 7వ ప్రణాళికలో ఇది దిగజారిపోవడం కనపడుతోంది. ఇది ఎప్పటికీ నానాటికీ తీసికట్టు నాగంబొట్లు అన్నట్లు ఉంది. 35 సంవత్సరాల పరివాలన కాలంలో మీకు ఒక మాట చెప్పాలి. మీరు కేంద్రాన్ని పిలుస్తున్న పెత్తనం సంగతి మరచిపోకూడదు కేంద్రం చేసేది ప్రతీది మనమీద రిఫ్లక్ట్ అవుతుందనే సంగతి మరచిపోవద్దు వారు పన్నులు పెంచితే ఈ ప్రభుత్వం మీద ఆ భారం పడుతుంది. ఆ తర్వాత వారు అనుసరించిన పద్ధతులు ఏమిటి? ఈ తెలుగుదేశం. ప్రభుత్వం వచ్చిన తర్వాత అసలు ఈ రాష్ట్రానికి ప్రణాళిక కేటాయింపు వివక్షక్రమంగా ఎక్కువ అయింది అన్నది యీ లెక్కలు చూపిస్తున్నాయి. మీరిచ్చిన లెక్కలలోనే ఉన్నాయి. ఆ లెక్కల సూచిక ప్రకారం అది 23 నుంచి 18కి దిగజారి పోయింది. అంతేకాదు ఖర్చులు పెరగడానికి కారణం కేంద్రప్రభుత్వమే. అడ్మినిస్ట్రేషన్ ప్రాసెస్ యేదైతే ఉందో, ఇనుము, బొగ్గు అట్లాగే సిమెంటు యిటువంటివి అన్నీ ఇష్టానుసారం కేంద్రం పెంచి డబ్బు సంపాదించుకుని రాష్ట్రాలకు వాటా లేకుండా చేస్తే రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం పడిందా? లేదా పడితే ఎంత భారం పడింది అన్నది చూడాలి. అట్లాగే యీ శ్వేతపత్రంలో కేంద్రప్రభుత్వం చూపించిన వివక్షత యెక్కడయినా చూపించినారా? అసలు కేంద్రం మీది, మీరే పరిపాలించినారనేది మరచిపోకూడదు. కేంద్రం చేసిన పనులు వల్లనే యీ రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఇట్లా దెబ్బతిన్నది అని చెప్పవలసి ఉంది. ఇతర ఉత్పత్తి జాతీయ తలసరి ఉత్పత్తికన్నా ఎప్పుడూ మనది తక్కువగానే ఉంది. దీనికి ప్రధాన కారణం ఏమిటని అంటారా? దీనికి ప్రధాన కారణం మన తలసరి ప్రణాళికా ఖర్చు జాతీయ ప్రణాళికా ఖర్చు కన్నా ఎప్పుడూ తక్కువగా ఉంటూ వచ్చింది. అందువల్ల 6వ ప్రణాళిక అంతానికి ఏ అభివృద్ధి చూసుకున్నా మనము ఎప్పుడూ వెనుకబడే ఉన్నామనేది 7వ ప్రణాళిక డాక్యుమెంటులో ఏమి వ్యాఖ్యారో చూడండి. ఆ ప్రణాళికను నిర్మాయించింది మీరే కదా. మీరు ఏమి చెప్పకపోతే ఎట్లా? ఇప్పుడు కేవలం తలసరి ఆహారధాన్యాల లభ్యత మన దేశం జాతీయస్థాయిలో లెక్క తీసుకుంటే 1961లో 468 గ్రాములు తలసరి రేటుకు పెరిగింది. 1983లో 468 నుంచి 436కు అట్లాగే 468 నుంచి 411కి పెరిగింది మన తలసరి. ఆహారధాన్యాల లభ్యత ఇటువంటి స్థితిలో మనము అభివృద్ధి చేసి, మొత్తం దేశంలో లేనిది ఇక్కడ లేదని అంటే ఇక్కడ ఎట్లా వస్తుంది? దేశంలో మన రాష్ట్రం భాగం అన్నది గుర్తించాలి. ఈ కాలంలో పేదప్రజలు మరింత పేద ప్రజలు అయ్యారు. కేంద్రం అనుసరిస్తున్న విధానం వల్లనే యీ గ్రామీణ నిరుద్యోగం, పట్టణ నిరుద్యోగం పెరిగింది. మీ నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానం ఏదైతే ప్రవేశపెట్టినారో దానివల్ల ఈ నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. దాదాపు 1 లక్ష 74 వేలు బిల్లర పరిశ్రమలు మూత పడినాయి. మొత్తం భారతదేశంలో మన ఒక రాష్ట్రానికి సంబంధించి తీసుకుంటే 13004 పరిశ్రమలు మూతపడినాయి. ఈ రాష్ట్రంలో భూసంస్కరణలు ప్రవేశపెట్టినామన్నారు. ఆ విధంగా ప్రవేశపెట్టి భూమి కేంద్రీకరణ యెంత దక్కిందని అడుగుతున్నాను. ఇప్పటికీ పరిస్థితి అట్లాగే ఉంది. మేము మొదటినుంచి పోరాడుతూనే ఉన్నాము. ఈ భూసంస్కరణలు తీసుకు వస్తేతప్ప ఈ దేశంలోప్రధానంగా ఆంధ్రదేశంలో ఇంకొకవిధంగా ఈదేశ ఆర్థిక విధానం

బాగుపడదని చెప్పినాము. ఇక్కడ ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. ఇక్కడ వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించడం, భూ సమస్యను పరిష్కరించి వారికి భూమి దొరికేటట్లు చేయడం తప్ప ఇంకొకవిధంగా తలసరి ఆదాయం పెరగదని ఎప్పటి కప్పుడు చెబుతూనే ఉన్నాము, అయితే అధ్యక్షా, ఇపుడు ఆల్ ఇండియా నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. ఆ విధంగా ఈ ప్రభుత్వం వారు ఇచ్చిన స్టేటుమెంటులోనే చూపారు. జాతీయ నిరుద్యోగులలో 35 మిలియన్స్ వరకు నిరుద్యోగులుగా ఉన్నట్లు ఇక్కడ చూపబడింది. అక్కడ పెరిగింది. మీరు అక్కడ నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని పోల్చి చూసుకుంటున్నారు. కాని పెర్సంటేజ్ విషయంలో పెరిగినదానిని పోల్చి చూసి నిష్పాక్షికంగా చెబితే బాగుండేది. అది చేయలేదు. ప్రతి నలుగురిలో ఒకరు పనిచేయగలిగిన వారు కూడా నిరుద్యోగులుగా ఉన్నారు. ఇపుడు యీ టి.డి.పి. వారు తప్పు చేశారుకాబట్టి ఇటువైపు వచ్చి కూర్చున్నారు. అక్కడ కాంగ్రెస్‌వారు తప్పుచేసారు కాబట్టి ప్రతిపక్షంలో కూర్చున్నారు. అట్లాగని అధికారంలోకి వచ్చినవారు అక్కడా యిక్కడా కూడా చంకలు చరచనక్కరలేదు. అందరూ కూడా తప్పులు చేసిన వారేనని గ్రహించాలి. ఆ విధంగా అందరూ రెవ్యూ చేసుకుంటే వారికే ఉపయోగపడుతుంది. ఇపుడు ఒకరిమీద ఒకరు లెక్కలు చూపించుకుంటూ ఒకరినొకరు నిందించుకుంటూ పోతే ఏమీ లాభంలేదు. తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో కూడా కొంత రాబడిని పెంచారు. అంతకంటే కూడా ఖర్చులు కూడా పెంచారని అన్నారు. నిజమే ఖర్చు పెరిగింది. ఇట్లాగ ఖర్చులు పెరగడానికి కేంద్రప్రభుత్వంవారు అవలంభిస్తున్న విధానాలే కారణం. అందువల్లనే ఖర్చులు రాష్ట్రప్రభుత్వానికి పెరిగినాయి. కొన్ని పన్నులు కేంద్రప్రభుత్వంవారు పెంచడంవల్ల కూడా రాష్ట్ర ప్రభుత్వానికి భారం పెరిగింది. అట్లాగే యిపుడు కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చి చెప్పేది ఏమిటంటే మేము అధికారంలోనుండి దిగినపుడు సర్‌ప్లస్ బడ్జటుగా ఉండేది ఇపుడు దానిని లోటు బడ్జటు చేసి యీ టి.డి.పి. ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వానికి అందించింది అంటున్నారు. అసలు యీ సర్‌ప్లస్, డెఫిసిట్‌లు కేంద్రప్రభుత్వం వారితో పోల్చి చూసుకుంటే బాగుండేది. కేంద్ర ప్రభుత్వంతో ప్రతీదీ పోల్చి చూసినపుడు ఇది ఎందుకు పోల్చి చూపలేదో తెలియడం లేదు. కేంద్రంలోనూ లోటు ఉంది. రాష్ట్రంలోనూ లోటు ఉంది. ఇపుడు మీరు వచ్చిన తరువాత కూడా యీ లోటును భర్తీ చేయగలరా? అక్కడ యివ్వాళ 11 వేల కోట్ల రూపాయలు లోటు ఎందుకు బడ్జటులో వస్తున్నది. అందులో భాగమే కదా యిక్కడ లోటు బడ్జటు. ఇట్లాగ ఏ పరిస్థితులలోనూ కూడా ఇక్కడ సక్రమంగా వ్యవహారాలు జరగడంలేదు. ఇపుడు టి.డి.పి. ప్రభుత్వం అప్పు చాలా చేసారు అంటున్నారు. రాష్ట్రంలో 5000 కోట్ల రూపాయలవరకూ అప్పు పెరిగింది. కాని కేంద్రంలోకూడా 2,75,000 కోట్ల రూపాయలు అప్పు పెరిగింది. అందువల్ల కేంద్ర ప్రభుత్వంలో ఏదో తక్కువ లోటు చూపించినట్లు మొన్నటిదాకా అక్కడ మీరు పరిపాలించారు కాబట్టి దానిని తగ్గించగలిగారా? కాబట్టి ఎదుటివారిని వేలెత్తి చూపేటప్పుడు తమ సంగతి ఏమిటో కూడా చూసుకుంటే మంచిది. ఇపుడు ప్రభుత్వంవారు అన్నీ తప్పుడు లెక్కలు చూపిస్తున్నారు. ఆ విధంగా ఈ శాసన సభను తప్పుదు మార్గం పట్టిస్తున్నారు. కాబట్టి యీ కాంగ్రెస్ ప్రభుత్వం వారు కూడా రానున్న కాలంలో ఏమి చేయబోతున్నారనేది ఒక విధానం ప్రకటన చేయాలి. ఈ ప్రభుత్వం కొత్తగా వచ్చి భూసంస్కరణలు సక్రమంగా అమలుపరిచి భూమిని పంపిణీ చేస్తారా?

వ్యవసాయ కార్మికులకుగాను పిత్తనాలు, చేనేతవారికి తలసరి ఆదాయం వచ్చేలా చూడడం గీత వారికి వారి చెట్లను వేలం వేయకుండా వారే గీసుకునేటట్లు చేయడం వంటి శ్వేతా దాయకమైన పనులు మీరు చేయబోతున్నారా? లేక ఏమీ చేయబోతున్నారు. ఇప్పుడు యీ వరదలవల్ల ప్రకృతివైపరీత్యాలవల్ల అప్పుల పాలైన రైతులకు వారు తీసుకున్న అప్పులు విషయంలో రద్దు చేయమంటే రామారావుగారు కూడా ఏమీ చేయలేదని మీరు వారిని విమర్శించినపుడు, మీరు యీ రైతులకు ఏమి చేయబోతున్నారనేది చెప్పారా? ఇంత బాధ్యతా రహితంగా ప్రభుత్వం ఉండడం ఇతరులమీద వారి తప్పులను నెట్టడం భావ్యంగా లేదని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఒక వైట్ పేపరు పబ్లిష్ చేసినది. దానికి కేంద్రమే అపోజిషన్‌లో వైట్ పేపరు ఏమైనా పబ్లిష్ చేసారా? ఏమైనా బ్లూ పేపర్ పబ్లిష్ చేస్తారా? ఆ విసయంలో ఇప్పుడు నీడ్ ఆఫ్ ది అవర్. ఇపుడు యిక్కడ ప్రభుత్వము ఏమి చేస్తున్నది. అవన్నీ కూడా ప్రభుత్వం చెప్పాలి. అసలు యీ గవర్నమెంటు ఏమి చేయదలచుకున్నారు? ఇతడు మెడికల్ ఫీల్డ్‌లో ఒక డిసీజ్ ఉంది. అదే సెక్స్ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్. అదేవిధంగా పి.టి.డి. అనే డిసీజ్ ఎడ్మినిస్ట్రేషన్‌లోకూడా ఉంది. అంటే అది ఎడ్మినిస్ట్రేషన్ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్. అట్లాగే 34,000 ఫారిన్ ఎక్స్చేంజ్ రిజర్వులు ఉంటే, 1983లో కాంగ్రెస్ పడిపోయి తెలుగుదేశం వచ్చే సరికి భాస్కరరావుగారు చెప్పినవిషయం ఏమిటంటే కాంగ్రెస్‌ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అప్పును రు. 290 లక్షలు, రు. 130 లక్షలు వేజెస్, 100 ఫ్రెనాన్షియల్ కమిట్‌మెంటు ఉంది. అయితే రోశయ్యగారు సుమారు 500కోట్ల రూపాయలు లోటు బడ్జట్ అప్పచెప్పి పోయినారని, తెలుగుదేశంవారు ఆ విధంగా అప్పులపాలు చేసి పోయారని అన్నారు. 185 కోట్ల డెఫిసిట్ బడ్జట్‌తప్ప మిగతా 300 కోట్ల రూపాయలకు వివరణ వారు ఎందుకు ఇవ్వలేదు. వారు ఆ వివరణ యివ్వవలసి ఉంది. ఆ 300 కోట్ల రూపాయలలో 53 రోజుల ప్రభుత్వ ఉద్యోగులకు జీతములకు సంబంధించి ఉందా? అది ఇందులో ఇన్‌క్లూడ్ అయి ఉందా? వారికి జీతము యివ్వకూడదని భావిస్తున్నారా? అధ్యక్షా, గ్యాంటు ఇన్ ఎయిడ్‌కూడా ఇందులో ఇన్‌క్లూడ్ అయి ఉందా? ఈ విషయం స్పెసిపిక్‌గా ప్రభుత్వం తరఫునుంచి మంత్రిగారు చెప్పాలి. ఈ వైట్ పేపర్ యీ బ్లాక్ బడ్జట్‌లు కూడా యిట్లాగే స్వీట్ బ్లాక్ బడ్జట్‌గా మాపించడానికి చూస్తున్నారా? రామారావుగారు చాలా తెలివిమంతులు. వారికి సోర్స్‌మ్యానెస్ ఉందని అనుకుంటాను. వారు అన్యథా భావిస్తే దానిని నేను విత్‌డ్రా చేసుకుంటాను. ఇపుడు నేషనల్ స్వీట్ డెమెస్టిక్ ప్రొడక్ట్ దానిమీద వారు ఒక టేబుల్ వన్‌లో నెట్ నేషనల్ ప్రొడక్ట్‌ను కంపేర్ చేస్తూ యిచ్చారు. అయితే వారు ఒకటి గుర్తుంచుకోవాలి. 7వ పంచవర్ష 1985-88లో యీవిధంగా మాపించడం జరిగింది. వారు 2.10 టేబుల్ 1లో కంపేరిటివ్‌గా ఇచ్చారు. అయితే వారు ఒకటి గుర్తించలేదు. ఈ 7వ ప్లాన్ మ. 1985-88 మొదటి మూడు సంవత్సరాలు మాత్రమే చాలా గ్లామర్స్‌గా మాపించడం జరిగింది. అయితే 1961-66, ప్లాన్ 1974-79 ప్లాన్‌కూడా రోయస్‌గా వున్నాయి. అంటే కాంగ్రెస్ రూల్ చేస్తున్నప్పుడు, అంటే 2.5 1961-66లో ఉంది. 2.4 1974-79లో కూడా తక్కువగా ఉంది. అంటే అది డిక్లైన్ అవుతున్నది. 3వ ప్లాన్‌నుండి ఇప్పటివరకు తగ్గుతూనే ఉంది. వారొకరిదే కాదు, తమరిది కూడా తప్పుందని నేను చెప్పడానికి వెనకాడడం లేదు.

ఎంప్లాయ్‌మెంట్ విషయంలో అనెంప్లాయ్‌మెంట్ డాటా ఒకటి ఇచ్చారు· 1981–89 సెప్టెంబరు వరకు ఇవ్వడం జరిగింది· 1981–83 వరకు కాంగ్రెస్ ప్రభుత్వముండింది· 1981లో 15 లక్షలు ల్యాప్ రిజిష్టరులో వుంటే, 1982లో 16 లక్షలు వుంది· అంటే సంవత్సరానికి లక్ష పెరిగింది· 1982–83కు 16 లక్షల నుండి 18 లక్షలకు అంటే 2 లక్షలు పెరిగాయి అన్నమాట· తరువాత తెలుగుదేశం ప్రభుత్వం రూలింగ్‌లోకి వచ్చింది· 1984లో 18 నుండి 20, 22, 23, 25· ఈ విధంగా లక్ష, రెండు లక్షల తేడాతో పెరుగుతూవుంది· దీన్నిబట్టి ట్రెండ్ ఏవిధంగా వుందంటే, కాంగ్రెస్ పరిపాలనలో కూడా ప్రతి సంవత్సరానికి లక్ష, రెండు లక్షల తేడాతోయాడ్ అవుతూనే వుంది రిజిష్టరులో· అదే విధంగా తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా పెరిగింది· ఇపుడు కూడా అదే ట్రెండ్ కొన సాగుతుందని మాకు పూర్తి విశ్వాసముంది· దీనిని గురించి ఒకరినొకరు విమర్శించు కోకుండా, సీరియస్‌గా ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను·

అగ్రికల్చర్ విషయం చాలా వివరంగా అందించడం జరిగింది· 6·5 శాతం నేషనల్ ఔట్‌పుట్ వుంటే, మనరాష్ట్రానిది 3·44 శాతం వుందని చెప్పడం జరిగింది· అయితే ఇది డ్యూ టు డ్రైవుట్ కండిషన్స్ అని ఇదొకటి తేటతెల్లంగా చెప్పడం జరిగింది· వైట్ పేపర్‌లో వైట్‌గా చెప్పింది – 3 సంవత్సరాలు సక్ససివ్ డ్రైవుట్ పీరియడ్ వున్నందుకు అది తగ్గిందని వారు చెప్పడం జరిగింది· అది సంతోషించతగ్గ విషయం· 3·4 శాతం నుండి 2·84 శాతంకు తగ్గిందేని చెప్పడం సంతోషించతగ్గ విషయం· కొన్ని ఫ్యాక్ట్స్‌ను వారుచాలా సోర్టివ్‌గా ఒప్పుకోవడం చాలా సంతోషించతగ్గ విషయం· వారు ఇంకో విషయం చెప్పారు· నాన్ ప్లాన్ మీద ఖర్చు పెరిగింది· ప్లాన్ మీద ఖర్చు తగ్గిందని చెప్పడం జరిగింది· 1982–83లో కాంగ్రెస్ ప్రభుత్వం వుంది· అపుడు కాంగ్రెస్ ప్రభుత్వపు చివరి రోజులు· 1988–89లో తెలుగుదేశం ప్రభుత్వపు చివరి రోజులు· ఈ రెండింటిని కంపేర్ చేస్తే, అప్పుడు డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ 70·53 శాతంనుంచి 74·82 శాతంకు పెరిగింది· అదే విధంగా నాన్‌డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ 25·18 శాతంనుండి 24·47 శాతంనకు తగ్గింది· అంటే మీరు ఒకసారి కంపేర్ చేస్తే ఏవిధంగా మీరు చెప్పిన ఫిగర్స్ మీకు కాంట్రడిక్టరీగా వున్నాయని మీతోమనవి చేస్తున్నాను· ప్లాన్ ఔట్‌లేలో పర్‌కాపిటా ఔట్‌లే విషయంలో మంత్రిగారు సెలవిచ్చారు· ఏమైనా 15 బిగ్ స్టేట్స్‌లలో మనది 9వ పొజిషన్‌లో వుంది· ఆ 9వ పొజిషన్‌ను తగ్గించడం జరిగిందా? కాంగ్రెస్ పరిపాలన చేసి నప్పుడు 9వ పొజిషన్‌లో వుంది· ఇపుడు కూడా 9వ పొజిషన్‌లో వుంది· అటువంటప్పుడు ప్లాన్ ఔట్‌లే తగ్గిందని చెప్పగలుగుతారా చెప్పండి? నేషనల్ పర్‌కాపిటా – ఆల్ ఇండియా పర్ కాపిటా ఔట్‌లే విషయంలో ఒకవిధంగా చెప్పారు· అది 1026 రూపాయలు వుంటే, మనది 800–900 దాటిపోలేదు· 1966లో మాత్రమే ఒకవిధంగా ఎక్కువగా కనిపించడం జరిగింది· ఒక నేషనల్ లెవెల్‌కు మించి 90 శాతం వరకు రీచ్ అయింది· తరువాత తగ్గింది· 1966 నుంచి ఇప్పటివరకు తగ్గింది గానీ, ఎప్పుడూ ఈ స్టేట్ పర్‌కాపిటా ఔట్‌లే పెరగలేదని మనవి చేస్తున్నాను· ఇవన్నీ ఆలోచన చేస్తే, కొన్ని విషయాలలో మంత్రిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది· ఇర్రిగేషన్‌కుగాని, పవర్‌కు గాని, సరియైన కేటాయింపులు జరగలేదు· అందువల్ల ఈనాడు ఈ తీవ్రమైన సంక్షోభం జరిగింది· దాన్ని మనం

ఒప్పుకుంటాము· మిగతా ఫీల్డ్స్‌లో ఇతర రంగాలున్నాయి· వాటికి సబ్‌స్టాన్షియల్ ఎమౌంట్ కేటాయించబడింది· దానిని మనము అగ్రి అవ్వాలి; పిత్ గ్రోస్· దానిని ఒప్పుకోకుండా దీనిమీద ఎస్·సి; ఎస్·టి·లకు సబ్సిడీ బియ్యం సప్లయి చేశారు దానిమీద యాడ్వర్స్‌గా కామెంట్ ఏదయితే జరుగుచున్నదో, అది మంచి పద్ధతి కాదు· ఎందుకంటే, This was the saying of Mrs. Indira Gandhi - Development with social justice, అని, డెవలప్‌మెంట్ పిత్ సోషల్ జస్టిస్ అన్నప్పుడు, రామారావుగారు ఆ లీడ్‌ను ఒకటి తీసుకొని, he has given subsidised rice and substantial allocation for S.Cs and S.Ts.మరి ఆ పద్ధతిలో వారు కూడా కేటాయింపులు చేశారు· అందులో మీ మీ మెమోరాండములో పేజి 5లో ఈ విధంగా చెప్పడం జరిగింది· "Provide adequately for certain social service and welfare sectors with special attention to backward regions and weaker sections," అంటూ, అటువంటి పరిస్థితులలో ఈ ఎలొకేషన్ ఏదయితే ఉందో వీకర్ సెక్షన్స్‌కు, తరువాత ఎస్·సి; ఎస్·టి·ల అప్‌లిఫ్ట్‌మెంట్ కొరకు అది ఎంత ప్రాపర్‌గా జరిగిందనేది మనం చెప్పుకోవచ్చు· కనుక ఈ వైట్‌పేపర్‌మీద మరీ తగాదాలకు క్విటిసిజంలోకి పోకుండా, భవిష్యత్తులో ఒక బ్లూ ప్రింట్ తయారు చేయడాన్ని ఏర్పాటు చేసుకొని, ఈ స్టేట్‌కు ఏ డైరెక్షన్, ఏవిధంగా అయితే శ్రామిక ప్రజలను ఆదుకోడానికి సరియైన ఎలాట్‌మెంట్ ఎప్పుడయితే జరుగుతుందో - అదే విధంగా రైతుల విషయంలో మిగతావారి విషయంలో కూడా సరియైన ఎలాట్‌మెంట్ చేసేటందుకు బాగా ఆలోచించి, ముందుకు పోయే దానికి ఒక బ్లూ ప్రింట్‌ను తయారుచేయమని మీతో మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్‌వాళ్ళు అధికారంలోకి వచ్చిన తరువాత, శ్వేత పత్రాన్ని జారీ చేశారు· ఈ పద్ధతి అమెరికాలో, ఫ్రాన్స్‌లో, ఇంగ్లాండ్‌లో మామూలు పద్ధతే· మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయంలో కూడా మొదటి సారిగా ఈ విధంగా జారీ చేయడం జరిగింది· శ్వేతపత్రాన్ని జారీ చేయడంలో ఉద్దేశము ఏమిటన్నది చాలా ముఖ్యమైన విషయం· చాలామంది గౌరవసభ్యులు బడ్జెటు సమావేశములో సమయాన్ని ఉపయోగించుకున్నట్లుగా, సమయాన్ని ఉపయోగించుకొని మాట్లాడుతున్నారు· నా ఉద్దేశము ఏమిటంటే, ఈ ప్రభుత్వము అధికారంలోకివచ్చిన తరువాత, ఆర్థిక పరిస్థితి రాష్ట్రములో ఎలావుంది· పరిపాలన రేపు ఏవిధంగా సాగబోతున్నది? ఈ రోజున లోటుపాట్లు ఏమి? ఈ ఆర్థిక పరిస్థితి ఏవిధంగా దిగజారిపోయిందని చెబుతున్నారో, దాన్ని ఏ విధంగా మెరుగుపరుస్తున్నారు, రాబోయే భవిష్యత్తును ఏవిధంగా ఎదుర్కోబోతున్నారు? అన్న విషయాన్ని గురించి ఇందులో ఒక మాట కూడా చెప్పలేదు· కేవలం గత ప్రభుత్వములో జరిగిన పొరపాట్లు - భారతదేశాన్ని పోల్చుకుని చూసుకుంటే, మనం అల్బుబిలికల్ ఆర్డరులో మన రాష్ట్రము మొదటి స్థానంలో వుంటే కూడా అది ఎక్కడ దిగజారిందనే మాటలు చెప్పారే గాని, నిర్మాణాత్మకంగా, ఈ రోజు రాష్ట్రము యొక్క ఆర్థిక పరిస్థితి ఇది, దీన్ని మెరుగు పరచవలసిన అవసరం వుంది· విద్యుత్ రంగంలో విద్యా రంగములో, నీటిపారుదల రంగములో ఇంత వెనుకబడి వుంది· మేము ఐదు సంవత్సరాలలో ఇంత

ముందుకు తీసుకొని పోతాము దీనికి అవసరమైన డబ్బు ఇన్ని కోట్లు కావాలి. దీనిని ఈ విధంగా తీసుకొని వస్తాము, ఈ విధంగా అభివృద్ధికి ఖర్చు చేస్తాము అనే మాట ఒకటి కూడా ఈ శ్వేత పత్రములో ఎక్కడా కన్పించలేదు. మేము గత బడ్జెటు సెషన్‌లో ఎన్నో సారులు చెప్పాము. బడ్జెటును, గ్లాన్స్‌లో వ్రాసిన మాటలనే మీరు వాడారని చెప్పాము. ఇంతకు ముందు వాడిన మాటలనే వాడారు. క్రొత్తవి ఏమీ కావు. కానీ ప్రభుత్వానికి సెకరచెప్పిన దృష్టి, ఒక పాలసీ విధానము వున్నట్లు ఈ శ్వేతపత్రములో కన్పించడం లేదని మాత్రం చెప్తున్నాను. రాష్ట్రాన్ని అభివృద్ధి పరచే బాధ్యతను ప్రజలు మీపై పెట్టిన తరువాత, ఆ బాధ్యత మీపై పడింది. ఆ బాధ్యతను స్వీకరిస్తూ, ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తారు? ఏవిధంగా పైకి తీసుకొని వస్తారు? ఆర్థికంగా రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితి ఏమిటి? వాటిని పరిశీలనచేస్తే – ఆర్థిక పరిస్థితి దిగజారిందని చెప్పడం మామూలే. మన ప్రక్క రాష్ట్రమైన ఒరిస్సా, యు.పి. బీహార్ కాంగ్రెసు పాలనతో వున్న ఆ రాష్ట్రాలలో కూడా ఇంచుమించు ఇదే పద్ధతి ఉంది. ఆ రాష్ట్రాలు కూడ బాగున్నాయని ఎక్కడా చెప్పడానికి వీలు లేదు. కాబట్టి ఫరవా లేదు అని నేను చెప్పడం లేదు. కాబట్టి మీరు ఆలోచించాలి, ఆలోచించలేదని మనవి చేస్తున్నాను. మీరు ఏ పద్ధతిలో ఆలోచించాలో ఏ పద్ధతిలో అయితే మీరు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మెరుగు పరచడానికి ప్రయత్నం చేయాలో అది ఎక్కడా ఆలోచించినట్లు ఈ శ్వేత పత్రములో నాకు మాత్రము ఎక్కడా కనబడడంలేదని నేను మనవి చేస్తున్నాను. మరి లోటు బడ్జెట్ విషయానికి వస్తే మనకు లోటు ఉంది. నిజమే, తెలుసు. మరి రేపు ఈ లోటును ఏ విధంగా పూడ్చుకోబోతున్నాము కనీసం ఆ మాట అయినా చెప్పాలికదా, అది అందరికి తెలుసు. దాపరికం కాదు. కొత్త పన్నులు ఏమీ చేయము అని మన ఆర్థిక మంత్రిగారు చెప్పారు. అంటే ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆపుతారా? వాటిని అట్లా అట్టిపెడతారా? లేక ఈ రాష్ట్రానికి ముందుకు పోయే అవకాశాన్ని కల్పిస్తారా? రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తారా లేదా? ఈ లోటును ఏ విధంగా పూడ్చుకుంటారు. పన్నులు వేయడం లేదు చాల సంతోషం. మరి ఎట్లా? మార్గం కూడ చూపించాలి కదా. అది ఏమీ లేకుండా శ్వేత పత్రము అంటే నాకు ఏమీ అర్థము కావడం లేదు. సేల్స్ టాక్సులో ఇంచుమించు ఇప్పుడు మనకు ఇంత వస్తోందో అంత లేకేజీ ఉంది. కనీసం దానిపైన అయినా గాని కొంత దృష్టిని వేసి ఆ లీకేజీని తగ్గించడానికి ఏమైనా ప్రత్యేకమైన విధానాలను రూపొందించారా? ఏమైనా వ్యవస్థను వేసుకున్నారా? ఇవి అన్నీ చాల ముఖ్యమైన విషయాలు. ఇటువంటి విషయాలను మీరు ఆలోచించనే లేదు. ఎంత సేపటికి తెలుగుదేశం వారు చేసినటువంటి పని బాగాలేదు వారు ఇట్లా చేశారు అట్లా చేశారు అని అనడము కన్పిస్తూంది. వారు బాగా చేయలేదు. కాబట్టి ఇటువైపుకి వచ్చారు నేను అనేకసార్లు వారికి కూడ చెప్పాను. మీరు సరిగా చేయకపోతే మీరు ఇటువైపుకి వస్తారు అని. ఐదు సంవత్సరాలు చాల ఎక్కువ అని అనుకోకండి. తరువాత ఎలక్ట్రిసిటీలో కూడ చాల ఫిల్‌ఫరేజీ ఉంది. ఎంతో లీకేజీ ఉంది. ఎన్నో ఇట్లాగని కనెక్షన్లు ఉన్నాయి. కొన్ని కోట్ల రూపాయల విలువగల ఎలక్ట్రిసిటీ దొంగతనము జరుగుతూ ఉంది అది మొత్తం జనరేటెడ్ కెపాసిటీలో 23-24 శాతం లైన్ లాసెస్. అది అంతా దొంగతనముగానే పోతోంది కదా? ఆ మేరకు రాష్ట్రానికి నష్టము కలుగుతున్నది కదా. ఇవి అన్ని నివారించి సక్రమంగా ఆదాయాన్ని రాబట్టుకుని ఆర్థిక

పరిస్థితిని మెరుగ పరచడానికి ఏమైనా ఆలోచించారా? ఇక స్టేటు ఎక్సయిజులో కూడ ఎన్నో గందరగోళాలు జరుగుతూ ఉన్నాయి. అక్కన్నుంచి కలెక్షన్సులోకాని రకరకాలుగా ఈ రోజు లీకేజస్ చాల ఉన్నాయి. వీటన్నిటిని ఏవిధంగా మెరుగు పరుస్తారు. వీనిని ఒ పద్ధతిగా పరిష్కరిస్తారు అనేది ఇదమిద్ధంగా ఎక్కడా చెప్పలేదు. ఇక వెల్ఫేరు కార్యక్రమాలు గురించి చెప్పాలి. ఈ రోజు మనం ఒకరిని చూసి ఒకరం పోటీ పడుతున్నాము అది ఓకేకాని ఈ రాష్ట్రం బాగుపడాలని, రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరగాలని ఏ ఒక్క పార్టీ కూడ ప్రయత్నం చేస్తున్నట్లు నాకు కనబడడంలేదు. అందరూ కూడ ఎట్లా ప్రజలను సంతోషపెట్టి వారికి ఏ విధంగా లాభం చేకూర్చాలి అని చూస్తున్నట్లు లేదు. అటు సెంట్రల్‌లో కాంగ్రెస్ నాయకులు గాని, స్టేటులో తెలుగుదేశం నాయకులుగాని అదేవిధంగా కోట్ల దృష్టితోనే చేయడం జరిగింది. దీనిని ప్రజలు ఎంత మాత్రం హర్షించడం లేదు. ప్రజలు అభివృద్ధిని కావాలనే కోరుకుంటున్నారు. కాబట్టి అక్కడ కాంగ్రెస్‌కేబినెట్‌లో కోల్పోయింది. ఇక్కడ తెలుగుదేశం కూడ కోల్పోయింది అని గమనించాలి. ప్రజలు అభివృద్ధిని కోరే వారే. కాని వారు దాన ధర్మాలతో సంతోష పడరు. పరిపాలనా వ్యయం కూడ చాల పెరిగిపోయింది. ఆఫీసులలో స్టాఫ్ విపరీతంగా పెరిగిపోయింది. పరిపాలనా వ్యయాన్ని కూడ చాల పెంచినారు. దానిని ఏమైనా తగ్గించడానికి ఆలోచన చేస్తున్నారా? అన్ ప్రోడక్టివ్ ఎక్స్‌పెండిచరును అదుపు చేయబోతున్నారా, కంట్రోలు చేయబోతున్నారా అనే విషయాలు ఒక్క మాట కూడ ఈ శ్వేత పత్రంలో చెప్పలేదు. ఈ శ్వేత పత్రము ఉద్దేశము ఏమిటో నాకు అర్థము కావడం లేదు. పబ్లిక్ అండర్ టేకింగ్సు కూడ చాల విపరీతంగా పెరిగి పోతున్నాయి. వాటిలో అధిక ఇన్‌స్టిట్యూషన్స్ నష్టాలతో ఉంటున్నాయి. అవి బాగుపడే పరిస్థితి కనిపించడం లేదు. ఈ సంస్థలలో దాదాపు 400 కోట్ల రూపాయల పెట్టుబడి ఉంది. మరి వాటిని మెరుగుపరచాల్సిన బాధ్యత మీ మీద లేదా? వాటిని ఏ విధంగా మెరుగుపరుస్తారు? ఇవి ఈ రోజు 78 సంస్థలు ఉన్నాయి. వాటిని తగ్గిస్తారా? ఏ విధంగా చేయబోతున్నారు? ఉదాహరణకి చెప్పాలంటే నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. అది 8 ఫ్యాక్టరీస్‌తో పని చేస్తూ నష్టపోతూ ఉంది. కాని కె.సి.పి. ఫ్యాక్టరీకి 2 ఫ్యాక్టరీలే ఉన్నాయి. అది 10 కోట్ల రూపాయలు లాభాలను సంపాదిస్తూ ఉంది. మరి 8 ఫ్యాక్టరీలు ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీకి నష్టాలు ఎందుకు వస్తున్నాయి? ఆ విషయంలో ఆలోచించాలి. మీరు తెలుగుదేశం పార్టీని తిట్టడమే ఒక పని పెట్టుకుని వీటన్నిటిని ప్రక్కకు పెట్టడం మంచిది కాదు. తప్పు చేసిన వారు ఎవరైనా గాని వారు తప్పుడువారిగానే ప్రజలచే భావించ బడుతారనే విషయాన్ని తమరు గమనించాలని కోరుతున్నాను. ఈ మధ్యనే ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు ఒక వంద కోట్ల రూపాయలతో లక్ష మందికి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. ఒక కార్యక్రమాన్ని చేపట్టి అట్లా వారు దానిని అమలు చేస్తే తప్పక మార్పిస్తాము. సదుద్దేశంతో చేయాలి. వారు అటువంటి ఉద్దేశాన్ని ప్రకటించినందుకు కన్‌గ్రాట్యులేట్ చేస్తున్నాను. కాని అది నిజ రూపం దాల్చాలి. టి.టి.డి. ఆదాయం వారికే వరలేపెట్టడం జరుగుతుంది. అది టి.టి.డి.వారు ఇస్తానుసారం ఖర్చు చేసుకునే అవకాశం కల్పిస్తాము అన్నారు. సంతోషం. కాని ఆ ఫండు అన్నీ కూడ కేవలం విద్యాభివృద్ధికే ఖర్చు పెడితే చాల బాగుంటుందని మీ ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. మరి ఈ రాష్ట్రము విద్యలో చాల వెనుకబడి ఉంది. భారతదేశంతో పోల్చి చూస్తే ఇంకా వెనుకబడి ఉంది. కాబట్టి ఆ ప్రయత్నం చేయాలని తమరి ద్వారా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

3C శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, చాలామంది పెద్దలు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించి నటువంటి యీ వైట్‌పేపర్‌ను తూరస్కరించుకొని మాట్లాడడం జరిగింది. నేను వాస్తవానికి యిక్కడకు వచ్చినపుడు ఆశపడింది ఏమిటంటే మాకు ఏదైనా మంచి సలహాలు యిచ్చి యీ పరిస్థితిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టు ఎక్కించడానికి సలహాయిచ్చి ఆదుకుంటారేమోనని ఆశించాను. అలాంటి దారి చూపించడానికి ప్రయత్నం జరగనందుకు విచారం వ్యక్తము చేస్తున్నాను. ఇపుడు ఈ వైట్‌పేపర్ కాంసెప్ట్‌ను వారు సరిగా అర్థం చేసుకున్నట్లు లేదు. వైట్ వేపర్ అంటే ఒక పుస్తకం ఉంది కాని ఆ పుస్తకంలో ఏముందనేది మిత్రులు తెలుసు కున్నట్లు దానిని అసలు చదివినట్లు లేదు. మేము వైట్ పేపర్ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేసినది ఒకటే. అదేమంటే రాష్ట్రంలో నేడు ఉన్న పరిస్థితులను యథాతథంగా ప్రజలముందు ఉంచేదానికి ప్రయత్నం చేసాము. అంతేకాని ఏదో డిస్టార్షన్‌తో ఎవరిపైనో బురద చల్లడానికి ప్రయత్నం కాదు. కొన్ని సందర్భాలలో సత్యం చెబితే, నిజం చెబితే గొంతుక పట్టుకొంటుంది. కటువుగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్ధరాత్రివేళ అనుకొని తెల్లవారేసరికల్లా యీ వైట్ పేపర్‌ను తయారుచేయలేదు. గత సంవత్సరకాలంగా యీ శాసనసభ వేదికనుండి అనేక పర్యాయాలు కాంగ్రెసు యీ శాసనసభలో ప్రతిపక్షంలో ఉన్నపుడు అడిగాము. రాష్ట్ర ప్రభుత్వంయొక్క ఆర్థిక పరిస్థితి ఏమిటో వివరణ కావాలని ఒక వైట్‌పేపర్‌ను యివ్వాలని అడిగాము. అలాగే బయటకూడా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తరఫున కాంగ్రెసు కార్యకర్తలు రాష్ట్రమొత్తంమీద అనేకపర్యాయాలు : అడగడం జరిగింది. ఈ విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటో వైట్ పేపర్‌ద్వారా ప్రకటన చేస్తే రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటో అర్థం అవుతుందని చెప్పడం జరిగింది. మేము రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అంటూంటే మీరేమో అదేమీలేదు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా ఉందని మీరు అంటున్నారు. ఆ విధంగా ప్రజలను మభ్యపెట్టేకంటే ప్రజలకు వాస్తవాలు తెలియ జేయాలని కోరితే ఆ రోజున వైట్‌పేపరు లేదు. బ్లా పేపరు లేదు అవి ఏమీ ఇచ్చే పని లేదని అన్నారు. అంతేకాదు బయట ఉండి మేము ఏ కోరిక అయితే కోరామో.....

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు వైట్‌పేపరు యివ్వడానికి మేము అంగీకరించ లేదని అంటున్నారు. మేము ఎపుడూ వైట్‌పేపరు కాని, బ్లా పేపరు గాని యివ్వలేదని చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దీనితోనే పేచీ వచ్చేది. వారు 45,50 నిమిసాలు సేపు మాట్లాడితే నేను వింటూ కూర్చున్నాను. కాని నేను ఒక్కమాట కూడా మాట్లాడలేదు. కాని నేను ఒక మాట మాట్లాడితేనే వారు మెలికలు ఊ.. అంటూ: చేతులు తిప్పుతూ అభినయం చేసారు. ఒళ్లంతా తిప్పుకుంటే ఎట్లాగు?

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మేము ఇన్నాళ్లూ ఏమనుకున్నామంటే రామారావు గారు మాత్రమే మంచి యాక్టర్. వారికే మంచి యాక్టింగ్ వచ్చు అనుకున్నాము. కాని రోశయ్యగారు కూడా యాక్టు చేస్తారని, వారికి కూడా యాక్టింగు వచ్చని అనుకోలేదు.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు దయచేసి బడ్జెట్‌కు సంబంధించి మాట్లాడుతూ త్వరగా ఉపన్యాసము ముగించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– కాబట్టి యిపుడు నేనుచెప్పేది ఏమిటంటే చదువ ఉండి మేము ఏది అయితే కోరామో బాధ్యత అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ప్రజలకు యిచ్చిన మాట ప్రకారంగా చెప్పిన మాటలు మార్చకుండా ఆ మాటలకు కట్టుబడి ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని యథాతథంగా ప్రజలకు చెప్పడానికి వారి ముందు ఉంచడానికి ప్రయత్నం చేసాము. దీనిలో ఉండే వాస్తవాలను మీట్లులు కూడా బై ఇంప్లికేషన్ కూడా యిందులో ఉండే ఏ అంకె కూడా తప్పు అని అనలేదు. దానిని అర్థం వేరే చెప్పవచ్చు. అది వేరే విషయం. ఆ విధంగా వైట్ పేపర్ ప్రకటించాలని డిమాండు చేసిన మేము వైట్‌పేపరును చాలా జాగ్రత్తగా దీనిలో మేము ఏమీ ట్విస్ట్ చేయకుండా లెక్కలు యిచ్చామని ప్రజలందరికీ గుర్తు చేస్తున్నాము. అంతేకాకుండా యీ వైట్‌పేపరుమీద డిస్కషన్ చేయడానికి గాను మాకు టైము కేటాయించాలని బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలోముందే కోరడం జరిగింది. అది ప్రభుత్వంనుంచి ముందే కోరాము. అందువల్ల ఎవరో వచ్చి చెబితే మేము చేయలేదు.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మేము దానిలో ఉన్నటువంటి అంకెలు అన్నింటిని యివ్వడమే కాకుండా గవర్నమెంటు వారే డిస్కషన్‌కు పెట్టితే ఎలా అప్పోజిషన్ వారినుంచి కూడా ఏమైనా సలహాలు వస్తాయేమోనని ఆశించాను. కాని పెద్దలు చాలామంది వారు రాష్ట్రంలోని, దేశంలోని ప్రక్క రాష్ట్రంలోని పరిస్థితులను వారికి ఉండే అవగాహనతో మాట్లాడారు. నేను దానికి అభ్యంతరం చెప్పడంలేదు. అధ్యక్షా, ప్రక్కన ఉన్నవారి యిల్లు తగులబడిపోతూ ఉంటే నా యిల్లు కూడా తగులపడినా ఫరవాలేదు అని అనుకునే మనస్తత్వముకాదు మాది. కాని మేము మా యింటిని సవ్యంగా చక్కబెట్టుకోవాలని యీ రాష్ట్రంలోని ప్రజానీకం డాక్టర్ చెన్నారెడ్డిగారిని నాయకునిగా ఎన్నుకున్న తరువాత కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రంలోని పరిస్థితులను చక్కదిద్దాలని చూస్తున్నది తప్ప మరల పట్టాలు తప్పిన రైలును పట్టాలమీదకు ఎక్కించాలని చూస్తున్నది తప్ప మాకెందుకని మేము ఊరుకోవడంలేదు. ఒరిస్సాలో యిట్లాగే ఉంది. ప్రక్క రాష్ట్రంలో ఒరిస్సారాష్ట్రంలోగాని మరొక రాష్ట్రంలోగాని ఇట్లాగే ఉండాలని కాలక్షేపం చేయడానికి యీ కాంగ్రెసు ప్రభుత్వం రాలేదు. గతములో యిక్కడే ఉన్న పెద్దలు వైట్ పేపర్ యివ్వనక్కరలేదని అన్న పెద్దలు యిపుడు కేంద్రంలో అధికారంలో ఉంటున్నవారు మన మధ్యన ఉన్నారు. అటువంటివారు కూడా కేంద్రంలో వారు అధికారంలోకి వచ్చిన తరువాత కూడా కేంద్రంలో యీ వైట్ పేపర్‌ను పబ్లిష్ చేయడానికి వెనుకాడరని గుర్తుచేస్తున్నాను. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఏదో ఏసియన్ స్టడీస్ అని వారిచేత తయారుచేయించి అదికూడా పార్లమెంటుకు యివ్వకుండా, టేబుల్‌పైన పెట్టకుండా ప్రక్కనే ఉంచి దానిమీద డిస్కషన్ అడిగితే అంగీకరించకుండా కేంద్రంలో ఆ విధంగా జరుగుతూ ఉంటే యీ రోజు రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో యీ రాష్ట్రంలో మా ప్రభుత్వము వచ్చిన తరువాత....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇపుడు మంత్రిగారు సెంట్రల్ గవర్నమెంటును గురించి విమర్శిస్తున్నారు. ఆ అధికారం వారికి లేదు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, యిక్కడ ఉన్న మిత్రులు మాతో సహకరించాలి. గత ప్రభుత్వంలో చేసిన వాటిని వారు గుర్తు చేస్తూ వారు మాట్లాడితే మేము ఏమీ అనలేదు. కాని వారు యిపుడు బయట ఉండి లోపలికి వచ్చినపుడు కేంద్రప్రభుత్వంవారు చేస్తున్న పనులమీద ఒకమాట మాట్లాడితే అట్లాగ ఆగ్రహించడం మంచిది కాదు. కేంద్రంలో ఏషియన్ స్టడీస్ సంస్థద్వారా వైట్ పేపర్‌ను తయారుచేయించి లోక్‌సభలో చర్చకు డిమాండు చేస్తే చర్చకు అనుమతించకుండా మేము చర్చకు తయారుగా లేమని చెప్పారు. అయినా మేము కేంద్రానికి రాష్ట్రానికి ముడిపెట్టడం లేదు. వారితో పోటీ పడాలని ప్రయత్నం చేయడంలేదు. వారు కాదన్నారని మేము చర్చకు పెట్టడానికి అంగీకరించడం లేదని చెప్పడం లేదు. మేము బి.ఏ.సి.లో చర్చకు టైము కావాలని కోరాము. కాని తెలుగుదేశం పార్టీ మరొక వైట్ పేపర్‌ను పబ్లిష్ చేసింది. ఇది ఎట్లాగు ఉందంటే పులిని చూసి నక్క వాత పెట్టుకుందట. మేము బయటవుండి మీరు ప్రభుత్వంలో వున్నప్పుడు అయ్యా, ప్రభుత్వపరంగా 'వైట్ పేపర్‌ను' ప్రచురించండి అని ఒక ఏడాదినుంచి కోరుతోంటే కాదన్న మీరు ఈవాళ మీరూ వైట్‌పేపర్ అంటారా? దాని అర్థం ఏమిటి? ఇందాక మిత్రులు అన్నట్లు అది వైట్ పేపర్ కాదు. ఎల్లో పేపర్.

(అధికార పక్షంనుండి చప్పట్లు)

దానికంటెంట్స్‌కు సంబంధించి తరువాత వస్తాను. వారు ప్రచురించిన సోకాల్డ్ వైట్‌పేపర్‌లోని అంకెల పరిస్థితిని గురించి తరువాత చెపుతాను. ఈలోగా రెండు, మూడు మాటలు మనవి చేయవలసి వుంది. రెండు అంశాలు ప్రధానమైనవి. ఏ రాష్ట్రమైనా, దేశమైనా ప్రగతి సాధించాలంటే ఎకానమీ చక్కగా వుండాలి. ఇక రెండవది ఆర్థిక పరిస్థితులు మన స్టేట్ ఎకానమీ ఎట్లా వుంది? కంపేరిటివ్‌గా కంట్రీ ఎకానమీతో పోల్చిచూస్తే ఎట్లా ఉంది అనే మాట కూడా మనసులో పెట్టుకోవాలని స్నేహితులను కోరుతున్నాను. మన రాష్ట్ర ఆదాయం 1.7 శాతానికి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంత క్రిందికి దిగజారిపోతే జాతీయాదాయం ఏడవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో పెరుగుదల 5 శాతం ఉంది. కంట్రీతో పోల్చినప్పుడు 3.3 శాతం వెనుకబడి వుండిన సందర్భం మన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఎరగం. నేను ఈ మాటలు చెపితే రాఘవరెడ్డిగారు అంటారు – మీరు కొన్ని అట్లా చెపుతారు, కొన్ని ఇట్లా చెపుతారు అని అంటారు. మేము చేసినా, మీరు చేసినా ఫ్యాక్ట్స్‌ను డిస్టార్ట్ చేయకుండా, వున్నటువంటి వాస్తవాలను ప్రజెంట్ చేసేటప్పుడు మీకు ఏది అనుకూలంగా వుందో అది చెప్పారు. అయితే నేను అట్లా కాదు, వున్న వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నాను. ఎకానమీ విషయమే కాదు – మనది ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రం. ఈ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి ఎట్లా కొనసాగుతున్నదో మనం ఆలోచించాలి. ఈ రాష్ట్ర భవిష్యత్తు, ఈ రాష్ట్ర ప్రగతి, ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం ప్రధానంగా వ్యవసాయంమీదే ఆధారపడివున్నదన్న మాట మరొక్కసారి నొక్కిచెప్పుతున్నాను- వ్యవసాయంలో

గ్రోత్ రేట్ చూస్తే 1961-62 నుంచి 1982-83 వరకు అంటే 20 సంవత్సరాలు మన రాష్ట్రంలోసాలుసరి 2.3 శాతం పెరుగుదల వుంటే అదే సంవత్సరంలో దేశం మొత్తంమీద జాతీయ స్థాయిలో 2.4 శాతం వుంటూ వచ్చింది. ఒక్క 0.1 శాతం మాత్రమే మన రాష్ట్రం ఆనాడు కూడా వెనుకబడి ఉంది. ఆ 20 సంవత్సరాలలో కూడా 1983-84 నుంచి 1987-88 వరకు లెక్కలు తీసుకుంటే మన రాష్ట్రంలో వ్యవసాయరంగంలో పెరుగుదల కేవలం 1.15 శాతం ఇదే పీరియడ్‌లో దేశం మొత్తంమీద వ్యవసాయరంగంలో అభివృద్ధి 2.3 శాతం ఉంది. అందువల్ల ఒక మాట మనం అనవచ్చు - అంతకుముందు దేశం మొత్తంమీద కూడా 2.4 శాతం అభివృద్ధి వుంటే గత 5 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో, అట్లాగే దేశం మొత్తంమీద చూసినప్పుడు కొంత తరుగుదల ఉంది. జాతీయ స్థాయిలో కూడా 2.4 నుంచి 2.3 కు వచ్చింది కదా. ఈ తరుగుదలకు ఏమీ జవాబు అసి అడగవచ్చు. దానికి కూడా మనం కాంట్రిబ్యూట్ చేశాము. మనం రాష్ట్రంలో సర్వనాశనం చేసి, అభివృద్ధి లేకుండా చేస్తే ఇదే దేశం మొత్తంమీద స్టాటిస్టిక్స్‌లో కనపడింది తప్ప మరొకటి కాదు. మన రాష్ట్రానికి సంబంధించి 2.3 శాతంనుంచి 1.5 శాతానికి రావడం అంటే ఎంత నష్టపోయామో, ప్రగతి ఎంత వెనక్కు తిరిగిందో, ప్రధానంగా వ్యావసాయిక రాష్ట్రమైన ఈ రాష్ట్రం ఎంత తీవ్రంగా నష్టపోయిందో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేసిన కాలంలో కూడా వ్యవసాయాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ రాష్ట్ర శ్రేయస్సుకోసం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తికోసం ఎక్కువ నిధులు కేటాయిస్తూ వుండేవాళ్ళం. నేను వివరాలు చెపుతాను. 1970-71 నుంచి 1979-80 వరకు ఒక దశాబ్ది కాలంలో మన ప్రణాళికా కేటాయింపులు తీసుకొంటే ఇరిగేషన్ 31.4 శాతం పవర్‌కు 37.21 శాతం - ఈ రెండింటికీ కలిపి 68.61 శాతం కేటాయించుకొంటూ వచ్చాం.

(అంతరాయము)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- డబ్బులు చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అట్లాగే 1980-81 నుంచి 1984-85 వరకు అంటే ఆరవ ప్రణాళికా కాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొంత కాలం వున్నటువంటి రోజులలో కూడా ఇరిగేషన్ కోసం 26.8 శాతం, పవర్‌కు 23.04 శాతం - మొత్తం కలిపి 49.84 శాతం కేటాయింపులు వుంటూ వుండేవి. అంతే కాదు. ఇక ఏడవ ప్లానుకు వద్దాం.

(అంతరాయము)

శ్రీ కె. విద్యాధర్‌రావు:- ఆరవ ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాలలో ఎంత కేటాయించారో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- ముందు నన్ను కంప్లీట్ చేయనివ్వండి. తరువాత అన్నీ చెపుతాను. ఏడవ ప్రణాళికా కాలంలో ఈ మహానుభావుల పరిపాలన వచ్చింది. వీరు వచ్చాక

ఎ మంత్రిగారు సెంట్రల్ గవర్నమెంటును ఇరిగేషన్‌కు 24.38 శాతం. వ్యవసాయం కోసం 16.46 శాతం – మొత్తం కలిపితే 40.84 శాతానికి దిగజారిపోయింది అంటే ఈ రాష్ట్రం ఎంత నష్టపోయిందో ఆలోచించమని మనవి చేస్తున్నాను. నేను ఇక్కడ కూర్చున్నా, బయటవున్నా, ప్రతి ఒక్కరూ, ఈ పక్షంవారు, ఆ పక్షం వారు అని కాకుండా మిత్రులందరూ–వీడ్యువ్వక్కి కొరతవల్ల ఇబ్బంది పడుతున్నామని చెపుతున్నారు. అట్లా చెపుతున్నవారిలో తెలుగుదేశం పార్టీకి చెందిన మిత్రులు కూడా వున్నారు. ఈ దుస్థితి రావడానికి కారణం మనం ప్రయారిటీస్ మార్చడం – దేనికి ఎంత డబ్బులు కేటాయించాలనేది మార్చడంవల్ల కాదా అని అడుగుతున్నాను. ఈ సత్యాన్ని చెప్పడానికి మాత్రమే మేము ప్రయత్నం చేశాము తప్ప వేరే కాదు. అంతేకాకుండా ప్లాన్ ఔట్‌లే పర్ కేపిటా తీసుకొంటే దేశంలో మొట్టమొదటినుంచీ 9వ స్థానంలో వున్నామని మిత్రులు చెప్పారు. గతంలో 9వ స్థానంలో వుండింది. తెలుగుదేశం షార్ట్ హయాములోకూడా 9వ స్థానంలోనే ఉంది. ఇందాకా రాజుగారు, మిగతా స్నేహితులంతా మేము గజం పెరిగాం గజంన్నర పెరిగాం. మూడు గజాలు పెరిగామని చెపితే అది ఎక్కడా కనపడలేదు. ఎక్కడ చూసినా తొమ్మిది తొమ్మిదిగానే వుంది తప్ప ఎక్కడా పెరిగింది లేదు. మరొక విషయం కూడా వుంది ఇందాకా ఎంత డబ్బులు కేటాయించారని అడిగారు.

(అంతరాయము)

శ్రీ కె. విద్యాధరరావు:– 46 శాతం నుంచి 27 శాతానికి ప్లాన్ అసిస్టెన్స్ తగ్గింది. మీ ఓవర్ డ్రాఫ్ట్ తగ్గింది....

శ్రీ కె. రోశయ్య:– ఐ మస్ట్ హావ్ మెన్షన్, దిసీజ్ నాట్ రీజనబుల్ ఇందాక గౌరవనీయులైన రాజుగారు డబ్బు సంగతి అడిగారు. డబ్బు సంగతి కూడా చూద్దాం. అనాడు మన రాష్ట్ర ఆదాయం ఎంత. మన కేటాయింపులు ఎంత, ఈవేళ ఆదాయం పెరిగింది. ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. వారు ఒక మాట చెప్పనందుకు నాకు సంతోషంగా ఉంది. మేము పరిపాలన చేసిన కాలంలో రాష్ట్రంలో బ్రతికున్న ప్రజానికానికి ఏడు సంవత్సరాల ఆయుష్షు పెంచాము. అందుకు మేమే కారణం అని చెప్పలేదు. అందుకు సంతోషపడాలి.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

మన ప్లాన్ ఔట్‌లే 5,200 కోట్లు. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా ఈ ప్లాన్‌ను ప్రాజెక్ట్ చేశారని ఇందాకా చెప్పారు. మిత్రులలో కొందరు పబ్లిక్ స్కూళ్లలో చదివిన వారు ఉన్నారు. నేను ఎలిమెంటరీ స్కూల్‌లో చదివినవాడిని. విజయభాస్కరరెడ్డిగారు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎప్పుడు వున్నారు?

శ్రీ ఎస్. వంద్రబాబునాయుడు:– అయ్యో.

శ్రీ కె. రోశయ్య:– పాపం చంద్రబాబునాయుడుగారు అనుకొంటున్నారు. విజయభాస్కరరెడ్డిగారు అసలు ముఖ్యమంత్రిగా చేయలేదని చెప్పాలనుకొంటున్నారు.

Mr. Speaker:- I request the Hon'ble Minister to come to the subject. There is hardly some time. Please conclude. We have to dispurse atleast by 3.00 P.M. because we have some other engagement.

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, ఏడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైంది· 1 ఏప్రిల్, 1985 నుంచి, విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నది 1982 వివరీ భాగంలో· ఏడవ పంచవర్ష ప్రణాళిక విజయభాస్కరరెడ్డిగారు పదవినుంచి వైదొలగిన తరువాత, మీ ఆధిపత్యం వచ్చిన తరువాత ప్రారంభమైంది· మీ ఆధిపత్యం వచ్చిన తరువాత ఏడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైతే విజయభాస్కరరెడ్డిగారికి సంబంధం అంటారా? విద్యుచ్ఛక్తికి సబ్సిడీ రేట్ తగ్గించడానికి విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండి 1982 నవంబర్ 26వ తారీఖున ఉత్తర్వులు ఇస్తే దానికి మాత్రం విజయభాస్కరరెడ్డిగారితో సంబంధం లేదు· 2·50 సబ్సిడీ అంతా మేము చేశామంటున్నారు· కాని 7వ పంచవర్ష మాత్రం విజయభాస్కరరెడ్డిగారికి ము· ముడి పెడుతున్నాను· రు· 5200 కోట్లు మన పంచవర్ష మొత్తం అయితే మేము ఖర్చు చేసింది రు· 5,942కోట్లు· చాలా పెద్ద ఖర్చు పెట్టామని అంటున్నారు· రాజుగారు అడిగిన మాటకు చెప్పుతున్నాను· పెరిగిన ధరల దృష్ట్యా కేటాయింపుల ప్రకారంగా కాలుక్యులేట్ చేస్తే రు· 5200 కోట్లు స్కెము కలిగిన పంచవర్ష ప్రణాళికలో మనం ఖర్చు చేసినా ఆ రుపీ వాల్యూ చూస్తే 4780 కోట్లకు వస్తుంది· ఇన్‌ఫ్లెషన్ కూడా ఉంది· ఆ ఇన్‌ఫ్లెషన్ కూడా గురు చేసుకోవాలని మనవి చేస్తున్నాను·

(ఇంటరప్షన్)

శ్రీ కె· విద్యాధరరావు:- ఎవరు ఇన్‌ఫ్లెషన్‌కు కారణం····

శ్రీ కె· రోశయ్య:- మిత్రులు ఇంకొకరు రమారమి రు· 500 కోట్లు వరకు లోటు ఉందని అన్నారు· ఆ వివరాలు చెప్పాలని కొందరు అన్నారు· ఆ వివరాలు చెప్పి పాపం ఇంకా వారి మనసులకు కష్ట కలిగించకుండా ఆ [illegible] చెప్పలేదు· కాని చెప్పాలంటే చెపుతాను·

(ఇంటరప్షన్)

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కేటాయింపుల్లో, అన్యాయం చేసిందనే మాట చెప్పారు· నాకు అడ్డు రాకుండా ఉంటే 500 కోట్లు కాదు మా మిత్రులు వారు ప్రమరించిన వైట్ పేపర్‌లో పేపర్‌లో వదిలినది కాకుండా అన్నీ అందించడానికి నేను తయారుగా ఉన్నాను· కేంద్రప్రభుత్వం ఇచ్చిన సహాయం సక్రమంగా లేదని, ఈ రాష్ట్రానికి ప్రత్యేకంగా అన్యాయం చేసిందనేమాట అన్నారు· అధ్యక్షా, ఒక్క మాట అంగీకరించాలి· గతంలో కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పటికీ కూడా ఇవాళ కాంగ్రెసేతర ప్రభుత్వం ఉన్నప్పటికీ కూడా ప్లాను ఎసిస్టెన్సు ఎప్పుడు కూడా కేంద్రంలో ఉన్న రాజకీయవ్యవస్థ చేసింది కాదు· మనకు అంగీకృతమైన

గాడ్గిల్ ఫార్ములా ప్రకారంగా రాష్ట్రాలకు ప్లానింగు కమీషన్ నుంచి నిధులు – సహాయం అందుతుంది దీనికి కేంద్రంలో పరిపాలన చేసే రాజకీయ వ్యవస్థకు సంబంధం లేదు. మేము గతంలో చెప్పిన మాట కాదు ఈ రోజు కూడా కేంద్రంలో ఎవరు ప్రధానమంత్రిగా ఉన్నా, ఏ పార్టీ ఉన్నప్పటికీ కూడా మేము వారితో పెట్టుకునే స్నేహసంబంధాలు సక్రమంగా ఉంటాయి. తగాదాలు లేవు. తగాదాలు కావాలని కోరుకోవడం లేదు. వారి మీద ఏదో మాటలు మాట్లాడడానికి తయారుగా లేము. కనుక కేంద్ర ప్రభుత్వం కాదు ఇచ్చేది. ప్లానింగు కమీషన్ నుంచి దేశం మొత్తంమీద ఉన్న రాష్ట్రాలకు ఇస్తుంది. ఏ రాష్ట్రానికి ఇచ్చినప్పటికీ కేటాయింపుల ప్రకారం సహాయం అందుతుంది ఈ సహాయాన్ని పొందడానికి కూడా గౌరవనీయులందరికీ తెలుసు. మనకున్న పరిస్థితులు, మనకున్న ఆర్థిక నైష్ణవం, మన వనరులను చూసి కేంద్రప్రభుత్వం సహాయాన్ని ప్లానింగు కమీషన్‌ద్వారా అందిస్తుంది. మనం మన ప్రణాళికలకు కావలసినటువంటి నిధులను మనం ఏమేరకు ఒనగూర్చుకోవాలో ఆ మేరకు ఒనగూర్చుకొనలేని పరిస్థితుల్లో ఉన్నాము. ప్రణాళికేతర ఖర్చులకు ప్రాధాన్యం ఇస్తూ ఉంటే సహజంగా వచ్చే ఎసిస్టెన్సు కూడా తగ్గుతుంది తప్ప మరొకటి కాదు అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మరొక్క మాట కూడా చెప్పాలి. మన రాష్ట్రంలో యీ రకమైన ఆర్థిక వ్యవస్థ రావడానికి కారణం ఏమిటని చాలామందికి ఆందోళన ఉంది. వైట్ పేపరు ప్రచురించిన తరువాత చాలామంది చెప్పారు. మేధావులు కూడా చెప్పారు. చాలా చక్కగా ప్రచురించారు. కాని యీ రకమైన పరిస్థితులు రావడానికి కారణం ఏమిటని ఇది కూడా వివరించడం అవసరమని చెప్పారు. మేము అప్పుడు – డా. చెన్నారెడ్డిగారు కూడా – మేము అంతా అనుకున్నాము. ఇంకా లోతుగా యీ వివరాలలోకి వెళితే మొన్నటివరకు పరిపాలన చేసినటువంటి పార్టీని కించపరిచే ఉద్దేశ్యంతో వీటిని చెప్పినట్లు భావించే ప్రమాదం ఉంటుందని మేము జాగ్రత్తపడ్డాము. ఆ మేరకు వెళ్లలేదు తప్ప వివరాలు లేనందువల్ల కాదని మనవి చేస్తున్నాను. నేను ఒక్క మాట తమ ముందు ఉంచుతున్నాను. గత ప్రభుత్వం ప్రాధాన్యతను మరచిపోయి ఏరకంగా కార్యక్రమాల కోసం డబ్బు వెచ్చించిందోననే దానికి నేను ఒక ఉదాహరణ చెపుతాను. దానివల్ల మొత్తం ఏమిటో తెలుస్తుంది. 'అన్నం ఒక మెతుకు చూస్తే మొత్తం తెలుస్తుంది' ఇంకా మీత్రులు చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్న రాజీవ్‌గాంధీ సెక్యూరిటీ మీద ఖర్చు పెట్టారనే మాట రాజుగారు వదిలి వినిపించారు. నేను కూడా విన్నాను. దానిని డిస్‌ప్యూట్ చేయడం లేదు. అలాగే, ముఖ్యమంత్రిగారి మీద సెక్యూరిటీ కావాలి అధ్యక్షా. గతంలో ఉన్నవారికి గాని, నేడు ఉన్నవారిని గాని భవిష్యత్తులో రాబోయే వారికి గాని సెక్యూరిటీ ప్రాథమిక అవసరాలు లేవు, అక్కరలేదు అని మాట్లాడేవారము కాదు. కాబట్టి స్టేటుమెంటు వదిలి వినిపిస్తాను. గత సి.ఎం. పేషీలో స్టాఫ్ ఎంతమంది ఉన్నారని లెక్కవేస్తే 77 మంది ఉన్నారు అధ్యక్షా. ఆ వివరాలు ఇప్పుడు తమ ముందు వుదిలి వినిపిస్తాను.:

1. సెక్రటరీ టు సి.ఎం.
2. స్పెషల్ సెక్రటరీ టు సి.ఎం.
3. ఎడిషనల్ సెక్రటరీ టు సి ఎం.

4· జాయింటు సెక్రటరీ టు సి·ఎం
5· డిప్యూటీ సెక్రటరీ టు సి·ఎం·
6· అసిస్టెంటు సెక్రటరీ టు సి·ఎం·
7· ప్రైవేటు సెక్రటరీ టు సి·ఎం·
8· పి·ఆర్·ఓ· టు సి·ఎం·
9· స్పెషల్ పి·ఆర్·వో· టు సి·ఎం·
10·

మిస్టర్ స్పీకర్.– టోటల్ మెంబరు చెప్పండి· ····

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– ఐ హోప్ ఆబ్సల్యూటీలీ నో అబ్జెక్షన్ – ఇట్ విల్ టేక్ 5 మినిట్స్ ఆర్ 10 మినిట్స్·····

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, నా సబ్‌మిషన్ ఒక్కటే···· ఇక్కడ లేనటువంటి ప్రధానమంత్రిని గురించి చెప్పటప్పుడు మేము సహనంతో విన్నాము· ఇక్కడ ఉన్నటువంటి వివరాలు కంపార్టివ్‌గా చెప్పేటప్పుడు వినే ఓపిక లేకపోతే ఎట్లా అండి····

(ఇంటరప్షన్)

10· పి·ఎ· టు సి·ఎం·	···	1
11· సెక్షన్ ఆఫీసర్స్	···	3
12· ప్రైవేట్ సెక్రటరీస్	···	6
13· ఎ·ఎస్·ఓ·స్·	···	3
14· స్టెనోగ్రాఫర్స్:		
సీనియర్ స్టెనోగ్రాఫర్స్		
జూనియర్ స్టెనోగ్రాఫర్స్ మొత్తం	···	4
15· పర్సనల్ అసిస్టెంట్స్	···	10
16· టైపిస్టు	···	1
17· తెలుగు ట్రాన్స్‌లేటర్	···	1
18· టెలెక్సు ఆపరేటర్	···	1
19· డ్రైవర్స్ ఇన్‌క్లూడింగ్ దోకీ ఎటాచ్డ్ టు కన్‌సల్టెన్స్	···	8
20· అటెండర్స్ ఇన్‌క్లూడింగ్ జమేదార్	···	20
21· టెమ్యూరీహోస్టుస్ (ఎస్·వో·)	···	1
22· ఆర్డినస్/స్కిప్ట్ రైటర్	···	1

మా ముఖ్యమంత్రిగారు రాగానే దీన్ని రెవ్యూచేసి ఒకటే మాట అన్నారు· వాకు వీరందరు అక్కర లేదు· వ్యయభరితంగా ఉన్నది· దీన్ని కటే చేయాలి· మనం ఆర్థిక ఇబ్బందుల్లో

స్వల్ప వ్యవధి చర్చ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికవ్యవస్థ, ఆర్థిక వనరులపై శ్వేత పత్రముపై చర్చ.

ఉన్నప్పుడు ఇంత మనకు అవసరం లేదనే భావనతో మా ముఖ్యమంత్రిగారు యీ నెంబరును 36 మందిని తీసివేసి 31 మందిని మాత్రమే సి.ఎం. పేషీలో ఉంచారు. ఎక్కడ 77, ఎక్కడ 31 మూడాలని మనవి చేస్తున్నాను. అంతేకాదు. సిన్న ఒక్క మాట చెప్పాను.

(ఇంటరప్షన్)

అధ్యక్షా, ముఖ్యమంత్రి పేషీపై పాచ్చుగా ఖర్చు అయిందనే మాట వివరాలలోకి వెళ్లకుండా చాలా గౌరవప్రదముగా చెప్పాను. బెజిస్లేటివ్ కౌన్సిల్ మొత్తం ఖర్చుకూడా పెద్దగా కాదు. ఒక రు. 50 లక్షలు అయితే, భవిష్యత్తులో పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని మూసినా సరిపోతుందని చెప్పాను. ముఖ్యమంత్రి పేషీపై పెట్టే ఖర్చు అని అన్నాను. నేను వారని వీరని, రామారావుగారని అనలేదు. ఊరికే ముఖ్యమంత్రిగారి పేసీపై పెట్టే ఖర్చు ఇది అంటే సిన్న ఏమి మాట్లాడారో మీకు అందరికీ తెలుసు. ఇప్పుడు ఆ వివరాలు చదివి వినిపించాలంటే వరుసగా టోటల్ ఎక్స్‌పెండిచరు అంతా కూడా ముఖ్యమంత్రి పేషీమీద చదివి వినిపించడానికి తయారుగా ఉన్నాను.

(ఇంటరప్షన్)

అధ్యక్షా, ఎక్స్‌పెండిచర్ ఇన్‌కర్డ్ ఇన్ ఎస్టాబ్లిష్‌మెంటు ఆఫ్ సి.ఎం. పేషీ ఫ్రం జనవరి 1982 టు డిసెంబరు 1989 రు. 82 లక్షల 97 వేలు. ఎక్స్‌పెండిచర్ ఆన్ టెలిఫోన్స్ ఆఫ్ సి.ఎం. 1983 నుంచి 1989 వరకు మొత్తం 28 లక్షల 50 వేల రూపాయలు. ఎక్స్‌పెండిచరు ఇన్‌కర్డ్ ఆన్ పెట్రోలు అండ్ ఆయిల్ ఛార్జెస్ టు ది వెహికిల్స్ ఆఫ్ సి.ఎం. పేషీ 1983 నుంచి 1989 వరకు 21.60 లక్షలు. ఎక్స్‌పెండిచరు ఆన్ ఆయిల్ ఛార్జెస్ టు ది వీహికిల్స్ టు ది ఫార్మర్ సి. ఎం. 2 లక్షల 29 వేలు ఎక్స్‌పెండిచరు ఆన్ కాటరింగు చ్నెది గెస్టు హౌసు ఇన్‌సిఎమ్ రెసిడెన్సు 13 లక్షల 34 వేలు; ఎక్స్‌పెండిచరు ఆన్ ఫార్మర్ సి.ఎం. పోర్టిబ్ ఇన్ గవర్నమెంటు ఆఫీసెస్....

(ఇంటరప్షన్)

12 1/2 లక్షలు బొమ్మలు పెట్టుకోవడానికి అధ్యక్షా... బొమ్మలు పెట్టుకోవడానికి.. అధ్యక్షా... మ్మె సి.ఎం. డా. చెన్నారెడ్డిగారు హాడ్ ఇష్యూడ్ ఎ స్టేట్‌మెంటు దట్ 'మ్మె ఫోటో నీడ్ నాట్ బి కెప్ట్ ఇన్ ఎనీ గవర్నమెంటు ఆఫీసెస్'

(ఇంటరప్షన్) సిగ్గు ... సిగ్గు .... అనే కేకలు ఆడిషన్ మ్నెపునుంచి వినిపించింది)

ఇప్పుడేనా ఇంకా ఉండు – ఉండు – చాలా బాధగా ఉన్నట్లు ఉంది. సిగ్గు ఉందో లేదో అందరికి తెలుసు. సిగ్గు తెలుసు, ఎగ్గు తెలుసు – వేసేది ఏమి వేషాలు, చేసేది ఏమి పనులో తెలుసు.

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, వారిని కొంచెం సాంప్రదాయం వేర్చుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మీరు డిస్మిస్‌కు ఎలా చేస్తే మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ కె. రోశయ్య:- నాకు తెలిసే ఈ మాటలు చెప్పాలని అనుకోలేదు ఇక్కడ లేని ప్రధానమంత్రిని గురించి, ఆయన ఖర్చును గురించి చెప్పే అధికారం, అవకాశం మీకు ఉన్నప్పుడు, ఇదివరకు ముఖ్యమంత్రిగా ఉండి, యిక్కడ కూర్చున్న మనిషిని గురించి మేము చెప్పనక్కరలేదా?

(అధికార పక్షంనుండి చప్పట్లు, ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

Mr. Speaker:- The House is adjourned sine die.

(The House then adjourned sine die at 3.04 P.M.)